ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-1-2024 బుధవారం సంపుటి : 29 సంచిక : 341 పేజీలు : 10+4 వెల : 6.50




అర్జున అవార్డు అందుకున్న పేసర్ షమీ

ఖేల్‌రత్న అవార్డు అందుకున్న సాత్విక్ చిరాగ్‌జోడీ

ఆటలో






# అరవింద్ మెడకు 'ఫార్ములా' ఉచ్చు!



## నిబంధనలకు విరుద్ధంగా రూ.54కోట్ల నిధులు విడుదల

మెమో జారీచేసిన సిఎస్ శాంతికుమారి

7 రోజుల్లో సరైన వివరణ ఇవ్వకపోతే చర్యలు

ఎన్నికల కోడ్ అమలులో ఉండగా నిధులు ఎలా ఇస్తారని ప్రశ్న?

**హైదరాబాద్, జనవరి 9 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహణకు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్ మెడకు ఉచ్చుబిగుసుకుంది. నిబంధనలకు విరుద్ధంగా నిధులు విడుదల చేయడంపై రేవంత్ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ అనుమతి లేకుండా నిధులు ఎలా విడుదల చేశారు ప్రశ్నించింది. పార్ములా రేసుకు సంబంధించిన ఒప్పందంపై వివరణ ఇవ్వాలంటూ సిఎస్ అరవింద్‌కుమార్‌కు ప్రభుత్వం మెమో జారీ చేసింది. వీటన్నింటిపై వారం రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జారీ చేసిన మెమోలో పేర్కొన్నారు. ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని, సంతృప్తికరమైన సమాధానం రాకపోతే అరవింద్‌కుమార్‌పై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ ఫార్ములాతో త్రైపాక్షిక ఒప్పందం ఎందుకు నమోదు చేశారని, ప్రభుత్వ అనుమతి లేకుండా రూ.54కోట్లు రూపాయలు ఎలా విడుదల చేశారంటూ అరవింద్‌కుమార్‌ను సిఎస్ ప్రశ్నించారు. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే హైదరాబాద్‌లో ఈ ఫార్ములా రేసింగ్ ఫిబ్రవరి 10వ తేదిన జరగాల్సి ఉంది. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో పెట్టింది. కొద్ది రోజుల క్రితం ఈ- రేసు ఫార్ములా నిర్వహించలేమని ప్రభుత్వం ప్రకటించింది. ఈనేపథ్యంలో గత యేడాది అక్టోబరు 30వ తేదిన ఏర్పాటు చేసుకున్న ఒప్పందాన్ని ప్రభుత్వం ఉల్లంఘించిందని పేర్కొంటూ న్యాయపోరాటం చేసేందుకు రేస్ నిర్వాహకులు(ఫెడరేషన్ ఆఫ్ ≫2

## ధరణి సమస్యలపై ఐదుగురు సభ్యులతో కమిటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి9:** ధరణి సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐదుగురి సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ కన్వీనర్‌గా సిసిఎల్‌ఏ చీఫ్ కమిషనర్ ఉంటారు. సభ్యులుగా ఎం. కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ రేమండ్ పీటర్,అడ్వకేట్ సునీల్,మాజీ డిప్యూటీ కలెక్టర్ బి. మధుసూదన్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ధరణి పోర్టల్ అంశాలను అధ్యయనం చేయనుంది. అలాగే వెబ్‌సైట్ పునర్నిర్మాణంపై సిఫార్సులు చేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజావాణికి వస్తున్న అత్యధిక ఫిర్యాదుల్లో ధరణికి సంబంధించినవే ఎక్కువగా ≫2



# కాళేశ్వరంపై విజి'లెన్స్'

## అవినీతి అధికారులపై చర్యలకు శ్రీకారం

**మంథని - ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవటంతోపాటు అన్నారం బ్యారేజీకి బుంగలు ఏర్పడటంతో ఈ ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్సు అధికారులతో మంగళవారం ఒకే రోజు మూడు ప్రాంతాల్లోని ఇరిగేషన్ కార్యాలయాల్లో విజిలెన్సు ఎస్పీ రమణారెడ్డి ఆధ్వర్యంలో రికార్డులను తనిఖీ చేశారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లా లోని మహాదేవపూర్ ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించిన ఇక్కడ విజిలెన్సు అదికారులు మేడిగడ్డ బ్యారేజీ, కన్నెపల్ల పంప్‌హౌజ్‌కు సంబంధించిన ≫2

లిఫ్ట్ ఇరిగేషన్ కార్యాలయాల్లో తనిఖీలు


కెఆర్ఎంబి బోర్డు మీటింగ్‌కు హాజరుకాని ఇఎన్‌సి మురళీధర్‌రావు

50 మంది అధికారులు పది బృందాలుగా దాడులు

ముఖ్యమైన రికార్డులు సీజ్, హైదరాబాద్‌కు తరలింపు

**హైదరాబాద్,జనవరి 9,ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజి పియర్స్ కుంగుబాటుపై విజిలెన్స్ విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడంతో మంగళవారం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ కార్యాలయంలో మెరుపుదాడులు జరగుతున్నాయి. కరీంనగర్ లోని ఇరిగేషన్ కార్యాలయంలో సోమవారం రాత్రి కంప్యూటర్లు హార్డ్ డిస్క్‌లు చోరి జరగడంతో తెలంగాణ ప్రభుత్వం మేడిగడ్డ అక్రమాలను వెలికి తీసేందుకు దాడులకు ఉపక్రమించింది.కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కార్యాలయాల్లో తనిఖీలు హైదరాబాద్ జలసౌధ కార్యాలయం నుంచి మొదలు కొని భూపలపల్లి కన్నెపల్లి పంపుహౌజ్ ఏకకాలంలో విజిలెన్స్ అధికారులు మంగళవారం ఏకకాంలో మెరుపు సోదాలు నిర్వహించారు. భూపాపల్లి జిల్లాలో 12ఆఫీసుల్లో 50మంది విజిలెన్స్ అధికారులుతనిఖీలు చేశారు. జలసౌధలోని ఇఎన్‌సి మురళీధర్ రావు ఆఫీసులో విజిలెన్స్ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఆఫీసులోని రెండు, నాలుగు అంతస్తుల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. మహదేవపూర్‌లోని ఇరిగేషన్ డివిజన్ కార్యాలయ ≫2



## మేడిగడ్డపై విచారణకు జడ్జిని కేటాయించండి

హైకోర్టుకి ప్రభుత్వం లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి9:** మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై జ్యుడీషియల్ విచారణకు సిట్టింగ్ జడ్జిని కేటాయించాలని తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నాడు లేఖ రాసింది. మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటు, సరస్వతి బ్యారేజికి బుంగపడటంతో కాళేశ్వరం లిఫ్ట్‌ఇరిగేసన్ ప్రాజెక్టుపై జ్యుడీషియల్ విచారణజరిపిస్తామని ప్రకటించారు. కన్నెపల్లి పంపు హౌజ్‌లు గతంలో ముంపుకు గురికావడం నేటికి వాటికి ≫2

## నియోజకవర్గాలకు 10 కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధులు

ఐదు జిల్లాల నేతల సమావేశంలో సిఎం రేవంత్

**హైదరాబాద్, జనవరి9,ప్రభాతవార్త:** అసెంబ్లీ నియోజకవర్గాలల్లో మౌళిక వసుతుల కల్పనకు ప్రతి నియోజకవర్గంకు రూ.10 కోట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం ఎంసిఆర్‌హెచ్ఆర్‌డిలో ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నల్లగొండ, రంగారెడ్డి ఐదు జిల్లాల నేతలతో ముఖ్యమంత్రి సమావేశమైనారు. ఈ సందర్బగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమపథకాలు నిజమైన లబ్దిదారులకు అందాలని ఆయన నాయకులను కోరారు. లబ్దిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు అధికారులకు క్షేత్రస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. సంక్షేమపథకాలు అమలు కోసం త్వరలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసకుందామని ఆయన వివరించారు. ప్రతి నియోజకవర్గాలలో నీతినిబద్ధత కలిగిన అధికారులను ≫2

## రేవంత్ విదేశ పర్యటన ఖరారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి9:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన ఖరారైంది. ఈనెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఆయన విదేశాలలో పర్యటించనున్నారు. దావోస్,లండన్‌లలో ఆయన పర్యటిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్ వేదికగా జరగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొననున్నారు. సిఎం హోదాలో ఆయన తొలిసారి విదేశీ పర్యటనకు వెళ్ల నున్నారు.ఆయనతోపాటు ఐటీ,పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు, ఉన్నతాధికారులు దావోస్ వెళ్లనున్నారు.దావోస్ సదస్సులో భాగంగా ప్రపంచ కంపెనీలకు చెందిన సిఈవోలు, ప్రతినిధులతో సమావేశం కానున్నారు.

# పల్లెలకు పతంగుల పండుగ



మంగళవారం హైదరాబాద్‌లో కైట్ ఫెస్టివల్ నిర్వహణ సమీక్షలో మంత్రి జూపల్లి

## ఇతర దేశాల నుండి వచ్చిన ప్లేయర్లు

హైదరాబాద్ ఇమేజ్ పెంచేలా నిర్వహిస్తాం: మంత్రి జూపల్లి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించే కైట్ ఫెస్టివల్‌ను రాష్ట్రంలోని పట్టణ, పల్లె ప్రాంతాకు విస్తరించనున్నట్లు పర్యాటక మంత్రి జె కృష్ణారావు తెలిపారు. సచివాలయంలో మంగళవారం వివిధ దేశాల, రాష్ట్రాల ప్రతినిధులు మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కైట్ ప్లేయర్లు ఇతర దేశాల నుండి రావడం సంతోషంగా ఉందన్నారు. వారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఒక మినీ ఇండియా అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేలా కైట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో 16 దేశాలతో పాటు, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్లేయర్లు హాజరవుతారని చెప్పారు. కైట్ ఫెస్టివల్‌కు జతగా స్వీట్ల ఫెస్టివల్ కూడా జరుగుతుందన్నారు. దాదాపు 400 రకాల స్వీట్లతో పాటు, తెలంగాణ వంటకాలు ఫుడ్ కోర్టులో విక్రయిస్తారని పేర్కొన్నారు. సుమారు 15 లక్షల మంది సందర్శకులు వస్తారని అంచనాగా చెప్పారు. ఈ భేటీలో పర్యాటక శాఖకార్యదర్శి శైలజా, డైరక్టర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. సంక్రాంతి సందర్భంగా కైట్ ఫెస్టివల్ నిర్వహణకు హైదరాబాద్ సిద్ధమైంది. ఈ నెల ≫2

# ఇక పిఎస్సీ ప్రక్షాళన

## ఉద్యోగాల భర్తీకి సత్వర చర్యలు.. మంజూరైన పోస్టులు 165

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ప్రక్షాళనపై దృష్టి పెట్టిన రాష్ట్రసర్కార్.. కమిషన్‌లో ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. గత కమిషన్ రాజకీయ పునరావాసంగా మారిందని.. ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ప్రక్షాళన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా ప్రధానంగా పాతకమిషన్‌లోని ఛైర్మన్, సభ్యులతో సహా మొత్తంగా బోర్డును రద్దు చేయాలని భావించారు. అయితే వారు రాజీనామా చేసినప్పటికీ వారిరాజీనామాను గవర్నర్ ఆమోదించకపోవడంతో కొత్త కమిషన్‌ను నియమించడానికి సమయం పట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎంతో కాలంగా దేశంలో నియామకాలు చేపడుతున్న యూపీఎస్‌సీ ఎలా వ్యవహరిస్తోందో స్వయంగా రేవంత్ రెడ్డి తెలుసుకొని అలాగే ప్రక్షాళన చేయాలని నిర్ణయించారు. యూపీఎస్‌సీ తరహాలో టీఎస్‌పీఎస్‌సీని ప్రక్షాళన చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే త్వరలో కమిషన్‌ను నియమించేదానికంటే ముందుగా కమిషన్‌లో ఉద్యోగులు, సిబ్బంది ఎంత మంది అవసరం ఉన్నారు.. వారిలో ప్రస్తుతం ఎంత మంది ఉన్నారు. వాస్తవంగా శాంక్షన్డ్ పోస్టులెన్ని తదితర వివరాలను ఇప్పటికే రేవంత్ రెడ్డి తెలుసుకున్నారు. అయితే కమిషన్‌ను నియమించే కంటే ముందుగా కమిషన్‌లోని ఉద్యోగులను ఎంత మేరకు భర్తీ చేయవచ్చు.. భర్తీ చేయలేకపోతే. వారికి డిప్యూటేషన్‌లో పరీక్షల నిర్వహణ కోసం అదనంగా ఉద్యోగులను ఇతర శాఖల నుంచి పంపిస్తే ఎలా ఉంటుందనే ఆలోచనను చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే గత ప్రభుత్వం కమిషన్‌లో కొంత మేరకు ఉద్యోగాల భర్తీ కోసం శాంక్షన్డ్ పోస్టులను మంజూరు చేసినప్పటికీ వాటిని భర్తీ చేయలేదు.. ఇప్పుడు ఇస్తున్న గ్రూప్-3, గ్రూప్-4లో భర్తీ చేయాలని నిర్ణయించారు. అయితే వాటి నియామాకలు జరిగేవరకు తాత్కాలికంగా ఎటువంటి ఏర్పాట్లు చేయవచ్చనే అంశాలను పరిశీలిస్తున్నారు. ప్రత్యేక ≫2

# ఎవరికీ తలవంచం



## ఆర్థికఅరాచకంతో జరిగిన ఒప్పందాలతో మాకు సంబంధం లేదు

త్రైపాక్షిక ఒప్పందం ద్వైపాక్షిక ఒప్పందంగా మార్పు

సెక్రటేరియట్ బిజినెస్ రూల్‌కు భిన్నంగా రూ110 కోట్లు చెల్లించి అనుమతులు: డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జనవరి8,ప్రభాతవార్త:** ఆర్థిక అరాచకంతో గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిందని అలాంటి ఒప్పొందాలకు కట్టుబడి వుండమని, తెలంగాణ ప్రయోజనాల విషయంలో ఎవరికీ తలవంచేది లేదని ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క అన్నారు.బిఆర్ అంబెద్కర్ సచివాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో భట్టీ విక్రమార్క మాట్లాడుతూ ఫార్ములా ఈ రేస్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం సరైన నిర్ణం తీసుకోలేదని, అది నిర్వహించక పోవడం వల్ల రాష్టానికి ఏదో నష్ఠం జరిగిందని మాజీ మంత్రులు విమర్శిస్తున్నారని వాస్తవానికి ఈ ఫార్ములా ఈ రేస్ నిర్వహించకపోవడం వల్ల రాష్టానికి ఏదో నష్ట జరిగిందని విమర్శిస్తున్నారని ఈ రేసుల వల్ల వారికి ఏమైనా వ్యక్తిగతంగా నష్టం జరుగొచ్చుకానీ తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ ప్రజలకు నష్టం ఏమీ జరుగలేదని ఆయన అన్నారు.కృష్ణశాస్త్రీ బాధ ప్రపంచబాధ చేసినట్లు మాజీ మంత్రి తన వ్యక్తిగత బాధను రాష్టంకు రుద్దుతున్నారని భట్టీ దుయ్యబట్టారు. గత ప్రభుత్వం,ఫార్ములా ఈ రేస్ ఏస్ నెక్స్ జెన్ మధ్య ట్రై పార్టీ అగ్రిమెంట్ జరిగింది. ఒప్పొందం ప్రకారం ప్రభుత్వం ట్రాక్ సదుపాయం కలించారు. రేస్ ద్వారా టికెట్లు అమ్ముకొని లబ్దిపొందాలని ఏస్ నెక్స్ జెన్ సంస్థ భావించింది. ట్రై పార్టీ ఒప్పందాన్ని బై పార్టీ అగ్రిమెంట్‌గా మార్చేశారు. అంతే కాదు రేస్‌కు సంబంధించి రూ.110 కోట్లు చెల్లించి అనుమతులు ఇప్పించాలని నిబంధన అందులో పెట్టారని ఆయన తెలిపారు. ఎస్ నెక్స్ జెన్ కు రూ.55 కోట్లు చెల్లించారు. ఇంకా రూ. 55 కోట్లు చెల్లించాలని నోటిసులు వచ్చింది.బిజినెస్ రూల్స్ కు భిన్నంగా గతం ప్రభుత్వం తప్పు చేసింది. ఫార్ములా ఈ రేస్‌ల విషయంలో కేబినెట్ తీర్మానం కూడా చేయలేదు అని ఆయన తెలిపారు. ఈ వ్యవహారం అంతా నోటిమాటగా జరిపారు.గతప్రభుత్వం రాష్ట్ర వనరులను తాకట్టు పెట్టిందని భట్టి ఆరోపించారు.ట్రాక్ అభివృద్ధికోసం రూ.20 కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చుపెట్టింది. ≫2

## 'సిఎం' అక్షరాల కంటే 'కెసిఆర్' పవర్‌ఫుల్

మాజీ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి 9:** తెలంగాణ గళం.. బలం బిఆర్‌ఎస్‌నే అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. భవిష్యత్‌లో వేసే ప్రతి అడుగు కెసిఆర్ దళంగా... ఐకమత్యంగా ముందుకు సాగుదామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించుకుందామన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ప్రసగించారు. మనమంతా ఉద్యమంలో గట్టిగా పోరాడిన వాళ్లమే, అసెంబ్లీ సమావేశాలలో మా పోరాటం ≫2



గాంధీనగర్‌లో మంగళవారం వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ ట్రేడ్ షోలో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ప్రధాని మోడీ

# కాళేశ్వరంపై విజి'లెన్స్'

>> రికార్డులు, విలువైన పత్రాలు అధికారుల బృందం పరిశీలిస్తోంది..తనిఖీచేసిన రికార్డులను వెంటవెంటనే సీజ్ చేసి వాటిని హైదరాబాద్‌కు పంపుతున్నారు. మేడిగడ్డ బ్యారేజీ,కన్నెపల్లి పంపుహౌజ్‌లకు సంబంధించిన కార్యాలయాల్లో అధికారుల బృందాలు తనిఖీలు చేస్తోంది.కరీంనగర్ ఎల్ఎండీలోని ఇరిగేషన్ కార్యాలయంలో కూడా తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీలలో 10 ఇంజనీరింగ్ విజిలెన్స్ బందాలు పాల్గొన్నాయి. మేడిగడ్డ బ్యారేజి నిర్మాణం లోపమా ? నిర్మాణంనాసిరంగా కొనసాగిందా అనేకాంశాలపై కూడా పరిశీలన విజిలెన్స్అధికారులుచేయబోతున్నారు. మేడిగడ్డ బ్యారేజి పై సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అధికారులుకూడా లోపాలు వున్నాయని పేర్కొంది. బాహుబలి యంత్రాలు బిహెచ్ఇఎల్ ద్వారా తయారుచేసినప్పటికి వాటి ధర కంటే ఎక్కువ ధరను కోట్ చేసి కొనుగోలు చేసి తరువాత వాటి డబ్బులచేతులు మారినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాగ్ కూడా బాహుబలి యంత్రాలపై జరిపినచెల్లింపులను తప్పు పట్టింది. కాళేశ్వరం ఎత్తిపోత పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ గత సంవత్సరం అక్టోబర్ 21న కుంగింది. ఈఎన్‌సీ నల్లవెంకటేశ్వర్లు సహా సంబంధిత ఇంజనీర్లు , సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజనీర్లు, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు, రాష్ట్ర ఆనకట్టల భద్రత ప్రాధికారసంస్థ అధికారులు కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ డ్యామ్ సేఫ్టీ నిపుణులు అనిల్‌జైన్ బృందాలు సందర్శించి పియర్స్ కుంగుబాటుకు గల కారణాలను విశ్లేషించింది. ఈ బ్యారేజీ నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టి తామే పునరుద్ధరణ చేస్తామని తొలుత ప్రకటించినది తరువాత మాట మార్చింది. మరమ్మతు కోసం అనుబంధ ఒప్పందం చేసుకోవాలని దీనికి గాను 55.75కోట్లతో కాఫర్ డ్యామ్ కట్టు కోవడానికి నిధులు బ్యారేజి మరమ్మతుకు 500 కోట్ల రూపాయలు అవసరమవుతాయని తెలిపింది. దీనితో కొత్తగా రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్‌గా నిర్మాణ సంస్థలకు హెచ్చరికలు చేసింది. డిసెంబర్ 29న మేడిగడ్డ బ్యారేజిని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ ఐదుగురు మంత్రుల బృందం పరిశీలించింది. మేడిగడ్డ వద్ద కాళేశ్వరం లిఫ్ట్‌పై తుమ్మిడిహట్టి బ్యారేజీపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అధికారులతో ఇప్పించారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మేడిగడ్డ బ్యారేజీపై ప్రకటించారు. మేడిగడ్డలో జరిగిన పిల్లర్ల కుంగుబాటుపై జుడిషియల్ విచారణ జరుపుతామని క్యాబినెట్ సమావేశంలో కూడా తీర్మానం చేశారు. కాగా, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విజిలెన్స్ విచారణకు ఆదేశాలు ఇస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. మేడిగడ్డ అక్రమాలు త్వరగా వెలుగులోకి తీసుకొని వచ్చి బాధ్యులను ప్రజా కోర్టులో వుంచాలనే తలంపు తో ప్రభుత్వం ఉంది.

**జలసౌధలో విజిలెన్స్ తనిఖీలు... ఈఎన్సీ మురళీధర్‌రావు ఆగ్రహం**

కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ సమావేశానికి ఈఎన్‌సీ మురళీధర్‌రావు హాజరు కాలేదు, వారంతా జలసౌధకే పరిమితమైనారు. కాగా, జలసౌధలో విజిలెన్స్ తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఆధ్వర్యంలో సోదాలు చేశారు. కార్యాలయం నుంచి ఈఎన్సీ మురళీధర్‌రావు బయటకు వెళ్లారు. కవరేజీ కోసం వెళ్లిన మీడియాపై మురళీధర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరూ వీళ్లను ఆఫీస్‌లోకి రానిచ్చారని టూమచ్‌గా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్యుమెంట్ల కోంస వచ్చారని తీసుకుంటున్నారని మీకెందుకు? అని ప్రశ్నించారు. వాళ్లు చేసేది చేసుకుంటున్నారు చేసుకోనివ్వాలని మురళీధర్‌రావు అన్నారు. మురళీధర్‌రావు హయాంలోనే కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి సీతారామ లాంటి పెద్దపెద్ద ప్రాజెక్టుల నిర్మాణం సాగింది. ఇరిగేషన్‌కార్యదర్శిగా రజన్‌కుమార్ కొంతకాలం వున్నారు.విజిలెన్స్ తనిఖీలతో ఏం బయటపడుతుందో అనే భయం అధికారుల్లో నెలకొంది.

## 'కెసిఆర్' పవర్‌ఫుల్

>> పటిమ చూశారు. రానున్న రోజుల్లో కెసిఆర్ అసెంబ్లీకి వస్తే ఎలా ఉంటుందో ఊహించుకోండి, సిఎం అనే రెండు అక్షరాల కన్నా, కెసిఆర్ అనే మూడు అక్షరాలే పవర్‌ఫుల్ అని పేర్కొన్నారు. ఫిబ్రవరిలో ఆయన ప్రజల మధ్యకు వస్తారని, పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్షలు ముగియగానే అసెంబ్లీల వారీగా సమీక్షలు ఉంటాయన్నారు. త్వరలోనే రాష్ట్ర కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి రెండు,మూడు నెలలకో సారి అన్ని కమిటీల సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తామన్నారు. ఖమ్మం సీటు కచ్చితంగా బిఆర్ఎస్‌గెలవాల్సిందేనని స్పష్టం చేశారు.

## పిఎస్సీ ప్రక్షాళన

>> తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏపీపీఎస్సీ నుంచి విడిపోయి టీఎస్‌పీఎస్సీగా ఏర్పడిన సందర్భంలో జనాభా రేషియో ప్రకారం 114 మందిని టీఎస్‌పీఎస్సీకి కేటాయించారు. అయితే అందులో కూడా 114 మంది చేరలేదు.. అందులో కేవలం 106 మంది మాత్రమే బదిలీ అయ్యారు. ఆ తరువాత అప్పటి ప్రభుత్వం అదనంగా మరో 13 పోస్టులను మంజూరు చేయగా వాటితో కలిపి మొత్తంగా 127 పోస్టులతో టీఎస్‌పీఎస్సీ 2014 ఆగస్టులో ఏర్పడింది. టీఎస్‌పీఎస్సీ ఏర్పడిన సమయంలో నాలుగో తరగతి సిబ్బందితోపాటు పరిపాలన సిబ్బందిని పర్యవేక్షించే కేవలం 30 మంది మాత్రమే పరీక్షల నిర్వహణ బాధ్యతలు చూస్తున్నారు. కమిషన్ ఏర్పడిన నాటి నుంచి కమిషన్ రాష్ట్ర కార్యాలయం నుంచి పరీక్షల నిర్వహణను చూస్తున్నది ఈ 30 మంది మాత్రమే. కమిషన్ ఏర్పడిన తరువాత వాస్తవంగా కమిషన్ నిర్వహణకు ఎంత మంది అవసరం అనే దానిపై మాజీ ఐఏఎస్ అధికారి వీరభద్రయ్య కమిటీ నివేదికలో 341 మంది అవసరం అని ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపింది. అంటే అప్పటికే ఉన్న 127 పోస్టులకు అదనంగా మరో 214 పోస్టులను మంజూరు చేయాలని కమిటీ ప్రతిపాదనలు పంపింది. కమిటీ ప్రతిపాదించిన 214 పోస్టుల్లో గత ప్రభుత్వం కేవలం 38 పోస్టులను మాత్రమే మంజూరు చేసింది. కొత్తగా మంజూరైన పోస్టులతో కలిపితే ప్రస్తుతం కమిషన్‌లో శాంక్షన్డ్ పోస్టులు 165కి పెరిగాయి. ప్రస్తుతం కమిషన్ కార్యాలయంలో పనిచేస్తున్న వారు 100 మంది కూడా లేరు. వీరభద్రయ్య కమిటీ ప్రతిపాదనల్లో భాగంగా మరో 176 పోస్టులు మంజూరు చేయాల్సి ఉంది.

# అరవింద్ మెడకు 'ఫార్ములా'ఉచ్చు!

>> ఇంటర్నేషనల్ ఆటోమొబైల్స్(ఎఫ్ఐఏ) సిద్ధమయ్యారు. ఒప్పందం, నిధుల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారించారంటూ ఆరోపిస్తూ నోటీసులను ప్రభుత్వానికి సదరు సంస్థ పంపించింది. దీనిపై ప్రభుత్వం ఘాటుగా స్పందించింది. గత ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం చట్టవిరుద్ధంగా ఉన్నప్పుడు ఉల్లంఘన ఎలా జరుగుతుందని ప్రభుత్వం ప్రశ్నించింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు నిబంధనలు, చట్టాలను ఉల్లంఘించి చేసుకున్న ఒప్పందం చెల్లదని ప్రభుత్వం పేర్కొంది. ఒక అధికారి స్థాయిలో ఒప్పందం జరగడం ఏమిటని ప్రశ్నించింది. ప్రభుత్వం నుంచి తీసుకున్న డబ్బులను వెనక్కు ఇవ్వాలని నిర్వాహకులకు ప్రభుత్వం సూచించింది.

అంతేకాకుండా రేస్ నిర్వహణకు సంబంధించిన వాటిపై ప్రభుత్వం ఆరాతీసింది. ఎన్నికలకోడ్ సమయంలో మంత్రివర్గం, కేబినెట్‌గానీ, ఆర్థికశాఖ అనుమతి లేకుండా ఒప్పందం కుదుర్చుకోవడం, రూ.54కోట్లు చెల్లించడం నిబంధనలకు విరుద్ధం. ఈ నిధుల విడుదలకు అధికారం ఎవరు ఇచ్చారంటూ అరవింద్‌కుమార్‌ను మెమోలో సీఎస్ ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తప్పనిసరి, కానీ ఎలాంటి అనుమతి లేకుండా ఒప్పందం జరగడం పై ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ ఫార్ములా రేస్ సీనియర్ అధికారి అరవింద్‌కుమార్ మెడకు ఉచ్చుబిగుస్తుంది. ఇప్పటికే ప్రాధాన్యత లేని పోస్టింగ్‌లో ఉన్న ఆయనపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ప్రస్తుతం చర్చనీయాంశమారింది. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఔటర్ రింగ్‌రోడ్డుపై లీజుపై అప్పట్లో పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై హెచ్ఎండిఏ కమిషనర్‌గా ఉన్న అరవింద్‌కుమార్ లీగల్ నోటీసులు పంపిన సంగతి తెలిసిందే. ఈ నోటీసులను వెనక్కు తీసుకోవాలని రేవంత్‌రెడ్డి కోరారు. ఓఆర్ఆర్ లీజుకు సంబంధించిన తాను అడిగిన సమాచారం ఇవ్వకుండా తాను ప్రస్తావించిన ఆరోపణలపై లీగల్ నోటీసులు జారీ చేయడాన్ని రేవంత్‌రెడ్డి తప్పుపట్టిన సంగతి తెలిసిందే.

## వారం - వర్జ్యం

తేది : 10-01-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
చతర్దశి రా.8.11, మూల రా.7.39
వ.తె.4.27-5.55
దు.మ.12.00-12.45, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం - మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ మాటకు విలువ పెరుగుతుంది. కోర్టు కేసులు పరిష్కారమవుతాయి. ధనలాభం.

**వృషభం :** కొత్త కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు. సంఘంలో గుర్తింపు పొందుతారు.

**మిథునం :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. పరిచయాలు పెరుగుతాయి.

**సింహం :** అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కన్య :** కొత్త కార్యక్రమాలు చేపట్టినా సంతృప్తికరంగా సాగవు. మిత్రులతో ఏర్పడిన మాటపట్టింపులు తీరుతాయి.

**తుల :** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. నమ్మిన వ్యక్తులే సమస్యలు సృష్టించే వీలుంది, జాగ్రత్తపడండి.

**వృశ్చికం :** వృత్తి వ్యాపారాలలో ఎదురైన ఒడిదుడుకులు కొంత వరకు తీరుతాయి. ఉద్యోగప్రాప్తి.

**ధనుస్సు :** నూతన వ్యవహారాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. ఇతరుల విషయంలో జోక్యం వద్దు

**మకరం :** ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు ఉంటాయి.

**కుంభం :** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** ఆరోగ్య, కుటుంబ సమస్యల నుండి కొంతవరకు బయటపడతారు. పెట్టుబడులలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

## మేడిగడ్డపై విచారణకు జడ్జిని కేటాయించండి

>> మరమ్మతులు జరిపించలేదు. పంపుహౌజ్‌ల నిర్మాణంలో ప్రమాణాలు పాటించకపోవడం కారణాలు కూడా విచారణపరిధిలో చేర్చే అవకాశం ఉంది. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై జ్యుడీషియల్ విచారణ నిర్వహిస్తామని తెలంగాణ శాసనమండలిలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు ఆ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై కూడా విచారణ జరుపుతారని కొనసాగుతున్నట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీ ఎత్తిపోతల కుంగుబాటును గురికావడంతో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాళేశ్వరంపై సీబీఐ లేదా జ్యుడీషియల్ విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చింది. పలు కారణాల వల్ల సీబీఐ విచారణను విరమించుకుంది.జ్యుడిషియల్ విచారణ జరిపితే నిజాలు నిగ్గుతేలుతాయని భావించిన ప్రభుత్వం న్యాయపర విచారణ వైపే మొగ్గు చూపింది. అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన శాసనసభ సమావేశాల సందర్భంగా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డితో పాటు నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా మేడిగడ్డ కుంగుబాటుపై జ్యుడీషియల్ విచారణ జరిపిస్తామని ప్రకటించారు. ఆ తర్వాత జరిగిన పలు మీడియా సమావేశాలు, బహిరంగ సభల్లో కూడా సీఎం, మంత్రి ఇదే విషయం చెప్పారు. ఈ నేపథ్యంలో జలవిల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేతో రెండు సార్లు సమావేశమైన సందర్భంగా జ్యుడీషియల్ విచారణకు న్యాయమూర్తిని కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అంతేగాక ప్రభుత్వ పరంగా కూడా సీఎస్ శాంతికుమారి ద్వారా లేఖ రాయించారని తెలిసింది. మొత్తంమీద మరో వారం రోజుల్లో న్యాయవిచారణ ప్రక్రియపై ఏ విషయం తేలనుందని నీటి పారుదల శాఖాధికారి ఒకరు చెప్పారు. మేడిగడ్డ బ్యారేజ్‌లో 7 వ బ్లాక్‌లో పిల్లర్లు కుంగిపోయిన ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. కాంగ్రెస్ , బీజేపీ, బీఎస్పీ, తెలంగాణ జనసమితి (టీజేఎస్ ) వామపక్షాలతో పాటు ప్రజాసంఘాలు కూడా న్యాయవిచారణకు డిమాండ్ చేశాయి. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో డిజైన్ లోపం కారణంగానే పిల్లర్లు కుంగిపోయాయని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ( ఎన్డీఎస్ఏ) ప్రకటించిన విషయం తెలిసిందే. అథారిటీకి చెందిన నిపుణుల బృందం స్వయంగా ఎత్తిపోతల పథకంలోని లోపాలను ఎత్తిచూపింది.

ఇదిలా ఉంటే,మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు విషయం రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారంనాడు 12చోట్ల విజిలెన్స్ అధికారులు ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఇరిగేషన్ కార్యాలయంలో జలవిల కీలకమైన కంప్యూటర్లు, ఫైళ్ల మాయం కావడంపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరిగిన ఇరిగేషన్ కార్యాలయాల్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. విజిలెన్స్ సోదాలు,జ్యుడీషియల్ విచారణలో కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కీలకంగా ఎవరు వ్యవహరించారనే దానిపై గుర్తించాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ ప్రాజెక్టుకు టెండర్‌ను ఎలా ఫైనల్ చేశారు. ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించింది ఎవరనే విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. విజిలెన్స్ నివేదిక,జ్యుడీషియల్ విచారణ రిపోర్టు ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో ఏం జరిగిందనే అంశాలను బయట పెట్టాలని ప్రభుత్వం భావిస్తుంది.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:09/01/24

| DAY - SINGAM SERIES Dr No:221 | DAY - KUIL SERIES Dr No:221 |
|---|---|
| 1st Prize Rs.100000/- 566778 | 1st Prize Rs.100000/- 988942 |
| 2nd Prize Rs.7000/- 82810 | 2nd Prize Rs.7000/- 20582 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05818 12444 40082 42437 45338 | 18106 27669 39983 52325 54041 |
| 49237 58371 77075 79379 96953 | 68469 73386 82048 87034 91336 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0513 1308 2106 2178 3979 5080 5234 | 0257 2547 3064 6011 7725 7797 8271 |
| 6788 7682 9148 | 8542 9096 9454 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0028 0591 1288 2520 3579 4483 5278 | 1184 1204 1595 1832 3788 3868 5331 |
| 6518 8272 8767 | 5835 6670 9940 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0167 1586 2868 4683 6285 7774 9047 | 0041 1164 2511 4674 6217 7381 8775 |
| 0351 1663 3020 4833 6601 7962 9127 | 0203 1271 2548 4790 6293 7597 8881 |
| 0394 1721 3023 4913 6714 7999 9183 | 0298 1286 2710 4808 6330 7608 8966 |
| 0476 1830 3277 4928 6779 8004 9244 | 0358 1375 2747 4855 6350 7808 8971 |
| 0576 1972 3584 4940 6789 8141 9249 | 0505 1417 2787 4896 6376 7816 9049 |
| 0654 2052 3767 5201 6916 8258 9280 | 0538 1656 2875 4905 6502 7827 9275 |
| 0724 2213 3778 5310 6950 8417 9545 | 0541 1761 2948 5026 6535 7895 9400 |
| 0834 2293 3865 5332 7116 8422 9771 | 0586 1776 3231 5077 6616 8043 9507 |
| 0875 2363 3904 5442 7245 8485 9881 | 0635 1816 3235 5211 6701 8112 9952 |
| 1113 2364 3936 5515 7300 8539 9974 | 0714 1872 3678 5235 6785 8166 9996 |
| 1130 2402 4056 5810 7331 8715 | 0715 1892 3730 5353 6940 8184 |
| 1137 2476 4187 5961 7381 8725 | 0729 1928 3876 5601 6943 8421 |
| 1176 2488 4398 5974 7386 8757 | 0832 1937 4009 5771 7008 8534 |
| 1258 2545 4406 6071 7716 8842 | 0989 2106 4284 5819 7171 8601 |
| 1482 2565 4465 6073 7763 8934 | 1015 2433 4598 5854 7305 8638 |

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:09/01/24

| DAY - ROSA SERIES Dr No:221 | DAY - DEAR SERIES Dr No:221 |
|---|---|
| 1st Prize Rs.100000/- 378867 | 1st Prize Rs.100000/- 189481 |
| 2nd Prize Rs.7000/- 73491 | 2nd Prize Rs.7000/- 18342 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07848 25805 29205 38776 49007 | 09614 09643 29045 34826 37299 |
| 57101 72696 90846 93632 99119 | 44780 45256 50606 61504 65009 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0132 1073 2121 3554 3791 7285 7359 | 0164 0788 2677 4320 4785 5025 8014 |
| 7522 7641 9954 | 8371 9036 9962 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2160 3365 3958 4420 5509 6123 8171 | 2262 2896 3715 4407 7430 7631 8199 |
| 9377 9553 9721 | 9534 9667 9850 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0186 1372 2929 5303 6543 8347 9297 | 0029 1597 2810 4073 6630 7787 9158 |
| 0254 1443 3147 5468 6622 8356 9354 | 0035 1636 2834 4077 6739 7904 9163 |
| 0279 1733 3150 5566 6788 8375 9426 | 0484 1663 2945 4228 6777 8016 9239 |
| 0392 1759 3180 5762 6804 8479 9576 | 0540 1762 2994 4516 6812 8044 9335 |
| 0554 1845 3478 5770 6888 8609 9638 | 0559 2043 3027 4746 6962 8258 9336 |
| 0685 1937 3764 5818 6889 8633 9742 | 0699 2157 3042 4851 7137 8357 9459 |
| 0693 2040 3995 5870 7168 8654 9801 | 0785 2290 3065 5409 7248 8500 9596 |
| 0749 2047 4003 5921 7322 8709 9936 | 0936 2332 3081 5533 7265 8513 9744 |
| 0825 2069 4187 6109 7361 8951 9978 | 1227 2360 3138 5535 7387 8615 9768 |
| 0839 2071 4291 6130 7677 8990 9995 | 1295 2465 3245 5602 7546 8750 9828 |
| 1001 2105 4906 6379 7904 9029 | 1339 2467 3277 5605 7647 8769 |
| 1109 2214 4932 6436 7912 9039 | 1422 2575 3641 5760 7692 8950 |
| 1174 2287 5059 6437 7944 9143 | 1465 2635 3663 5897 7701 8997 |
| 1227 2321 5076 6443 8260 9155 | 1490 2700 3871 5950 7747 9027 |
| 1324 2893 5238 6484 8291 9252 | 1572 2705 3877 6581 7768 9125 |

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:09/01/24

| DAY - THANGAM SERIES Dr No:221 | DAY - VAIRAM SERIES Dr No:80 |
|---|---|
| 1st Prize Rs.100000/- 242300 | 1st Prize Rs.50000/- 863437 |
| 2nd Prize Rs.7000/- 98413 | 2nd Prize Rs.7000/- 72920 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 36198 48347 54239 71938 79020 | 20055 21200 29304 36061 42904 |
| 82101 84870 85816 95101 96711 | 56592 62682 68690 81425 81831 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1743 2959 3876 5577 6206 6835 7045 | 2140 3908 5680 6307 6422 6923 7505 |
| 7148 8539 8711 | 8118 9303 9764 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0788 1747 2638 4916 5046 5134 5167 | 1115 2619 3409 6024 7365 7550 7784 |
| 5501 7566 8899 | 8383 9417 9424 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0164 1357 2980 4766 5917 7379 9175 | 0076 1804 3417 5571 6706 7584 8855 |
| 0176 1455 3017 4879 6074 7438 9190 | 0111 1899 3757 5592 6850 7592 8873 |
| 0185 1476 3296 5015 6192 7506 9205 | 0394 1931 3779 5628 6901 7620 9223 |
| 0276 1667 3331 5082 6351 7653 9268 | 0428 2105 4017 5654 7036 7890 9234 |
| 0365 1738 3439 5169 6514 7712 9282 | 0821 2200 4033 5745 7117 8041 9278 |
| 0464 1901 3585 5175 6547 8083 9315 | 0843 2294 4066 5850 7213 8057 9310 |
| 0661 2220 3611 5333 6666 8084 9352 | 0862 2354 4078 5926 7279 8221 9317 |
| 0811 2390 3662 5386 6676 8174 9549 | 0876 2555 4167 6080 7280 8322 9428 |
| 0915 2462 3886 5403 6804 8212 9773 | 0932 2624 4318 6160 7291 8568 9593 |
| 0949 2532 3929 5504 7153 8247 9966 | 1081 2751 4334 6294 7338 8613 9869 |
| 0972 2587 4319 5527 7219 8272 | 1404 2834 4415 6308 7385 8614 |
| 1165 2608 4429 5615 7314 8301 | 1449 3211 4469 6541 7404 8627 |
| 1186 2720 4584 5649 7315 8544 | 1463 3219 4822 6655 7446 8689 |
| 1240 2822 4589 5697 7321 8771 | 1627 3260 5148 6683 7504 8693 |
| 1258 2903 4748 5813 7361 8873 | 1802 3393 5561 6691 7528 8817 |

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:09/01/24

| DAY - NALLANERAM SERIES Dr No:221 | DAY - MANI SERIES Dr No:80 |
|---|---|
| 1st Prize Rs.50000/- 418197 | 1st Prize Rs.50000/- 396318 |
| 2nd Prize Rs.7000/- 84763 | 2nd Prize Rs.7000/- 82848 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06436 08530 26936 34726 44088 | 09396 12092 12134 20574 27232 |
| 64557 74660 77547 81679 99472 | 28754 56649 62027 68117 98957 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1058 1788 2141 2420 3486 3640 5128 | 0028 0418 1050 2230 2243 2952 5512 |
| 6377 7188 7363 | 5551 6306 8319 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1785 2266 2296 2318 5589 6517 7002 | 2016 2108 2539 3006 4347 6938 7409 |
| 8628 9810 9834 | 7978 8620 9631 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0058 1402 3616 4632 6239 8091 9085 | 0126 1396 3033 4684 6929 8053 9010 |
| 0199 1496 3673 4864 6323 8131 9104 | 0314 1422 3412 4688 7067 8134 9178 |
| 0231 1881 3867 4968 6363 8319 9126 | 0373 1464 3433 4753 7121 8138 9423 |
| 0286 2051 3876 4982 6607 8405 9254 | 0409 1512 3461 4932 7231 8254 9543 |
| 0382 2357 4065 5253 6822 8517 9381 | 0539 1724 3645 5092 7318 8369 9577 |
| 0497 2393 4169 5277 6885 8520 9673 | 0552 1816 4147 5098 7377 8374 9704 |
| 0644 2411 4204 5323 7039 8546 9763 | 0579 1960 4184 5264 7447 8492 9709 |
| 1017 2723 4256 5351 7200 8551 9808 | 0601 2160 4266 5604 7469 8524 9934 |
| 1049 3009 4311 5401 7269 8590 9905 | 0633 2262 4291 5664 7562 8543 9955 |
| 1077 3047 4358 5483 7306 8723 9965 | 0831 2299 4297 5796 7587 8583 9957 |
| 1083 3160 4454 5569 7357 8827 | 0843 2455 4301 5992 7634 8659 |
| 1111 3244 4465 5577 7703 8978 | 0928 2496 4328 6265 7689 8675 |
| 1146 3279 4528 5807 7827 9033 | 1140 2521 4424 6352 7741 8710 |
| 1309 3357 4546 5886 7846 9040 | 1252 2600 4460 6618 7801 8765 |
| 1342 3476 4587 6059 7970 9069 | 1312 2706 4474 6793 8029 8950 |

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:09/01/24

| DAY - KUMARAN SERIES Dr No:221 | DAY - VISHNU SERIES Dr No:221 |
|---|---|
| 1st Prize Rs.50000/- 233399 | 1st Prize Rs.50000/- 637339 |
| 2nd Prize Rs.7000/- 47154 | 2nd Prize Rs.7000/- 56531 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 37797 50470 54119 55006 63926 | 10028 12871 19352 33278 42989 |
| 66442 74547 86283 88515 91638 | 67274 70169 70701 71646 81796 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1368 1968 3213 3550 3884 6046 7991 | 1456 1739 3144 4157 4441 5580 5849 |
| 8479 8678 9866 | 6656 6912 9596 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2553 4483 4824 5241 5462 6302 7129 | 0678 0908 1092 4009 5022 5197 5995 |
| 8366 9262 9523 | 6392 7450 9437 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1588 3391 4776 6238 7164 8530 | 0024 1019 2466 5013 6764 7851 9034 |
| 0096 1775 3572 4826 6244 7309 8612 | 0058 1038 2873 5037 6822 7875 9037 |
| 0388 1800 3580 4934 6315 7349 8884 | 0097 1107 2875 5073 6911 7980 9225 |
| 0535 2081 3630 5162 6478 7532 9150 | 0138 1117 2878 5161 7044 8015 9229 |
| 0560 2310 3659 5278 6492 7569 9353 | 0222 1208 2999 5496 7184 8193 9265 |
| 0654 2484 3732 5459 6536 7588 9393 | 0226 1299 3228 5502 7185 8241 9588 |
| 0747 2541 3828 5795 6756 7607 9610 | 0294 1326 3356 5740 7205 8279 9670 |
| 0760 2647 4239 5800 6816 7682 9660 | 0299 1507 3375 5771 7212 8380 9675 |
| 0956 2742 4257 5813 6841 7868 9760 | 0340 1566 3426 5829 7285 8453 9690 |
| 1186 2821 4324 5856 6858 7918 9997 | 0347 1899 3613 6097 7297 8471 9792 |
| 1295 2867 4401 5870 6937 8026 | 0402 1930 3890 6205 7405 8659 |
| 1354 3050 4431 5989 6986 8093 | 0430 1986 3973 6367 7466 8805 |
| 1504 3221 4597 5990 7048 8110 | 0705 2039 3997 6460 7561 8807 |
| 1529 3325 4671 5997 7067 8431 | 0809 2397 4045 6565 7615 8843 |
| 1582 3362 4716 6042 7140 8481 | 1015 2465 4178 6574 7797 9003 |

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:09/01/24

| SWARNALAXMI SERIES Dr No:221 | DAY - LION SERIES Dr No:80 |
|---|---|
| 1st Prize Rs.50000/- 742538 | 1st Prize Rs.50000/- 139276 |
| 2nd Prize Rs.7000/- 53832 | 2nd Prize Rs.7000/- 85109 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18397 18905 29867 31886 42287 | 17503 28512 39477 41431 41987 |
| 53495 64306 75136 86320 97418 | 52607 63691 74521 85948 96145 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0701 1769 1779 2575 2577 3489 4414 | 0849 3514 4970 5533 6455 6651 6682 |
| 8374 9356 9817 | 7936 8898 9721 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0279 2676 2857 5534 5602 6455 6573 | 1019 1972 3732 3883 4434 5209 5559 |
| 7263 7882 8892 | 5597 7489 7644 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0192 1540 3101 4517 6128 7635 9259 | 0105 1220 2455 4256 5792 7249 8995 |
| 0269 1645 3313 4777 6460 7791 9363 | 0125 1466 2748 4354 5863 7340 9040 |
| 0503 1829 3427 4790 6653 7904 9364 | 0188 1626 2877 4433 5958 7376 9256 |
| 0585 1842 3601 4843 6705 7989 9430 | 0477 1642 2946 4495 6238 7522 9383 |
| 0624 1911 3624 4933 6722 8141 9469 | 0558 1823 2962 4694 6294 7527 9527 |
| 0788 2019 3760 5083 6794 8503 9557 | 0620 1835 3184 4755 6330 7611 9645 |
| 0915 2209 3819 5190 6987 8631 9604 | 0632 1891 3246 4826 6446 7673 9775 |
| 0919 2327 3873 5528 6998 8698 9752 | 0666 2044 3414 5265 6459 7767 9779 |
| 0926 2357 4263 5563 7119 8785 9791 | 0752 2102 3527 5300 6503 8031 9784 |
| 1133 2386 4305 5575 7175 8796 9942 | 0789 2138 3698 5301 6531 8202 9898 |
| 1233 2408 4362 5677 7251 8842 | 0805 2178 3730 5346 6853 8360 |
| 1333 2484 4428 5730 7287 8914 | 0825 2182 3893 5368 6941 8449 |
| 1424 2996 4438 5918 7358 8918 | 0972 2265 3976 5453 6958 8775 |
| 1464 3045 4459 5921 7581 9074 | 1083 2326 4130 5752 7102 8838 |
| 1524 3057 4486 6048 7601 9144 | 1159 2389 4202 5782 7227 8840 |


మంగళవారం లండన్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్

## అధికారులపై చర్యలకు శ్రీకారం

>> రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎల్ఎండిలోని ఇరిగేషన్ కార్యాలయంలో విజిలెన్సు ఎస్పీ రమణారెడ్డి ఆధ్వర్యంలో కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. వీటితో పాటు పెద్దపల్లి జిల్లా రామగుండం, ఎన్టీపీసీలోని ఇరిగేషన్ కార్యాలయంలో విజిలెన్సు అదికారులు సోదాలు నిర్వహించి కాళేశ్వరం, మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఇటీవల రాష్ట్ర మం త్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు సంద ర్శించి ఇరిగేషన్ రాష్ట్రఉన న్తాదికారులతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇప్పించిన అనతంరం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపైన విచారణ జరిపిస్తామని ప్రకటించిన అనంతరం నేడు విజిలెన్సు అధికారులు ఏకకాలంలో మూడు ప్రాంతాల్లో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి రికారు డలను పరిశీలించటంతో అవినీతికి పాల ్పడ్డ అధికారుల్లో ఆందోళనలు మొదలైనవి. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపైన జ్యూడిషియల్ విచారణకు ప్రభుత్వం సిద్ధమవుతున్న తరుణంలో విజిలెన్సు అధికారులు మూడు ప్రాంతాల్లోని ఇరిగేషన్ కార్యాలయాల్లో ప్రాజెక్టు రికార్డులను పరిశీలించటం సంచలనంగా మారింది.

## ధరణి సమస్యలపై ఐదుగురు సభ్యులతో కమిటీ

>> ఉంటున్నాయి. ప్రతీ గ్రామం నుంచి ధరణి బాధితులు తప్పకుండా ఉంటున్నారు. ధరణి పోర్టల్ వల్ల చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రేవంత్‌రెడ్డి కూడా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పోర్టల్ అధ్యయానికి ధరణి లోపాలపై కమిటీని వేశారు. కమిటీకి జిల్లా కలెక్టర్లు,రెవెన్యూ అధికారులు అవసరమైనప్పుడు సహకరించాలని రెవూన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ జారీ చేసిన ఉత్తర్వులో స్పష్టం చేశారు.

# ఎవరికీ తలవంచం

>> హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్ రూ. 35 కోట్లు ఖర్చుపెట్టింది. రేసులు జరిగే సమయంలో వారం పదిరోజులు రోడ్లు బ్లాక్ అవుతాయి ట్రాఫిక్ ఆంక్షలతో ప్రజలు ఇబ్బంది పడుతారు ఏజెన్సీ కంపెనీ మాత్రం టికెట్లు అమ్ముకొని వెళ్ళిపోతుంది. దీని ద్వారా ప్రభుత్వానికి ఏలాంటి ఆదాయం ఉండదు అని వివరించారు. ఫార్ములా ఈ రేసులపై మాజీ మంత్రులు అనవసర ఆరోపణలు చేస్తున్నారని గత ప్రభుత్వంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేసిన అధికారి ఈ రేసుల ఒప్పొందం చేసుకున్నారని ఆయన తెలిపారు.గతపాలకుల ఆర్థికఅరాచకత్వంను దిద్దుబాటు చేసి గత కాలం నీలినీడలు ప్రజలపై పడకుండా చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపైసా అర్ధవంతంగా ఖర్చుచేస్తామని ఆయన తెలిపారు. కాగా మీరు ముఖ్యమంత్రి కాకుండా కొంత మంది కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేశారని మీ సతిమణి ఒక ప్రైవేట్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు కుట్ర చేసిన వాళ్ళు ఎవరని విలేఖరులు ప్రశ్నించగా పనిగట్టుకొని అదే పనిగా కొంత మంది దానిని ప్రచారం చేస్తున్నారని. తప్పుడు ప్రచారాలు చేయడం తగదు అంటూ ఆయన సమాధానం ఇవ్వకుండా తప్పుకున్నారు. మేడిగడ్డ జుడిష్యల్ విచారణ విషయంలో ప్రశ్నించగా సంబంధిత శాఖ మంత్రి మేడిగడ్డను సందర్శించారు ఆయన ఇప్పటికే విధానపరమైన నిర్ణయం ప్రకటించారు అని అన్నారు. ప్రజాపాలన దరఖాస్తులు ఎక్కడ కూడా రోడ్డుపాలు కాలేదని ఆయన స్పష్టంచేశారు. ప్రైవేట్ ఆపరేటర్లకు దరఖాస్తులు అప్‌లోడ్ చేయడానికి ఇవ్వడం వల్ల వారి పోన్ నెంబర్లతో సైబర్ నేరగాళ్ళు చెలరేగిపోతున్నారని మల్లు దృష్టికి తీసుకొనిరాగా అలాంటివి ఏం లేదని సమాధానం ఇచ్చారు. గత పాలకులు ముప్పైరోజులు కాలేదు 420 అంటూ ఆరోపణలు చేయడం తగదని అన్నారు. ఎన్నికల ముందు బిఆర్ఎస్ మూడు ఎకరాల భూమి, డబుల్‌బెడ్‌రూమ్, ఇంటికో ఉద్యోగం, ప్రతి నియోజకవర్గంకు లక్ష ఎకారాల ఆయకట్టు అని హామీలు ఇచ్చి అమలు చేసిందా అని డిప్యూటీ సిఎం ప్రశ్నించారు. కాంగ్రెస్ వాళ్ళు హామీలు అమలు చేయకపోతే బాగుండని బిఆర్ఎస్ నేతలు కోరుకుంటున్నారని భట్టీ ఎద్దేవా చేశారు. సంసద సృష్టిస్తాం ప్రజలకు పంచుతాం. ప్రజాభవన్‌లో నన్ను ప్రతి రోజు 8.30 నుంచి 9.30 వరకు నన్ను ఎవరైనా కలువవచ్చు అని ఆయన తెలిపారు. రైతు బందుకి రోజు వారిగా నిధులు విడుల చేస్తున్నాం. ఒక ఎకరం రైతుకు రూపాయలు వేశాం. రెండెకరాల భూమి కలిగిన రైతుకు వేస్తున్నాం అనిఆయన తెలిపారు. విడుతల వారిగా రైతుబందు వేస్తున్నాం అని ఆయన తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పదిలక్షలకు పెంచడం వల్ల అనేక మందికి లబ్ధి కలుగుతోన్నది. రాష్ట్రంలో ఇప్పటికీ ఆరు కోట్ల 50లక్షల మంది మహిళలు జీరో టికెట్‌పై ప్రయాణం చేశారని ఆయన తెలిపారు. మా ప్రభుత్వం ఆరుగ్యారెంటీల అమలుకు పూర్తిగా కట్టుబడి వుంది. లోక్‌సభ ఎన్నికలలో ఖచ్చితంగా 15వరకు ఎంపి స్థానాలు గెలుచుకుంటాం అని ఆయన తెలిపారు.

## ప్రత్యేక అభివృద్ధి నిధులు

>> నియమించుకోవాలని ఆయన కోరారు. అవినీతిని ఏ మాత్రం ప్రోత్సహించేది లేదని ఆయన తెలిపారు. అధికారులు,పోలీసుల బదిలీలలో పైరవీలకు తావు లేకుండా జరుపాలని ఆయన సూచించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే పనులు చేయవద్దని నాయకులను ప్రజాప్రతినిధులను కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో 12 ఎంపి స్థానాలకు తక్కువ కాకుండా 16 ఎంపి స్థానాలు గెలుచుకోవాలని లక్ష్యం పెట్టుకొని ప్రజలతో సమన్వయం చేసుకుంటూ పోవాలని ఆయన కోరారు.

## పతంగుల పండుగ

>> 13 నుండి 15 వరకూ అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్‌ను నిర్వహించనుంది. తెలంగాణలో మకర సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగరేసే ఆచారాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏటా హైదరాబాద్‌లో అంతర్జాతీయపతంగుల పండుగను జరుపుతోందని పర్యటక శాఖ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పండుగ ప్రాంతీయ కళలు, చేతివృత్తులు, వంటకాలు, జాతీయ, అంతర్జాతీయ గాలిపటాల శ్రేణిని ఒకే చోట చేకూర్చుతుంది. ఇండోనేషియా, స్విట్జర్లాండ్, అస్ట్రేలియా, శ్రీలంక, కెనడా, కంబోడియా, స్కాట్లాండ్ తదితర 16 దేశాలకు చెందిన 40 మంది కైట్ ప్లేయర్లు, వివిధ రాష్ట్రాలకు సంబందించి 60మంది ప్లేయర్లు పాల్గొంటున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ జరుగుతోంది. 2018లో 8 లక్షలు, 2019లో 12 లక్షలు, 2020లో 13 లక్షల మంది సందర్శకులు ఈ పతంగుల పండుగను వీక్షించారు. అలాగే దీనికి అదనంగా అంతర్జాతీయ స్వీట్స్ ఫెస్టివల్‌ను కూడా నిర్వహిస్తున్నారు. అందరికీ ప్రవేశం ఉచితమని టూరిజం శాఖ తెలిపింది.

# 'భోజనం' కాంట్రాక్ట్ ఇప్పిస్తానంటూ వ్యాపారికి రూ.4 కోట్ల టోకరా

**తప్పుడు జిఓల సృష్టి.. బిఆర్ఎస్ నేత అరవింద్ అలిశెట్టిని అరెస్టు చేసిన సిసిఎస్ పోలీసులు**

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజనం పథకం అమలుకు సంబంధించి ఆహార ఉత్పత్తుల కాంట్రాక్ట్ ఇప్పిస్తానని నమ్మించి నగరానికి చెందిన ఓ వ్యాపారికి నాలుగు కోట్ల రూపాయల టోకరా వేయడంతో పాటు కాంట్రాక్ట్ వచ్చిందని తప్పుడు జిఓలు సృష్టించిన కేసులో బిఆర్ఎస్ నేత అరవింద్ అలిశెట్టిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలా వున్నాయి. హైదరాబాద్‌కు చెందిన బిఆర్ఎస్ నేత అరవింద్ అలిశెట్టి తన సోదరుడు కార్తిక్ ద్వారా పరిచయం అయిన జూబ్లీహిల్స్ కు చెందిన వ్యాపారి బొల్లినేని ధనుష్ శ్రీనివాస్‌కు మధ్యాహ్న భోజన పథకంలో ఆహార ఉత్పత్తుల కాంట్రాక్ట్ ఇప్పిస్తానని నమ్మించి 2022 ఫిబ్రవరికి 16వ తేదీ న మొదటి విడతగా 50 లక్షల రూపాయలు తీసుకున్నాడు. అనంతరం 2023 అక్టోబర్ వరకు ఏడాది వ్యవధిలో మరో మూడున్నర కోట్ల రూపాయలు తీసుకున్నాడు. దీని తరువాత కాంట్రాక్ట్ కు సంబంధించి అదిగో...ఇదిగో...అంటూ కాలాయాపన చేశాడు. దీనిపై బాధితుడు నిలదీయగా కాంట్రాక్ట్ వచ్చిందని తప్పుడు జిఓలు సృష్టించిన అరవింద్, దీని ప్రతుల ను ధనుష్ శ్రీనివాస్‌కు ఇచ్చాడు. కాగా ఈ జిఓ కాపీలను తీసుకుని ధనుష్ నేరుగా విద్యాశాఖ ఉన్నతాధికారులను కలువగా ఇవన్నీ తప్పుడు జిఓలని, నీకు కాంట్రాక్ట్ రా నేలేదని చెప్పారు. దీంతో బాధితుడు ధనుష్ శ్రీనివాస్, అరవింద్ అలిశెట్టిని నిలదీసి తనకు ఏ కాంట్రాక్ట్ వద్దని తన డబ్బులు ఇచ్చేయాలని కోరాడు. దీంతో దిగివచ్చిన అరవింద్ అలిశెట్టి ఈ డబ్బులను వేరే దాంట్లో సర్దుబాటు చేస్తానని, లేదంటే 2024 జనవరి నెలాఖరులోగా నాలుగు కోట్ల రూపాయలను ఇ చ్చేస్తానని చెప్పాడు. ఈ విషయంలో ఇద్దరి మధ్య పలుమార్లు గొడవలు కూడా జరిగాయి. ఈ క్రమంలో అరవింద్ అలిశెట్టి, ధనుష్ శ్రీనివాస్‌కు భరోసా ఇస్తూ రాష్ట్రంలో వచ్చేది తమ పార్టీ సర్కారేనని, నీకు ఏదో ఒకదాంట్లో కాంట్రాక్ట్ ఇప్పిస్తానని నమ్మించాడు. అయితే ఎన్నికల ఫలితాలు మరోలా వుండడంతో బాధితుడు గత డిసెంబర్ నాలుగవ తేదీన అరవింద్ అలిశెట్టిపై సిసిఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా అరవింద్ అలిశెట్టిపై సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేప ట్టారు. అరవింద్ అలిశెట్టి గోల్‌మాల్ కార్యకలాపాలకు పాల్పడినమాట నిజమేనని, మధ్యాహ్న భోజనం కాంట్రాక్ట్ ఇప్పిస్తానని నమ్మించి ధనుష్ శ్రీనివాసఖ నుంచి నాలు గు కోట్ల రూపాయలు తీసుకుని, తప్పుడు జిఓలు కూడా సృష్టించి, వాటిని బాధితుడికి ఇచ్చినట్లు తేల్చారు. ఈ కేసులో అరవింద్ అలిశెట్టిని పోలీసులు అరెస్టు చేశారు.

# అయోధ్య ఆలయ ప్రారంభోత్సవం వేళ..

## మూడు దశాబ్దాల మౌనవ్రతాన్ని వీడనున్న 'మౌనీమాత'!

**ధనబాద్, జనవరి 9:** ఝార్ఖండ్‌లోని ధనబాద్‌కు చెందిన 85 యేళ్ల సరస్వతిదేవికి శ్రీరాముడంటే విపరీతమైన భక్తి. 1992లో బాబ్రీమసీదు కూల్చివేత తర్వాత ఆమె అయోధ్యను సందర్శించారు. అక్కడ మళ్లీ రామమందిరాన్ని నిర్మించేంత వరకూ తాను 'మౌనవ్రతం' చేస్తానని ప్రతినబూనారు. అప్పటి నుంచి రోజులో 23 గంటలు ఎవరితో మాట్లాడ కుండా నిశ్శబ్దంగా ఉంటున్నారు. ఏదైనా కావాలంటే సైగలతో అడుగుతారు. ఒక గంట మాత్రం కుటుంబసభ్యులతో మాట్లాడేవారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం కోసం 2020లో ప్రధాని మోడీ భూమిపూజ చేసిన తర్వాత ఆమె 24గంటల మౌనవ్రతం పట్టినట్లు సరస్వ తిదేవి కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ నెల 22న జరిగే రామమందిర ప్రారంభోత్సవానికి ఆమెకు ఆహ్వానం అందింది. సోమవారం రాత్రి అయోధ్యకు బయల్దేరిన దేవి, ప్రాణప్రతిష్ఠ పూర్తయిన తర్వాత మౌనవ్రతాన్ని వీడనున్నట్లు ఆమె కుమారుడు తెలిపారు. స్థానికంగా ఆమెను 'మౌనీమాత'గా పిలుస్తారు. అయోధ్య ఆలయంలో ప్రాణప్రతిష్ఠ మహోత్సవం కోసం శరవేగంగా ఏర్పాట్లు జరుగు తున్నాయి. రామమందిరంలో 5,500 కేజీల భారీ ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించనున్నారు. 44 అడుగుల పొడవు, 9.5 అంగుళాల వ్యాసంతో ఈ పవిత్ర ధ్వజస్తంభాన్ని గుజరాత్ కంపెనీ తయారుచేసింది. దీన్ని సోమవారం అయోధ్యకు తీసుకొచ్చారు. శిల్ప శాస్త్రానికి అనుగుణంగా పూర్తిగా ఇత్తడితో దీన్ని తయారుచేసినట్లు అహ్మదాబాద్‌కు చెందిన అంబికా ఇంజినీరింగ్ వర్క్స్ ఎండి భరత్ మేవాడా వెల్లడించారు.



# మంత్రి కొండా సురేఖతో కోకాకోలా సంస్థ ప్రతినిధుల భేటీ



**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** నీరు ఘన వ్యవర్థాల నిర్వహణలో సామర్థ్యం పెంపు, వ్యర్థ జలాల పునర్వినియోగం, యువతకు ఉపాధి అవ కాశాలు, నైపుణ్యాభివృద్ధి ప్రాధాన్యం ఇస్తామని కోకో కోలా కంపెనీ ప్రతినిధులు మంత్రి కొండా సురేఖకు తెలిపారు. మంగళవారం మంత్రి కొండా సురేఖను కోకో కోలా సంస్థ ప్రతినిధులు భేటి అయ్యారు. తమ సంస్థ ఇప్పటి వరకు రూ. 3వేల కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టిందని వివరించారు. సిద్దిపేట జిల్లా బండ తిమ్మపూర్‌లో గ్రీన్ ఫీల్డ్ బాట్లింగ్ ప్లాంట్ నిర్మాణంలో ఉందని, రాష్ట్రంలో పెట్టుబడులతోపాటు సామాజిక అభి వృద్ధిలో తమ కంపెనీ భాగస్వామ్యం అవు తుం దని, అందుకు తగిన విధంగా ప్రాజెక్టు లను విస్తరిస్తామని ప్రతినిధులు పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మారుమూల గ్రామాల్లో తాగునీరు ట్యాంక్‌లు, స్కూల్స్ లో మొబైల్ టాయిలెట్స్, అంగన్ వాడి భవనాలు నిర్మించి, వేస్ట్ మేనేజ్‌మెంట్ మీద అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ పబ్లిక్ అఫైర్స్ చీఫ్ హిమాన్షు,క్లస్టర్‌హెడ్ ముకుంద త్రివేది, బాపూయే, ఓఎస్‌డి సుమంత్ పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికురాలికి అనూహ్య గౌరవం

## గణతంత్ర వేడుకల పెరేడ్‌కు కేంద్రం నుంచి ఆహ్వానం

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** నగరానికి చెందిన ఓ పారిశుధ్య కార్మికురాలికి అరుదైన గౌరవం లభించింది. ఓ సాధారణ పారిశుధ్య కార్మికురాలి పాటతో బంజారాహిల్స్ లోని ఓ ఖరీదైన ప్రాంతం నిద్రలేస్తుంది. ఆమె పేరు నారాయణమ్మ. ఆమెకు అనూహ్యగౌరవం లభించింది.

22 సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేస్తున్న ఆమెకు ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు ఆహ్వానం అందింది. బంజారాహిల్స్ లోని వేమిరెడ్డి ఎన్‌క్లేవ్ ఏరియా నిత్యం పరిశుభ్రంగా ఉందంటే కారణం ఆమె. పరిశుభ్రతను ప్రజా సేవగా భావించే నారాయణమ్మ సేవలను ఉన్నతాధికారులు గుర్తించారు.

ఈ యేడాది ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొనేందుకు నారాయణమ్మ పేరును ప్రతిపాదించారు.

ఆమె సేవలను మెచ్చి ఆమెకు కేంద్ర ప్రత్యేకంగా ఆహ్వానించింది. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్న నారాయణమ్మ ఉన్నంతకాలం పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తూ ప్రజాసేవలో లీనమవుతానని చెబుతోంది.

# నాలుగేళ్ల కొడుకును చంపి.. బ్యాగ్‌లో మూట కట్టి..

## సిఇఒ అయిన ఓ తల్లి కిరాతకం

## పోలీసులకు పట్టించిన ట్యాక్సీ డ్రైవర్

**బెంగళూరు, జనవరి 9:** నాలుగేళ్ల కుమారుడిని అతి కిరాతకంగా తల్లి హత్య చేసిన ఘటన దేశవ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. ఓ స్టార్టప్ కంపెనీకి సిఇఒ అయిన సుచనసేథ్ కర్ణాటక రాజధాని బెంగళూరులో నివసిస్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల తన కుమారుడితో కలిసి బెంగుళూరు నుంచి గోవాకు చేరుకుంది. అక్కడే హోటల్ రూంలో చిన్నారని హత్య చేసిన సుచనసేథ్ తిరిగి బెంగళూరుకు వెళుతుండగా ఆమె ప్రయాణిస్తున్న టాక్సీ డ్రైవర్ సహాయంతో పోలీసులు పట్టుకున్నారు. 39 యేళ్ల సుచనసేథ్ బెంగళూరులోని ఓ స్టార్టప్ కంపెనీని నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే గోవాకు తన కుమారుడితో వెళ్లింది. నార్త్ గోవాలోని బనియన్ గ్రాండ్ హోటల్‌లో రూం తీసుకుంది. ఆ తర్వాత బాలుడిని హత్య చేసిన సుచన గుట్టుచప్పుడు కాకుండా గోవా నుంచి బెంగుళూరుకు కారులో వెళ్లాలనుకుంది. ఈ క్రమంలోనే ట్యాక్సీ బుక్ చేయాలని హోటల్ సిబ్బందికి సూచించింది. ఆ కారులో సుచన గోవా నుంచి బెంగుళూరుకు బయల్దేరింది. అయితే రూంకు వచ్చేటప్పుడు బాలుడితో వచ్చిన సుచన తిరిగి వెళ్లేటప్పుడు ఒంటరిగా వెళ్లడంతో హోటల్ సిబ్బందికి అనుమానం వచ్చింది. దాంతో రూంలోకి వెళ్లి చూడగా రక్తపు మరకలు కనిపించాయి. హోటల్ సిబ్బంది గోవా పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ట్యాక్సీ డ్రైవర్‌కు కాల్ చేసి సుచనతో మాట్లాడారు. కుమారుడు ఎక్కడ అని అడగ్గా ఫ్రెండ్ దగ్గర ఉంచానని చెప్పింది. అయితే పోలీసులు అడ్రస్ చెప్పమని అడగడంతో ఫేక్ అడ్రస్ ఇచ్చింది. విచారణలో అది నకిలీదని పోలీసులు తేల్చారు. దాంతో సుచనకు అనుమానం రాకుండా డ్రైవర్‌తో స్థానిక భాషలో పోలీసులు మాట్లాడి దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలని సూచించారు. డ్రైవర్ నేరుగా చిత్రదుర్గ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లాడు. అప్పటికే కర్ణాటక పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు వెంటనే సుచనను అరెస్టు చేశారు. ఆమె ప్రయాణిస్తున్న కారులో తనిఖీ చేయగా బ్యాగులో కుక్కి ఉన్న బాలుడి మృతదేహం బయటపడింది. దాంతో హత్య తానే చేసినట్లు సుచన అంగీకరించింది. విచారణ కోసం ఆమెను మళ్లీ గోవాకు తరలించారు. పసిబాలుడిని హత్య చేయడానికి భార్యభర్తల గొడవలే కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. సుచనసేథ్‌కు, ఆమె వెంకట్‌రామన్‌కు మధ్య కొంతకాలంగా గొడవలతో ఇద్దరూ దూరంగా ఉంటున్నారు. విడాకులకు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కుమారుడిని భర్త నుంచి దూరంగా ఉంచేందుకు గోవాకు తీసుకెళ్లి అక్కడ చంపినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సుచనసేథ్ బెంగుళూరుకు చెందిన ఆమె కోల్‌కతా యూనివర్సి నుంచి ఫిజిక్స్‌లో మాస్టర్స్ పూర్తి చేసింది. ఆస్ట్రోఫిజిక్స్‌తో పాటు ప్లాస్మాఫిజిక్స్ చదివింది. 2020లో మైండ్‌ఫుల్ ఎఐ ల్యాబ్ అనే స్టార్టప్ కంపెనీ స్థాపించి సిఇఒగా వ్యవహరిస్తోంది. 100 బ్రిలియంట్ ఉమెన్ ఇన్ ఎఐ ఎథిక్స్ ఫర్ 2021లో సుచన సేథ్ అగ్రస్థానంలో ఉండటం గమనార్హం.



# బిల్కిస్ బానో కేసులో సుప్రీం తీర్పు బిజెపికి చెంపపెట్టు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** బిల్కిస్ బానో కేసులో సుప్రింకోర్టు ఇటీవల ఇచ్చిన కీలక తీర్పును అభినందిస్తూ, 11 మంది దోషులను క్షమాబిక్ష ప్రసాదించే గుజరాత్ ప్రభుత్వ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ కోర్టు నిర్ణయాన్ని, న్యాయాన్ని సమర్థించడం ప్రాముఖ్యతను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నొక్కి చెప్పారు. దేశంలో నేరగాళ్లకు మద్దతుగా బిజెపి పాత్ర ఏపాటితో సుప్రింకోర్టు తీర్పు బయటపెట్టిందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బిల్కిస్ బానోను ఆమె స్థైర్యాన్ని ప్రశంసిస్తూ, మహిళల పట్ల బిజెపి ఉదాసీనత వైఖరికి ఈ తీర్పు వెల్లడిస్తోందని ఉత్తమ్‌కుమార్ అన్నారు. దేశంలో మతపరమైన లేదా కుల పరమైన అంశాలకు అతీతంగా న్యాయం జరగాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పి, నేరస్తులను చట్టవిరుద్ధంగా విడుదల చేయడాన్ని సమర్థించే వారికి మందలింపుగా ఈ నిర్ణయాన్ని ఆయన అభివర్ణించారు.

# ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

## విద్యా శాఖ ముఖ్యకార్యదర్శికి ఎఐఎస్ఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా వ్యవస్థలను బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని అ॥ల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థలు సమస్యల నిలయాలుగా ఉన్నాయని.. అనేక పాఠశాలలు, కాలేజీలు, కనీస సౌకర్యాలు మలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, లెక్చరర్లు లేకపోవడంతో ప్రభుత్వ స్కూల్స్, కాలేజీల్లో విద్యార్థులు చేరడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంఈవో, డీఈవోలుగా ఇన్‌చార్జులు ఉండటంతో ప్రభుత్వ విద్య మెరుగుపడటం లేదన్నారు. సంక్షేమ హాస్టల్స్ లో మౌలిక సదుపాయాలు లేవని.. రాష్ట్ర వ్యాప్తంగా అనేక హాస్టల్స్ కాంట్రాక్టర్లు నాసిరకమైన ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్నారని దీనివలన విద్యార్థులు ఫుడ్‌పాయిజన్‌కు గురువుతున్నారని పెరిగిన నిత్యవసర వస్తువుల దరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను పెంచాలని, యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని.. అలాగే మరో రెండు నెలల్లో విద్యాసంవత్సరం పూర్తి కానున్న నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు.

# రోడ్డుపై ప్రజాపాలన దరఖాస్తులు.. సర్కారు ఆగ్రహం

## అధికారిని సస్పెండ్ చేసిన కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** ప్రజాపాలన దరఖాస్తులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటనపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. బాలానగర్ ఫ్లై ఓవర్ దరఖాస్తులు పడిపోయాయి, ఈ విషయంలో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో, దరఖాస్తులను రవాణా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనికి సంబంధించిన వివరాలపై పూర్తి వివరాలు అందివ్వాలంటూ జోనల్ కమిషనర్‌ను కమిషనర్ రోనాల్డ్‌రోస్ ఆదేశించారు. అంతేకాకుండా ఆన్‌లైన్ ఎంట్రీ చేసే క్రమంలో అనవసరంగా బయటకు ఎలా వచ్చాయంటూ ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను కమిషనర్ సస్పెండ్ చేశారు. ప్రజాపాలన దరఖాస్తులను ఒక చోట నుంచి మరొక చోటకు తీసుకుని వెళ్తున్నారు. ఈ క్రమంలో సదరు అధికారి దరఖాస్తులను ర్యాపిడో ద్వారా పంపించారు. ఈక్రమంలో బాలానగర్ ఫ్లైఓవర్‌పై దరఖాస్తులన్ని పడిపోయాయి. స్థానికంగా ఉన్న ప్రజలు పరిశీలించి, ప్రజాపాలన దరఖాస్తులు, హయత్‌నగర్ సర్కిల్ అని రాసి ఉండటాన్ని గుర్తించారు. వివరాలు సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియర్ అయ్యారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి విచారణకు ఆదేశించింది. హయత్‌నగర్ సర్కిల్ టాక్స్ సెక్షన్ సూపరిటెండెంట్ ఎం.మహేం దర్‌ను కమిషనర్ రోనాల్డ్‌రోస్ సస్పెండ్ చేశారు. పూర్తి నివేదిక అందివ్వాలంటూ జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు.

### దరఖాస్తుల డేటా ఎంట్రీలో తప్పులు లేకుండా చూడాలి

ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీని తప్పులు లేకుండా చూడాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ ఖైరతాబాద్ జోన్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ డేటా ఎంట్రీలో తప్పులు లేకుండా పారదర్శకంగా ఎంట్రీలు చేయాలన్నారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌వద్ద ఇంటర్న్‌షిప్ పొందిన లా విద్యార్థులకు జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. సోషల్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ లా కాలేజీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌తో న్యాయవాదిగా కేసుల వ్యవహారంపై పూర్తిగా అవగాహన కల్పించడంతో భవిష్యత్తులో వారు న్యాయవాదులుగా ఎదిగేందుకు అనుభవం వస్తుందన్నారు.

# మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడికి హైకోర్టులో ఊరట

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** నగరంలోని ప్రజా భవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడుగా వున్న మాజీ ఎంఎల్ఎ షకీల్ కుమారుడ సాహిల్ కు హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో సాహిల్‌ను పోలీసులు అరెస్టు చేయరాదని మంగళవారం హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తన కుమారుడిపై పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసేందుకు యత్నిస్తున్నారని షకీల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. గత నె ల 23వ తేదీన ప్రజా భవన్ వద్ద అర్ధరాత్రి సమయంలో సాహిల్ కారులో వేగంగా వస్తూ అక్కడి బారీకేడ్లను ఢీకొట్టి వాటిని ధ్వంసం చేయడం సంచలనం రేపింది. ప్ర మాదం జరిగిన వెంటనే పంజాగుట్ట పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సాహిల్‌తో పాటు కారులో వున్న వారిని స్టేషన్‌కు తరలించారు. ఆ సమయంలో కారును నడిపి న సాహిల్‌కు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించేందుకు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు పంపగా అక్కడి నుంచి సాహిల్ పారిపోయి తనకు బదులు తన డ్రైవర్‌ను పంపి తానే కారును నడిపినట్లు అబద్ధం ఆడించాడు. ఈ కేసులో సాహిల్‌కు బదులు అతని డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఈ వ్యవహారం అంతా అక్కడి సిసి టివిల్లో నమోదవడంతో ఇదికాస్త సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

దీంతో ఈ ఘటనను కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా పరిగణించి పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ దుర్గారావును సస్పెండ్ చేశారు. దీని తరువాత ఈ కేసులో సాహిల్‌ను ఎ1గా చేర్చారు. అయితే ఈలోపే సాహిల్ దుబాయ్‌కు పారిపోయాడు. అతని కోసం గాలించిన పోలీసులు దు బాయ్‌కు ఉడాయించినట్లు తెలుసుకుని లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. అయితే గత నెల 24వ తేదీన దుబాయ్ పారిపోయిన సాహిల్ ఇప్పటి వరకు భారత్‌కు రా లేదు. అతను ఇండియాకు వస్తే అరెస్టు చేసేందుకు అన్ని విమానాశ్రయాల వద్ద నిఘా వుంచారు.

మరోవైపు ఈ కేసులో తన కుమారుడు సాహిల్‌ను అరెస్టు చేయకుండా చూడాలని మాజీ ఎంఎల్ఎ షకీల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా షకీల్ తరపు న్యాయవాది తన వా దనలు వినిపిస్తూ సాహిల్‌పై అనవసరంగా కేసు నమోదు చేశారని, 15 కేసులున్నట్లు చెబుతున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం సాహిల్ తప్పుచేయనపు డు దుబాయ్‌కి ఎందుకు పారిపోయాడని ప్రశ్నించారు. తప్పుడు కేసులో అరెస్టు చేస్తారనే భయంతోనే అతను దుబాయ్ పారిపోయాడని షకీల్ తరపు న్యాయవాది తెలిపా రు. దీనిపై సర్కారు తరపు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. ఈ కేసులో సాహిల్ ముమ్మాటికి దోషేనని తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు సాహిల్‌ను పోలీసులు అరెస్టు చేయరాదని ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో సాహిల్ ఈ నెల 17వ తేదీన పోలీసుల ఎదుట విచారణకు హాజరై కారు ప్రమాదం తాలూకు అన్ని వివరాలు సమర్పించాలని ఆదేశించింది. ఈ కేసుపై తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
జిల్లా R&B అధికారి కార్యాలయం, డివిజన్ : మెదక్
నిట్ నం: DRBO/R&B/MDK/4/2023-24/292 తేది: 8.1.2024
పనిపేరు : (11) పనులు. అంచనా మొత్తం: రూ.53.70 లక్షలు మొత్తం. బిడ్ దాఖలు ముగింపు తేది: 16.1.2024 మ.3.30గం. తదుపరి వివరాలకు www.eprocurement.gov.in. ఫోన్: 08452-220455, 9553071503/ 9494162533.
సం/-. జిల్లా R&B అధికారి.
DIPR.No. 2431-DP/CL/Advt/1/2023-24 తేదీ: 09.01.2024

# ఆసిఫాబాద్‌లో విషప్రయోగంతోనే పులుల మృతి

## పెద్దపులి మెడకు ఉచ్చు.. పశువుకు విషంతో పెద్దపులులకు ఎర



**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త నెట్‌వర్క్ :** కొమరంభీం జిల్లా కాగజ్‌నగర్ మండలం దరిగాం అటవీ ప్రాంతంలో పెద్దపులులు వరుసగా మృతి చెందడం వెనుక వేటగాళ్ల ఉచ్చు ఉందని అటవీ శాఖ అధికారులు గుర్తించారు. స్థానిక ప్రాబల్యం కోసం పోరాటం జరపడంతో రెండు పెద్దపులులు మృతి చెంది ఉండవచ్చని ముందుగా భావించినప్పటికీ పూర్తి స్థాయి దర్యాప్తులో పులులకు ఉచ్చు వేయడమే కాకుండా విషప్రయోగం జరిగిందని గుర్తించారు. శనివారం, సోమవారంలలో రెండు పెద్దపులులు మృతి చెంది ఉండగా వాటి కళేబరాలను అధికారులు గుర్తించారు. వీటి నుంచి నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అనంతరం పంచనామా నిర్వహించి పులుల సంరక్షణ చట్టం ప్రకారం వాటిని పూడ్చివేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్9 పులి మెడలో ఉచ్చును గమనించారు. అదివదులుగా ఉన్నప్పటికీ పులి చనిపోవడాన్ని చూస్తే విషప్రయోగం జరిగిందని తేల్చారు. ఒక పులి మృతి చెందిన ప్రాంతానికి కొద్ది దూరంలోనే ఒక పశువు విషప్రయోగంతో మృతి చెంది ఉండటాన్ని గమనించారు. పెద్దపులిని వేటాడటానికి ఈ పశువుకు విషం ఇచ్చారని, దానిని తిన్న పులి మృతి చెందిందని భావిస్తున్నారు. ఈ కళేబరాలకు సమీపంలోనే కొన్ని ఈగలు కూడా మృతి చెంది ఉండటాన్ని బట్టి వీటి శరీరాల్లో విషం ఉందని గ్రహించారు. దరిగాం అటవీ ప్రాంతంలో సోమవారం ఆరేళ్ల వయస్సు ఉన్న పులి కళేబరాన్ని అటవీ శాఖ అధికారులు గుర్తించారు. మొదట పులుల మధ్య పోరాటం జరగడం వల్ల రెండు పులులు చనిపోయాయని భావించారు. అధికారులు పేర్కొంటున్న సమాచారం ప్రకారం రెండు పులి పిల్లలు తల్లి, తండ్రి పులులతో సంచరించేవి. అయితే అవి రెండేళ్లు దాటడంతో తల్లిని వదిలిపెట్టి స్వతంత్రంగా తిరగడం ప్రారంభించాయి. ఈ సమయంలో తమ ప్రాంతాన్ని ఏర్పరుచుకోవడంతో ఇతర పులులతో ఘర్షణ పడుతుంటాయి.

ఆసిఫాబాద్ జిల్లాలోని కడంబా ప్రాంతంలో బల్లార్ష, చంద్రాపూర్, ఆహిరి అటవీ ప్రాంతాలు ఉన్నాయి. ఇవి పులుల ఆవాసానికి ఎంతో అనుకూలంగా ఉంటాయి. మహారాష్ట్ర నుంచి ఆడపులులు గర్భం దాల్చడానికి ఇక్కడకు వస్తుంటాయి. గత ఎనిమిది నెలల్లో ఆసీఫాబాద్, మహారాష్ట్ర సరిహద్దుల్లోని బల్లార్షా, చంద్రాపూర్, అహిరి అడవుల్లో తొమ్మిది పెద్దపులులు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటనలన్నీ మిస్టరీగానే మిగిలాయి. అటవీ శాఖకు చెందిన పీసీసీఎఫ్ రాకేష్ మోహన్ డోబ్రియాల్, చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ పరిగ్వేన్ ఆధ్వర్యంలో అధికారుల బృందం మంగళవారం ఈ ప్రాంతంలో పర్యటించి పులుల మృతిపై దర్యాప్తు చేశారు. ఈ సందర్భంగా అనేక ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. ఎస్ 9 అనే ఐదేళ్ల పులి విష ప్రయోగం కారణంగానే చనిపోయినట్లు గుర్తించారు. పులి మెడకు ఉచ్చుకూడా ఉందని, అయితే అది కొంతవదులుగానే ఉందని అన్నారు. సాధారణంగా పులి శారీరకంగా బలంగా ఉండటం వల్ల ఇలాంటి ఉచ్చు వల్ల మృతి చెందే ఘటనలు తక్కువగానే ఉంటాయని అన్నారు. అయితే ఉచ్చు గట్టిగా బిగుసుకుపోతే ప్రాణాలు వదిలే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ఎస్9 అనే పులి మృతి చెందిన ప్రాంతానికి రెండు కిలోమీటర్ల దూరంలో విషం కారణంగా చనిపోయిన పశువును గుర్తించారు. దీనితో పులికి విషప్రయోగం చేశారని నిర్ధారణకు వచ్చారు. అధికారుల లెక్కల ప్రకారం దరిగాం అటవీ ప్రాంతంలో నాలుగు పులులు సంచరిస్తున్నాయి.

ప్రస్తుతం రెండు పులులు మృతి చెందాయని, మరో రెండు ఎక్కడున్నాయో తెలియడం లేదు. పులుల ట్రాకింగ్ విషయంలో అటవీ శాఖకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపణలు ఉన్నాయి. దీనితో వీరిపై వేటు పడే అవకాశం ఉందని తెలుస్తోంది.

आईआरईएल (इंडिया) लिमिटेड IREL (ఇండియా) లిమిటెడ్
(పూర్వపు ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్)
(भारत सरकार का उपक्रम)
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
CIN : U15100MH1950GOI008187 Website : www.irel.co.in
ISO 9001: 2015, ISO 14001: 2015 & ISO 45001 : 2018 Company
Azadi Ka Amrit Mahotsav

Ref: ADVT.NO.23-24/12 — టెండర్ ప్రకటన — తేది: 10.01.2024

IREL, OSCOM ఈ క్రింద పేర్కొన్న ఐటమ్‌లు/ఉద్యోగ వివరణల కొరకు ప్రతిపాదన అభ్యర్థన ఆహ్వానిస్తోంది

| బిడ్ నం. | ఉద్యోగం/ఐటమ్ వివరణ |
|---|---|
| 2024_IREL_180402_1 | ఒడిషా, బ్రహ్మగిరి గని కొరకు మైన్ డెవలపర్ మరియు ఆపరేటర్ (MDO) నియామకానికి రేట్ కాంట్రాక్ట్ |
| 2024_IREL_181064_1 | IREL OSCOM ఒడిషా యొక్క అన్ని ఈవెంట్స్/వేడుకలు నిర్వహించడానికి ఈవెంట్ మేనేజిమెంట్ వెండార్ (EMV) యొక్క జాబితా కొరకు EOI (ఇ-టెండర్ ముగింపు తేది: 17.01.2024) |

బిడ్డర్ టెండర్ డాక్యుమెంట్స్‌ను, http://irel.co.in లేదా https://eprocure.gov.in/eprocure/app. నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. పై టెండర్‌లకు సంబంధించిన ఏ సవరణ/విస్తరణ పై వెబ్‌సైట్‌లో మాత్రమే ఉంచబడును.
CBC 48129/12/0047/2324 సం/- GM & HEAD, MMD, OSCOM

వార్త

గొప్పవారి గొప్పతనం వారు తమకంటే తక్కువ వారితో వ్యవహరించే తీరును బట్టి తెలుస్తుంది.

-కార్లయల్

# 'న్యాయం' గెలిచింది

బిల్కిస్‌బానో కేసులో సోమవారం సుప్రీంకోర్టు సంచలనాత్మకమైన తీర్పు వెలువరించింది. ఆమెపై అత్యాచారం, కుటుంబీకుల హత్యకేసులో పదకొండు మంది దోషులకు శిక్షాకాలాన్ని తగ్గిస్తూ గత యేడాది గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. దోషులంతా రెండువారాల్లోగా సంబంధిత జైలు అధికారుల ముందు లొంగిపోవాలని ఆదేశించింది. కేసు విచారణ మహారాష్ట్రలో జరిగిందని, వారికి శిక్ష కూడా అక్కడే పడినందున దోషులకు రిమిషన్ మంజూరు చేసే హక్కు గుజరాత్ ప్రభుత్వానికి లేదని విస్పష్టంగా ప్రకటించింది. తనకులేని అధికారాన్ని చేజిక్కించుకొని అధికార దుర్వినియోగానికి గుజరాత్ ప్రభుత్వం పాల్పడిందని ఆక్షేపించింది. న్యాయమూర్తులు జస్టిస్ పివి నాగరత్నం, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఒక మహిళపై ఇంతటి క్రూరనేరాలకు పాల్పడిన కేసులో శిక్ష తగ్గించేందుకు ఆస్కారం ఎలా ఉంటుందని గుజరాత్ ప్రభుత్వాన్ని సూటిగా నిలదీసింది. ఇలాంటి విషయాల్లో నిర్ణయం తీసుకునేటప్పుడు బాధితురాలి జాతి, మత విశ్వాసాలతో నిమిత్తం ఉండకూడదని స్పష్టం చేసింది. శిక్షాకాలం ముగియకముందే దాన్ని మాఫీ చేసి విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ బాధితురాలితోపాటు మరికొందరు వేసిన పిటిషన్లపై పదకొండు రోజుల పాటు విచారణ జరిపిన ధర్మాసనం అసలైన దస్త్రాలను తమ ముందు ఉంచాలంటూ గత యేడాది అక్టోబరు 12న తీర్పురిజర్వు చేసింది. గుజరాత్‌లో 2002లో గోద్రా రైలు దహనం అనంతరం ఆ రాష్ట్రవ్యాప్తంగా ఘర్షణలు చెలరేగాయి. ఆ యేడాది మార్చి మూడున ఐదునెలల గర్భిణిగా ఉన్న బిల్కిస్ బానోపై కొంతమంది అత్యాచారం చేశారు. ఆమె మూడేళ్ల కూతురితోసహా ఏడుగురు కుటుంబ సభ్యులను హత్యచేశారు. అప్పట్లో దేశవ్యాప్తంగా ఈ కేసు సంచలనమైంది. పదకొండు మంది నిందితులకు సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం 2008 జనవరి 21న యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఆ తర్వాత బాంబే హైకోర్టు కూడా సిబిఐ న్యాయస్థానం తీర్పును సమర్థించింది. 2019లో సుప్రీంకోర్టు సైతం బిల్కిస్ బానోకు యాభైలక్షల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం, ఇల్లు ఇవ్వాల్సిందిగా కూడా గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇదిలావుండగా దోషుల్లో ఒకడైన రాధేశామ్ షా శిక్షాకాలాన్ని తగ్గించాలన్నతన అభ్యర్థనను పరిశీలించేలా ఆదేశించాలని 2019లో గుజరాత్ హైకోర్టుకు వెళ్లాడు. కానీ ఆ హక్కు మహారాష్ట్ర సర్కార్‌కే ఉందంటూ హైకోర్టు అతని అభ్యర్థనను తోసిపుచ్చింది. 2020లో మళ్లీ ఆయన గుజరాత్ హైకోర్టును ఆశ్రయించగా రెండోసారి కూడా అతని అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేదు. ఆ తర్వాత ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. కానీ ఇక్కడ తాను ఇదే అభ్యర్థనతో గుజరాత్ హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని, కోర్టు రెండుసార్లు తిరస్కరించిన విషయాన్ని, రిమిషన్ కోర్టు మహారాష్ట్ర సర్కార్‌కు దరఖాస్తు చేసుకున్న విషయాన్ని, సుప్రీంకోర్టు ధర్మాసనం వద్ద దాచాడు. సుప్రీంకోర్టు అతని అభ్యర్థనను పరిశీలించి నేరంజరిగింది గుజరాత్‌రాష్ట్రంలోనే కనుక అతని రిమిషన్ పిటిషన్‌ను పరిశీలించాల్సింది గుజరాత్ ప్రభుత్వమే అని అభిప్రాయ పడింది. ఈమేరకు రాధేశామ్ పిటిషన్‌ను పరిశీలించాలంటూ 2022 మేలో గుజరాత్ సర్కార్‌ను ఆదేశించింది. దీంతో ఆరాష్ట్ర ప్రభుత్వం అదే సంవత్సరం ఆగస్టు15న అతనిని విడుదల చేసింది. రాధేశామ్ షా విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా మిగతా దోషులను కూడా విడుదల చేసింది. ఈ నిర్ణయంపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. బాధితురాలితోపాటు పలువురు ప్రజాస్వామ్యప్రియులు సుప్రీంకోర్టులో పిల్ వేశారు. వాదోపవాదాలు విన్న అనంతరం తమ 251 పేజీల సుదీర్ఘ తీర్పులో సుప్రీం ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. 'న్యాయవ్యవస్థ అంటే చట్టబద్ధపాలనకు కాపలాదారు, ప్రజాస్వామ్య ప్రభుత్వానికి అది మూలస్తంభం, చట్టబద్ధ పాలనను కాపాడడంలో దీపస్తంభంలా కోర్టు నిలబడాలి. లేదంటే చట్టం అమలుపై సర్వోన్నత న్యాయస్థానం సీరియస్‌గా లేదనే భావనకు దారితీస్తున్నదని చట్టబద్ధపాలన అంటే అదృష్టవంతులైన కొందరిని కాపాడడంకాదు, ఎంతటివారైనా చట్టంముందు సమానులే. ఇక్కడ సానుభూతికి తావులేదు, పర్యవసనాలు ఎలాఉన్నా చట్టబద్ధపాలనను కాపాడాల్సిందేనని ధర్మాసనం తన తీర్పులో స్పష్టం చేసింది. రిమిషన్ సవాల్ చేస్తూ బిల్కిస్ బానో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేయడం సమంజసమేనంటూ ఇది రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు పిల్ చెల్లుబాటుపై సందేహం అక్కర్లేదు, దీనిపై ఇక ఎలాంటి సమాచారం అవసరం లేదని తేల్చి చెప్పింది. అంతేకాదు శిక్ష వేసేది జరిగిన దానికి ప్రతీకారం కాకూడదు. మళ్లీ అలాంటివి జరగకుండా చూడడం పరివర్తన తీసుకురావడం దాని ఉద్దేశ్యమని తీర్పులో పేర్కొంది'. విద్య, ఇతర కళల ద్వారా ఒకనేరగాడిలో మార్పు తీసుకువచ్చి ఉత్తమ పౌరుడిగా సమాజంలోకి వదిలిపెడితే అదిప్రభుత్వంపైన భారం తగ్గిస్తుంది. శిక్షాకాలం తగ్గింపునకు ఈ మౌలిక సూత్రం ప్రాతిపదికగా ఉండాలి. అంతేకానీ హీనమైన నేరాలు చేసినవారికి క్షమాభిక్ష ఎలాఇస్తారని ధర్మాసనం ప్రశ్నించింది. మొత్తంమీద ఈ కేసు ఎన్నోమలుపులు తిరుగుతూ ఎట్టకేలకున్యాయం గెలిచిందని ప్రజాస్వామ్య ప్రియులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు రాజకీయ అవసరాల కోసం ఇష్టానుసారంగా వ్యవహరించ కూడదని ఈ తీర్పు ఎందరో నేతలకు గుణపాఠం కావాలని వారి అభిలాషిస్తున్నారు.

ఇతరులు మనం చెప్పినట్లు చేయాలని ఆశించడమే మనం చేసే మొదటి తప్పు.



సిసిరో

ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# భిన్నత్వంలో ఏకత్వం కాదనకూడదు

**ప్రతి విషయంలోనూ, కేంద్ర ప్రభుత్వానికి పాలనాపరంగా కాకుండా పార్టీపరంగా సవాళ్లు విసరటంతో ప్రభుత్వ యంత్రాంగం వేరు, పార్టీ యంత్రాంగం వేరు అన్న తేడాను కావాలనే విస్మరిస్తున్నారు. పోనుపోను ఈ తీరు అదేమాదిరి ఉంటే ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదం అని గుర్తించాల్సిన అవసరం ఉంది. అయోధ్యలోని కొత్తగా కట్టిన శ్రీరాముని దేవాలయం దేశంలోని అందర్నీ కలిపేవిధంగా ప్రజలందరూ ప్రార్థించాలి. మనకున్న సెక్యూలర్ వ్యవస్థ అయోధ్య రామ య్యతోబాటు అన్ని మతాల దేవుళ్ల వుంటేనే భారతదేశపు ప్రత్యేకత ప్రజాస్వామ్య విలువలు కలకాలం నిలుస్తాయి. ఎన్నికలు వస్తాయి. పోతాయి. కానీ ప్రజలూ, ప్రభుత్వాలు ఉండక తప్పదు. భిన్నత్వంలో ఏకత్వం మన ట్రేడ్ మార్క్. భవిష్యత్తు బాగుండాలంటే దాన్ని వదులుకోకూడదు.**



రావులపాటి సీతారాంరావు

జాతీయ, రాష్ట్రాల తీరుతెన్నులు 2024సంవత్సరంలో ఏవిధంగా ఉండబోతున్నదో విశ్లేషించుకున్నప్పుడు దేశంలో అనిశ్చిత పరిస్థితులతోబాటు అంతర్జాతీయంగా కూడా విదేశీ వ్యవహారాలలో ఒడిదుడుకుల సూచనలు కనపడుతున్నాయి. చైనా ఆర్థిక ఎదుగుదలలో గత సంవత్సరాలతో పోల్చుకుంటే తగ్గుదల కనిపిస్తున్నది. అయినప్పటికి జనాభా ఆధిపత్యంతో ప్రపంచ నాయకత్వం సాధించాలనే అత్యాశ వదులుకోలేదు. భారతదేశం ఈ రెండింట్లోనూ ఒకవిధంగా పైచేయి సాధించే గట్టి ప్రయత్నంలో ఉందన్న సంగతి నిపుణులు అంగీకరిస్తున్నారు. అయితే మనదేశం విదేశీ వ్యవహారాల విషయాలలో క్రమపద్ధతిలో అవగాహనతో ఆచితూచి అడుగువేసినప్పుడే సత్ఫలితాలు ఉంటాయి. రష్యా, ఉక్రెయిన్ సమస్యతో రాజకీయంగా బల హీనపడిన సూచనలు కనిపించడంతో చైనాతో మెరుగైన సంబంధాల కోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నది. బైడెన్ వచ్చే ఎన్నికల్లో అమెరికాలో గెలవటం మీద స్పష్టమైన అవగాహన ఉక్రెయిన్‌తో రష్యా ఓడిపోతేనే వస్తుంది. కానీ అదిసాధ్యమా? రష్యా అన్నివిధాలా గెలిచేందుకు ప్రయత్నం చేయడంలో విపరీత చర్యలకు తలపడినా ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు. హమాస్ గిల్లికజ్జా పెట్టుకున్నట్లుగా ఇజ్రాయెల్‌తో ఈ సంవత్సరం అక్టోబర్‌లో తలపెట్టిన దాడి మిడిల్ ఈస్ట్ దేశాలను వేడెక్కించింది. 2024లో మరోసారి ఉధృతం అయినా ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు. వెస్ట్‌ఏసియా దేశాలలో ఈ పరిణామం ఏవిధంగా ఉండబోతుందో చెప్పడం కష్టం. ఈపరిణామాలు యు.యస్‌తోపాటు ఆసియా దేశాల శాంతిని దెబ్బ తీసే ఇబ్బందులు కల్పించవచ్చు. 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో విజయం తమదేనని కేంద్రంలోని ప్రస్తుత పాలకవర్గం ధీమాగాఉంది. దానికి కారణం 2023 చివర్న జరిగిన నాలుగురాష్ట్రాల ఎన్నికలలో మూడు రాష్ట్రాల విజయమే. అయితే దేశ ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు ఎన్నికల సమయంలోప్రజలలో కలిగించే అభిప్రాయాలు, ఎలాంటి ప్రభావం చూపిస్తాయో చెప్పడంకష్టం. చైనా, ఇండియా అమెరికావైపు మొగ్గు చూపుతున్న నమ్మకంతో ప్రస్తుత సంబంధాల మెరుగుదల విషయంలో ఆసక్తి కనపర్చటం లేదు. ఇండియా, చైనా బార్డర్స్‌లో ఇండియాను ఇబ్బంది పెట్టడానికి కయ్యానికికాలు దువ్వవచ్చు. ఈ నేపథ్యంలో విదేశాంగ విధానంలోని లోటు పాట్లను సవరించుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్నికల ముందు ఈ చికాకులు ఉండకూడదు. ఇక మనదేశ రాజకీయాల తీరుతెన్నులు పార్టీల భవిష్యత్తు మీద ఏవిధంగా 2024ఎన్నికలలో ఉండబోతాయో ఇప్పుడే చెప్పడంకష్టం. బిజెపి నాయకత్వంలో ఎన్డీయే ప్రస్తుతానికి 2024లో ఎన్నికల్లో కూడా విజయం దిశగా పయనించే అవకాశం కనపడుతున్నది. కానీ రాజకీయాల్లో ఎప్పుడు ఏది జరుగుతుందో ఊహించలేం. ఉత్తర భారతం బిజెపి హస్తం నుంచి మరో 'హస్తా'నికిపోయే అవకాశాలు చాలా తక్కువని రాజకీయ పండితులు ఘంటాపథంగా చెప్తున్నారు. కానీ, ఎలక్షన్ సర్వేలూ, రాజకీయ విశ్లేషణలు ఎప్పుడూ నిజంకావని చరిత్ర చెబుతున్నది. తెలంగాణా ఎన్నికలలో కాంగ్రెసులోని అందరూ కలిసి పనిచేసినట్లు ఇండియా కూటమిలోని అన్నిపార్టీలు ఏకతాటి మీదనడుస్తే ఓటర్లు మార్పును ఆహ్వానిస్తారేమో! రెండుసార్లు బిజెపిని గద్దెమీద నుంచి దించకుండా మోడీకి ఊహించనిరీతిలో అధినాయకత్వాన్నికట్టబెట్టారు. అంత ఏకచ్ఛత్రాధిపత్యంగా దేశాన్నిఅంతకుముందు ఇందిరా గాంధీ ఏలారు. అయితే మోడీఓటర్ల నాడితో ముడిపడి ఉన్న రాజకీయాల మీదనేదృష్టిపెట్టడంతో ఆ ప్రభుత్వంతలపెట్టిన గొప్ప సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్రాలలో రావల్సినంత పేరు వచ్చినట్లు ప్రజల్లో దాఖలాలు కనపడటంలేదు. పైగా దక్షిణ దేశంలోని రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు ఆధిపత్యం వహిస్తున్నాయి. తెలంగాణలో కర్ణాటకలో ఈ మధ్య జరిగిన ఎన్నికలలో విజయాన్ని సాధించడం కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర (కొంతమేరకు) రాష్ట్రాలలో బిజెపికి దృఢమైన పట్టు లేకపోవడంతో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బిజెపి ఆశించిన రీతిలో వస్తాయా? పైగా అధికార పక్షం, ప్రతిపక్షాలు ఈసారి ఆటోఇటో తేల్చుకునే రీతిలో ఎన్నికల బరిలోకి దిగటం అందరం చూస్తూనేఉన్నాం. కుల రాజకీయాల ప్రభావం రాబోయే ఎన్నికలలో బాగా ఉండే సూచనలు కనపడుతున్నాయి. పైకి ప్రశాంతంగా ఉన్నా లోలోన కులాల కుంపట్లు బాగా రగులుతున్న మాటవాస్తవం. సోషల్ మీడియా ప్రభావం గణనీయంగా ఉండబోతున్నది. 'భిన్నత్వంలో ఏకత్వం క్రమేపీ కనుమరుగవుతుందా! 'ఫెడరల్ స్ట్రక్చర్' బదులు 'యూనిటరీ' దిశగా ఉండే విధంగా పాలక ప్రభుత్వం అడుగులు వేస్తుందా? ప్రస్తుత ఎన్నికల ముందు ఆ ప్రతిపాదన వెనకడుగువేసినా ముమ్ముందు రాష్ట్రాల ప్రత్యేక ప్రతిపత్తికి గండ్లుపడే విధానాలను కేంద్రంలోని వారు ప్రోత్సహిస్తున్నారనే వాదం గట్టిపడితే రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీలు మరోవిధంగా ఎన్నికలలో వ్యవహరించబోతున్నాయా? ఈ ప్రశ్నలకు సమాధానాలు 2025 సంవత్సరంలో కొంచెంకొంచెం తెలిసే అవకాశాలు ఉండొచ్చు. పార్లమెంటులోని సెక్యూరిటీ లోపాన్ని కప్పిపుచ్చే ప్రయత్నాలు జరుగుతున్నా ప్రజాస్వామ్యవాదుల్లో సామాన్య ప్రజానీకంలో భద్రతా భయం అనుకోని రీతిలో కలిగింది. కారణాలు ఎంత బలమైనవైనా రాహుల్ గాంధీని, తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మధు మొయిత్రాని లోక్‌సభ నుంచి బహిష్కరించడం అధికార పక్షానికి చెడ్డపేరే తెచ్చింది. మెజార్టీ ఉంది. ఏమైనా చేస్తాం అనే రీతిలో పాలకపక్షం వ్యవహరించడం ఏమాత్రం ప్రజాస్వామ్యంలో సమర్థనీయం కాదు. దాదాపు అన్ని వ్యవహారాలలో ఆ రీతిలోనే బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్న చెడ్డపేరు మూటకట్టుకుంటున్నది. రాష్ట్రాలలో గవర్నర్ల వ్యవహారం కూడా పరిపాలనకు శోభాయమానంగా లేదు. 370 ఆర్టికల్ వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పు కూడా అనిశ్చిత పరిస్థితిని ఏర్పరిచింది. ఏవిధంగా ముందు ముందు ఈ సున్నిత వ్యవహారం పరిష్కరించబడుతుందో చూడాలి. అయితే ఈసమస్యకు సెక్యూలర్ వాదనలను సమర్థించే వారు ఎన్నికలలో వాడుకొనే అవకాశం ఉంది. నాణేనికి మరోవైపు రాష్ట్రాలలోని ప్రభుత్వాలు విపక్షపార్టీలకు సంబంధించినవైతే, కేంద్రంతో తగాదాపడటమే మార్గం అన్నట్లుగా వ్యవహరించడం శ్రుతిమించి రాగానపడుతున్నది. ప్రతి విషయంలోనూ, కేంద్ర ప్రభుత్వానికి పాలనాపరంగా కాకుండా పార్టీపరంగా సవాళ్లు విసరటంతో ప్రభుత్వ యంత్రాంగం వేరు, పార్టీ యంత్రాంగం వేరు అన్న తేడాను కావాలనే విస్మరిస్తున్నారు. పోనుపోను ఈ తీరు అదేమాదిరి ఉంటే ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదం అని గుర్తించాల్సిన అవసరం ఉంది. అయోధ్యలోని కొత్తగా కట్టిన శ్రీరాముని దేవాలయం దేశంలోని అందర్నీ కలిపేవిధంగా ప్రజలందరూ ప్రార్థించాలి. మనకున్న సెక్యూలర్ వ్యవస్థ అయోధ్య రామయ్యతోబాటు అన్ని మతాల దేవుళ్ల వుంటేనే భారతదేశపు ప్రత్యేకత ప్రజాస్వామ్య విలువలు కలకాలం నిలుస్తాయి. ఎన్నికలు వస్తాయి. పోతాయి. కానీ ప్రజలూ, ప్రభుత్వాలు ఉండక తప్పదు. భిన్నత్వంలో ఏకత్వం మన ట్రేడ్ మార్క్. భవిష్యత్తు బాగుండాలంటే దాన్ని వదులుకోకూడదు. •

# షర్మిల కాంగ్రెస్‌కు బలమా, భారమా?

రత్నకుమారి

వైయస్ షర్మిల చాలా ఆలస్యంగా ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. తన వైయస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనంచేసి పెద్ద గుదిబండను దించుకున్నారు. అలాగే వైయస్ షర్మిల భేషరతుగా కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని కూడా ఆహ్వానించాలి. ఆమె తన రాజకీయ భవిష్యత్తును కాంగ్రెస్‌పార్టీలో వెతుక్కుంది. అసలు వైయస్ షర్మిలకు రాజకీయపరమైన ఆశలు ఉన్నట్లు కానీ, ఆమె తెలంగాణలో వైయస్సార్ టిపిని ప్రారంభించబోతున్నట్లు కానీ లీకులువచ్చేవరకూ ఎవరుఊహించలేదు. ఆంధ్రప్రదేశ్‌లో తన సోదరుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ అధికారంలోకి రావడానికి షర్మిల ఎంతో కృషిచేశారు. వైసిపి ఒడిదుడుకులలో ఉన్నప్పుడు సోదరుడు జగన్ కారాగారంలో ఉన్నప్పుడుపార్టీని షర్మిల కాపాడారు. తీరా 2019లో ఎన్నికలలో గెలిచిన జగన్ అధికారంలోకి వచ్చాక ఎందుకోఏమో మరి పార్టీలో కానీ ప్రభుత్వంలో కానీ వైయస్ షర్మిలపాత్ర నామమాత్రంగా కూడా లేకుండాపోయింది. మీడియాలో పలు ఊహాగానాలు రావడం తప్పించి అన్నా చెల్లెళ్ల మధ్య ఏమి జరిగిందో వాస్తవం ఎవరికి తెలియదు. పార్టీలోకానీ ప్రభుత్వ పదవులలోకానీ షర్మిలకు ప్రాముఖ్యతను ఇస్తే కుటుంబ పాలన అంటూ ప్రత్యర్థులు ముద్రవేస్తారని జగన్ వెనుకడుగు వేశాడో, లేకపోతే వైసీపీలో మరో అధికార కేంద్రంగా తాను మారకూడదని షర్మిల భావించారో తెలియదు. కానీ ఆమె తెలంగాణ కోడలిగా తన హక్కును ప్రకటిస్తూ తన రాజకీయ అదృష్టాన్ని తెలంగాణలో పరీక్షించుకున్నారు. అయితే విఫలం చెందారు. వర్తమాన రాజకీయ పరిస్థితులను సమీక్షించుకొని కాంగ్రెస్ పార్టీని బెస్ట్‌ఆప్షన్‌గా ఎంచుకున్నారు. ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కలిసి బేషరతుగా కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలన్న తన తండ్రి దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి కలను సాకారం చేయడానికి తానుకృషి చేస్తానని వైఎస్ షర్మిల ప్రకటించారు. పనిలో పనిగా పార్టీ అధిష్టానం ఆదేశిస్తే అండమాన్‌లో కానీ ఆంధ్రప్రదేశ్‌లోకానీ పదవీ బాధ్యతను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియచేశారు. ఎలాగోలా షర్మిలతీరాన్ని చేరుకున్నారని స్థిమిత పడేలోపు ఆంధ్రప్రదేశ్‌లో రగడ ప్రారంభమైంది. కాంగ్రెస్ నాయకురాలుగా షర్మిల రంగప్రవేశం ఎపిలో అధికార వైసిపి ఓటుబ్యాంకును కొల్లగొట్టి జగన్‌ను ఓడిస్తుందని ఒక వర్గం, ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడంవల్ల జగన్‌కులాభం కలుగుతుందని మరొకవర్గం వాదులాట ప్రారంభించారు. నిజమేవైఎస్ షర్మిల ఎపికాంగ్రెస్ బాధ్యతలను తీసుకుంటే జీవచ్ఛవంలా మారిన కాంగ్రెస్లో కొంత కదలిక వస్తుందన్న మాట వాస్తవమే. ఎందుకంటే అధికార వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో ఉన్న మెజారిటీ నాయకులు, అసంతృప్తవాదులు వైసీపీని వీడి వైయస్ షర్మిలఉన్న కాంగ్రెస్‌పార్టీలోకి వచ్చేఅవకాశం ఉంది. కాబట్టి ఆ మేరకు ఎపి కాంగ్రెస్‌కు జవసత్వాలు సమకూరుతాయన్న విశ్లేషణ ఒకటిప్రచారంలోఉంది. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్‌లో వైయస్ షర్మిల రాజకీయ వారసత్వ నేపథ్యం ఘనమైనది కాబట్టి వైయస్ కుమార్తె కాంగ్రెస్ తరపున ప్రచారం నిర్వహిస్తేకొంతమేర కాంగ్రెస్ ఓటుశాతం పెరిగే అవకాశం ఉంది. ఇంతకుమించి షర్మిల వల్ల కాంగ్రెస్ అదనంగా ఒనగూడే లాభం మరి ఏమీ లేదు. ఆమెసోదరుడు జగన్ మోహన్ రెడ్డి ప్రజలలో వైఎస్ బ్రాండ్‌కు ఉన్న విలువను పసిగట్టి విజయవంతమైన ప్రణాళికలను వేసుకొని సొంతంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి కఠోరంగా వైయస్ బ్రాండ్‌ను గరిష్ఠంగా ఉపయోగించుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాగలిగాడు. అదిగాక తమ అభీష్టాన్ని గౌరవించకుండా తమ విన్నపాలను పూచిక పుల్ల మాదిరిగా తీసివేసిన కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణను ఏర్పాటు చేసిన గాయం సీమాంధ్ర ప్రజలలో ఇంకా మాసిపోలేదు. అన్నగారు ఎన్టీరామారావు కానీ వైయస్ రాజశేఖర్‌రెడ్డి కానీ జీవించి ఉంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి ఉండేది కాదని ఇప్పటికీ మెజారిటీ సీమాంధ్ర ప్రజలలో నమ్మకం గూడుకట్టుకొని ఉంది. ఇటువంటి వైయస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె తాము తృణీకరించిన ఎపికాంగ్రెస్‌కు ప్రాణప్రతిష్ట చేయబోయేప్రయత్నాన్ని సీమాంధ్ర ప్రజలు ఆదరిస్తారా? ఈ విషయంలో వైఎస్ షర్మిల విజయవంతం అవుతారా? అనేది భవిష్యత్తులో తేలగలిగే అంశాలు. కాకపోతే నిష్ఠూరమే అయినా నిజంఒకటి చెప్పాలి. వైఎస్ కుమార్తె అన్నబ్రాండ్ తప్పించి షర్మిలలో ప్రత్యేకతలుఏమీలేవు. ఆమె ఇంతవరకు తన నాయకత్వ లక్షణాలను ప్రజలలో రుజువు చేసుకోలేదు. మరైతే తెలంగాణాలో పార్టీని స్థాపించి ప్రజాఉద్యమాలు చేశారుకదా అన్నసందేహం రావచ్చు. అవన్నీ ఎవరు పట్టించుకోని తనకు తానుగాలిలో సృష్టించుకుని చేసిన గాలి ఉద్యమాలు. పరిశీలనగా చూస్తే ఎపి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల వారసులు ఎవరుఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోలేరు. వైఎస్ షర్మిల కాంగ్రెస్లోకి రంగప్రవేశం చేయడం కాంగ్రెస్ పార్టీకి శుభసూచికమేనా, ఏమో భవిష్యత్తులో తేలుతుంది. •



# ప్రజావాక్కు

## బెదరని దక్షిణ కొరియా

**దక్షిణ కొరియాకు** ఎక్కడలేనిబలం వచ్చినట్లుఉంది. ఉత్తర కొరియాకు దీటుగా ప్రవర్తిస్తోంది. అమెరికాతో కలిసి సైనిక విన్యాసాలుచేయడం, ఉత్తరకొరియా భూభాగంలోకి చొచ్చుకెళ్లడం చేస్తోంది. ఉత్తర కొరియా స్పందిస్తే ఏ మాత్రం వెరవకుండా సమాధానంఇస్తోంది. అమెరికాతో సంయుక్తంగా ఇటీవలే సైనిక విన్యాసాలు చేసింది. దాంతో ఉత్తర కొరియా, దక్షిణ కొరియాపై దాడికి సింసిద్ధంగా లేనట్లు కనిపిస్తోంది. ఎందుకంటే రష్యా సహకారం ఉన్నా, అది ఉక్రెయిన్‌తో తలమునకలుగా ఉంది. పైగా రష్యాలో అతి త్వరలోఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈనేపథ్యంలో ఉత్తర కొరియా వెనుకంజ వేస్తోంది. చైనాతోసహకారం ఉన్నా అది రష్యాపైనే ఎక్కువ నమ్మకంపెట్టుకుంది. ఎందుకంటే రష్యా, అమెరికాల మధ్య అంతసహకారం లేదు. మాటలతో ఇచ్చి పుచ్చుకున్నా అదికొంతవరకే. ఉక్రెయిన్‌కు సహకారం అందించడం రష్యాకు ఏమాత్రం గిట్టడం లేదు. అమెరికా, సహాయ, సహకారాలు లేకుంటే రష్యా ఎప్పుడో ఉక్రెయిన్‌పై విజయం సాధించేది. అమెరికా అండ, దండలతోనే ఉక్రెయిన్ పరాక్రమిస్తోంది.

-కనుమ ఎల్లారెడ్డి, టెక్సస్ స్టేట్, అమెరికా

## పథకం శీతకన్ను

ప్రపంచంలోనే అతిపెద్దఉపాధి కార్యక్రమంపైన ప్రభుత్వం పైన శీతకన్ను వేస్తున్నది. ఉపాధికి ఆధార్ సీడింగ్ కట్ ఆఫ్ డేట్‌తో కొన్ని కోట్ల మందిని ఉపాధికి దూరం చేస్తుంది. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యంకాదు. కరోనా సమయంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోకుండా కాపాడింది. మరి ఇప్పుడు కట్‌ఆఫ్ డేట్‌తో కూలీలకు కఠిన పరీక్ష పెడుతున్నది. ప్రభుత్వం వెంటనే ఆధార్‌సీడింగ్‌కి సంబంధించిన కట్‌ఆఫ్ డేట్‌ని పెంచాలి.

-భారత అవినాష్, జనగామ

## సుప్రీం తీర్పు గుణపాఠం

బిల్కిస్ బానో అత్యాచారం కేసులో నిందితులకు క్షమాభిక్ష పెట్టి ముందస్తుగా విడుదల చేస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దుపరుస్తూ దేశ సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు స్వాగతించదగినది. నిందితులను 2022లో ముందస్తు గా విడుదల చేయడంతో బాధితురాలు సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ప్రాణాలకే ప్రమాదం

**ప్రస్తుతకాలంలో** సామాజిక మాధ్యమాల వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకు రెట్టింపు నష్టాలు కూడా ఉన్నాయి. ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వైద్యుడి దగ్గరికి వెళ్లి సంప్రదించకుండా సొంతంగా యూట్యూబ్, గూగుల్ వంటి సోషల్‌మీడియాలో వెతికి వచ్చిన రోగానికి సంబంధించిన మందులను మెడికల్ దుకాణాల్లో తెచ్చుకొని వేసుకుంటున్నారు. అలాగే యాంటిబయటిక్స్ వినియోగం పరిమితికి మించి పెరుగుతూ వస్తోంది. వీటివల్ల తాత్కాలిక ఉపశమనం లభించినా దీర్ఘకాలికంగా నష్టాలే ఎక్కువగా ఉన్నాయి. అలాగే వీటి వినియోగం వల్ల శరీరంలో యాంటిబయాటిక్స్ నిరోధకత పెరిగి మందులకు లొంగని బ్యాక్టీరియా ఏర్పడి చివరకు ప్రాణాలు కోల్పోవల్సి వస్తోంది. కావునా ఏదైనా ఆరోగ్యసమస్యలు వచ్చినప్పుడు సొంత వైద్యం మానుకుని డాక్టర్ దగ్గరికి వెళ్లి వారు సూచించిన మందులు తీసుకొని వాడుకోవాలి. లేకపోతే ఆరోగ్యం విషమించి ప్రాణాలు పోయే ప్రమాదముంది.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## కోట్ల మంది ఉపాధికి శరాఘాతం

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆధార్ సీడింగ్ కట్ ఆఫ్ డేట్ జనవరి 1తో ముగియడంతో కొన్ని కోట్ల మంది ఉపాధి హామీ కార్మికులు ఉపాధికి దూరం అయ్యే అవకాశం ఉన్నది. దేశంలో నిరుద్యోగం ఏటికేడు పెరుగుతున్న ఆలోచనా విధానం ఏమిటో అర్థం కావడం లేదు. నిజంగా ఈ ప్రభుత్వానికి రోజ్గార్ కల్పించాలి అనుకుంటే ఈ కఠినమైన నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలి. అలాగే ఆధార్ సీడింగ్ డేట్‌ను కూడా పెంచాలి.

–భారత అవినాష్, జనగామ

## అల్లరి మూకలను శిక్షించాలి

**ఊరి పెద్దలు** తప్పు చేసే పిల్లలను దండించే రోజులు రావాలి. అప్పట్లో పెద్ద తప్పులుచేస్తే ఊరినుండి బయటకు పంపించేవారు. ఆ రోజులు మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. అలాంటి రోజులే గొప్ప రోజులు. నేడు తప్పు చేసే పిల్లలను మందలించే పెద్దలు కరవైనారు. అందుకనే పిల్లలు అల్లరి రౌడీలుగా తయారవుతున్నారు. ప్రతిఒక్కరు గమనిస్తున్నారు. అల్లరి పిల్లలు మోటార్ బైక్ దొంగతనాలు చేయడం, పెట్రోలు దొంగతనాలు చేయడం, దారిలో ఆడవారి మెడలో చైన్ లాగి ఇబ్బందికి గురి చేయడం, దారిలో పోతున్న చదువుకునే ఆడపిల్లలను ఎగతాళి చేయడం అత్యధికంగా దారుణంగా ఉంది.

-కొండమూరి సుబ్బరాయుడు, సాయిపేట, కడప

# మనదేశ ఆర్థిక వృద్ధి సంపన్నులకేనా?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

మనదేశంలో పెరుగుతున్న స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) 'ఆర్థికవృద్ధి' ప్రజా శ్రేయస్సును పెంపొందించగలుగుతున్నదా? జిడిపిపరంగా నేడు అయిదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మనది. జపాన్, చైనా, జర్మనీ, యుకె, ఇండియా, యుఎస్, ఫ్రాన్స్, కెనడా, ఇటలీ, బ్రెజిల్ మొదలైనవి టాప్ టెన్ ధనిక దేశాలుగా ఉన్నాయి. ఈధనిక దేశాలు సామాజిక ప్రగతి ప్రజల సంతోషం పరంగా టాప్ టెన్ దేశాలుగా లేవు. సంతోష సూచిక రీత్యా (హ్యాపీనెస్ ఇండెక్స్) ఫిన్లాండ్, డెన్మార్క్, ఐస్లాండ్, ఇజ్రాయిల్, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, స్విట్జర్లాండ్, లగ్జంబర్గ్, న్యూజిలాండ్ మొదలైనవి టాప్‌టెన్ దేశాలుగా ఉన్నాయి. ఇవి టాప్‌టెన్ ధనిక దేశాలు మాత్రం కావు. భారత ప్రపంచ దేశాలలో జిడిపి పరంగా ఐదవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఉన్నప్పటికీ సామాజిక ప్రగతిలో, హ్యాపినెస్ ఇండెక్స్‌లో మన దేశం అత్యల్పంగా ఉంది. హ్యాపినెస్ ఇండెక్స్ అనేది కేవలం స్థూలజాతీయోత్పత్తితోనే కాకుండా తలసరి ఆదాయం, ప్రజల వినియోగస్థాయి, జీవన ప్రమాణం, ఆయుర్దాయం, సామాజిక భద్రత, స్వేచ్ఛ జీవన విధానం, అవినీతిస్థాయి, స్త్రీలసాధికారిక మొదలైన అంశాలపరంగా ప్రజల సంతోషాన్ని అంచనా వేయాలి. మన ఆర్థికవ్యవస్థ ఐదవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అయినప్పటికీ సంతోష సూచిక ప్రకారం 137 దేశాలలో 126వదిగా ఉన్నది. ఆయుర్దాయం పరంగా 117వ దేశంగా ఉన్నది. మానవ వనరుల అభివృద్ధి రీత్యా మనదేశం 191 దేశాలలో 132వదిగా ఉన్నది. 180దేశాలలో భారత్ అవినీతి రీత్యా 85వ స్థానంలో ఉన్నది. ఇంకెందుకు ఈ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ? పది సంవత్సరాల క్రితం ప్రపంచ దేశాలలో పదవ స్థానంలో ఉన్న భారత్‌ఇప్పుడు ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిందట. ఇక ఐదు సంవత్సరాలలో జిడిపిపరంగా మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థఅవుతుందట. చందమామను చూపించి తల్లులు తమ పిల్లలకు ఆహారాన్ని తినిపించినట్లుగానైనా ఉన్నదా? ఎందుకంటే ఇవాలా భారత్ ఆకలి రాజ్యంగా ఉన్నది. ఉచితంగా బియ్యాలు ఇస్తున్నాం, దేశంలో 70 శాతంపైగా ప్రజలు సరైన ఆహారం తీసుకోవడం లేదు. ఈఆహారం లేని ప్రజలు ఎలా దేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మార్చగలరు. ఆకలితో అలమటిస్తున్నవారి పరంగా కూడా మనదేశం అత్యంత వెనుకబడి ఉంది. ఆహారధాన్యాలు ఉత్పత్తిలో గణనీయంగా ఏడు మిలియన్ టన్నుల నుంచి 330మిలియన్ టన్నులకుఉత్పత్తులు పెరిగినప్పటికీ ప్రజాపంపిణీ ద్వారా ఆహార ధాన్యాల సరఫరా ప్రపంచంలో ఎక్కువగా మనదేశంలో ఉన్నప్పటికీ పోషక ఆహారలోపంతో ఎక్కువగా ప్రజలు ఉన్నదేశంమనది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2022 ప్రకారం 191 దేశాలలో 127వ దేశం మనది. స్టేట్‌ఆఫ్ ఫుడ్ సెక్యూరిటీఅండ్ న్యూట్రిషన్ ఇన్ ఇది వరల్డ్‌రిపోర్టు 2022 ప్రకారం ఆకలి నిలయంగా మనదేశం 224.3మిలియన్ ప్రజలు పోషక ఆహార



లోపంతో అల్లాడుతున్నాయి. 50 శాతం స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారు. 74 శాతం ప్రజలు మనదేశంలో ఆరోగ్యవంతమైన పోషక ఆహారం తీసుకోవడం లేదని ఇటీవల ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ నివేదిక తెలియచేసింది. మన వాళ్లు మాత్రం భారత్ మెరిసిపోతుందని పేదరికం గణనీయంగా తగ్గిపోతున్నదని చెప్పుకుంటున్నారు. 33శాతం పిల్లలకుఎదుగుదలలేక పోషకఆహార లోపం వలన గడస బారిపోతున్నారు. వారి భవిష్యత్తు రాబోయే 30 సంవత్సరాలలో ఈ దేశంలో ఎలా ఉంటుంది? మహిళలు 50శాతం పాండురోగంతో రక్తహీనతతో మధ్యవయసు వారు మనదేశంలో ఉన్నారు. కింది భాగంలో ఉన్న 50 శాతం జనాభాకు మన జాతి సంపదలో కేవలం మూడుశాతం మాత్రమే దక్కుతున్నది. ఇటీవల ఐక్యరాజ్యసమితి వారు 16 శాతం జనాభా మనదేశంలో దారిద్ర్యరేఖకు దిగువ ఉన్నదని గుర్తించడం జరిగింది. ఈ దారిద్ర్యరేఖను వారి ఆదాయ స్థాయిని బట్టి నెలసరి 1089 రూపాయలు, పట్టణ ప్రాంతాల్లోనైతే నెలసరి 1286 రూపాయలుగాను నిర్ధారించారు. ఈ మేరకు కూడా వినియోగం చేయలేని వారిని పేదలని నిర్ణయించడం జరిగింది. స్థూల జాతీయోత్పత్తిలో సగభాగం వృత్తుల వారు. ఏ మాత్రం వాటా లేనివారిగా ఉన్నారు. మనదేశ జనాభాలో 28సంవత్సరాలలోపు ఉన్న యువత 50 శాతంగా ఉన్నది. స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా నివేదిక 2023 ప్రకారం పట్టభద్రులు 25సంవత్సరాలలోపు వారిలో 42.3శాతంయువత ఉన్నదని తెలియచేసినారు. 20–24 సంవత్సరాల వయసు వారిలో 63 శాతం నిరుద్యోగులు ఉన్నారనీ సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ తెలియచేస్తున్నది. 2022లో ప్రభుత్వ విభాగాలలో 9లక్షల 64వేల359 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయలేదని పార్లమెంట్లో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పడం ఉద్యోగకల్పన ఈదేశంలో ఏ విధంగా ఉన్నదో తెలుస్తున్నది. యేటా రెండు కోట్లఉద్యోగ కల్పన జరుగుతున్నదనే మాట జుమ్లాగా మిగిలిపోయింది. అందుకే యువత నేడు విదేశీబాట పట్టినారు. మనరైతులేమో పేరుకు అన్నదాతలు అయితే వారికి ఆత్మహత్యలు తప్పడం లేదు. 2020లో 10600, 2021లో 10881, 2022లో 11290 రైతులఆత్మహత్యలు జరిగినాయి. గోదాముల నిండా ఆహారధాన్యాలు నింపిన ఈ రైతులు ఆత్మహత్యలు చేసుకోవడమేమిటి? ఈవిధంగా వివిధ వర్గాలు ఆదాయాలు లేని వారిగా దేశంలో మిగిలారు. జిడిపి రీత్యా దేశ ఆర్థికవ్యవస్థ సైజు పెద్దదోచిన్నదో చెప్పడం ఏ రీత్యానో సాహేతుకం కాదు. జిడిపి స్వరూపం ఎలా ఉన్నది అనేది ముఖ్యం. అంటే ఉద్యోగ కల్పన జిడిపి పెరుగుదలతోపాటు జరుగుతున్నదా అందరికీ అందుబాటులో తిండి, బట్ట, నివాసం లభిస్తున్నదా? మనదేశ జిడిపిలో ఆరోగ్యం పైన ప్రభుత్వం చేస్తున్న ఖర్చు2.1శాతం మాత్రమే. విద్యపైన చేస్తున్న ఖర్చు 2.9శాతం మాత్రమే. ఫలితంగా పెరిగిన జిడిపి పేదలకు అందడం లేదు. ధనికులపరమవుతున్నది. అందువలన నప్రజలు ఉచితాలవైపు పడిగాపులు కాయాల్సిందేకదా? జిడిపి పెరుగుదలతోపాటు ప్రజల ఆదాయాలుపెరిగి వారిజీవన ప్రమాణాలు పెరుగుతున్నాయా? విద్య, వైద్యంప్రజలకు అందుబాటులో ఉన్నాయా? అనేది ముఖ్యం. అప్పుడే ఇవి అన్ని అందుబాటులోఉంటే దేశంలో ఆర్థికాభివృద్ధితో పాటు జిడిపి పెరుగుదలతోపాటు సామాజిక ప్రగతి కూడా జరుగుతుంది. ప్రపంచ దేశాలన్నీ వసుధైక కుటుంబంగా ఉండాలి. •

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఫ్రాన్స్ నాలుగోప్రధానిగా గ్యాబ్రియేల్ అట్టల్



**పారిస్, జనవరి 9:** ఫ్రెంచ్‌లీడర్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తొలిసారిగా ఒక గే కేటగిరికి చెందిన నాయకుడు, పిన్నవయసులోని వ్యక్తికి ప్రధాని అభ్యర్థిగా ఎంపికచేసారు. గాబ్రియేల్ అట్టల్‌ను ప్రధానిగా మాక్రాన్ ఎంపికచేసారు. ప్రస్తుతం ప్రధానిగా ఉన్న 62 ఏళ్ల ఎలీసాబెత్ బోర్న్ రాజీనామా అనంతరం మాక్రాన్ ఈ చర్యలు చేపట్టారు. యూరోపియన్ పార్లమెంటుఎన్నికలు, ఒలింపిక్ క్రీడలు జరుగుతున్న క్రమంలో మాక్రాన్ ప్రక్షాళన ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈవారంలోనే భారీ ఎత్తున మంత్రివర్గ ప్రక్షాళన కూడా ఉంటుందని తెలుస్తోంది. మాక్రాన్ తన మిగిలి ఉన్న మూడేళ్ల అధ్యక్షపదవిలో ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉండేందుకే ఆయన ఈ ప్రక్షాలన చేపట్టినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే గాబ్రియేల్ అట్టల్‌ను ప్రధానిగా నియమించారని ఆయనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కూడా ఆదేశాలు జారీచేసినట్లు అధ్యక్ష కార్యాలయం ప్రకటన జారీచేసింది. ప్రధాని కార్యాయంలోపాటు ప్రధాని ఆధ్వర్యంలో ఒక భారీ మార్పులు తీసుకురావాలని అట్టల్ భావిస్తున్నట్లు చెపుతున్నారు. వాస్తవానికి అట్టల్ ప్రభుత్వంలో అత్యంత పలుకుబడి, పరపతి ఉన్న నాయకుడిగా పేరుంది. అయితే అంతర్గత వ్యవహారాల మంత్రి గెరాల్ డార్మెనిన్, ఆర్థిక మంత్రి బ్రూనో లీమైరేలు ఈ నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 2022లో రెండోసారి ఎన్నికయినప్పటి నుంచి మాక్రాన్‌కు ముళ్లబాటలే ఎదురయ్యాయి. ఫ్రాన్స్‌లో ఆయన్నపై నిరసన లు ఎక్కువయ్యాయి. అంతగా ప్రచారంలేని పింఛన్ సంస్కరణలపై తీవ్రస్థాయిలో దుమారం రేగింది. అలాగే ఇమ్మిగ్రేషన్ చట్టాలపైనా తీవ్ర నిరసన ఎదురయింది. మాక్రాన్ 2027 అధ్యక్ష ఎన్నికల్లో మళ్లీ పగ్గాలుచేపట్టే అవకాశం లేదని, ఆయన ప్రత్యర్థి లీపెన్ అధ్యక్షుడయ్యేందుకు మార్గం ఏర్పడుతుందని రాజకీయ పరిశీలకులు చెపుతున్నారు. ఇక కన్సర్వేటివ్ డైలీ పత్రిక లీఫిగారో తన కథనంలో ఎలీసాబెత్ బోర్న్ ప్రస్తుతం అనిశ్చితి స్థితిలో రాజకీయాలను వదిలివెళ్లిపోయారని ప్రస్తావించింది. ఫ్రెంచ్ వనయవస్థలో అధ్యక్షుడు విధివిధానాలునిర్ణయిస్తే ప్రధానమంత్రి రోజువారి ప్రభుత్వ నిర్వహణలో కీలకంగా వ్యవహరిస్తారు. అయితే పాలనాయంత్రాంగం చిక్కుల్లోపడితే మాత్రం మళ్లీ అధ్యక్ష జోక్యం అనివార్యం అవుతుంది. వచ్చే జూన్‌లో యూరోపియన్ పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. మాక్రాన్‌కు పాలనపై పట్టు రుజువుచేసేందుకు ఈ ఎన్నికలు మరింత కీలకం అవుతాయి. ఇపుడు ఫ్రాన్స్‌లో వచ్చిన కొత్తప్రధాని నాలుగో ప్రధాని అవు తారు. 2017 సంవత్సరంనుంచి అధ్యక్షభవనం ఎలిసీనుంచే మాక్రాన్ మొత్తం అధికారాలు తన గుప్పిట్లో ఉంచుకున్నారన్న విమర్శల నేపథ్యంలో తరచూ ప్రధానులు మారుతూ వస్తున్న సంగతి తెలిసిందే.

# వైబ్రెంట్ గుజరాత్ సదస్సుకు 20 దేశాలప్రతినిధులు

## నేడు గాంధీనగర్‌లో ప్రధాని మోడీ ప్రారంభం



**గాంధీనగర్(గుజరాత్),జనవరి 9:** గుజరాత్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇన్వెస్టర్ల సదస్సు వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ ట్రేడ్‌షోకు భారీ ఏర్పాట్లుచేసింది. మొత్తం 20 దేశాలనుంచి ప్రతినిదులు, పారిశ్రామికవేత్తలు, ఇన్వెస్టర్లు వస్తున్నట్లు ప్రకటించింది. ఆస్ట్రేలియా, దక్షిణకొరియా, సింగపూర్, యుఎఇ, యుకె, జర్మనీ, నార్వే, రష్యా, జపాన్ దేశాలనుంచి పారిశ్రామిక బృందాలు వస్తున్నాయి. అంతేకాకుండా సుమారు వందకుపైగా దేశాల ప్రతినిధులు విజిటింగ్ డెలిగేషన్‌గా వస్తున్నారు. మరో 33 మంది భాగస్వాములుగా హాజరవుతున్నారు. ఈ ట్రేడ్‌షోలో సుమారు 1000మందికి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొంటున్నట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది. వివిధ ఉత్పత్తులు, సేవలు విభిన్నరంగాల నుంచి పరిచయం అవుతున్నాయి. వీటిలో ఆగ్రో, ఆహారశుద్ధి, ఆటోమొబైల్స్, ఆటో విడిభాగాలు,సిరామిక్స్, కెమికల్స్, పెట్రో కెమికల్స్, జెమ్స్, జ్యూలరీ, ఫార్మా, ఓడరేవులు, మెరైన ఉత్పత్తులు వంటివి ఉన్నాయి. కీలక పరిశ్రమలు అయిన వస్త్రపరిశ్రమ, రెడీమేడ్ గార్మెంట్స్, విదునయత్ వాహనాలు, గ్రీన్ హైడ్రోజెన్; ఎయిర్‌క్రాఫ్ట్, అనుబంధ రంగాలు, పునరుత్పతినత విదునయత్; సెమికండక్టర్స్, ఇఎస్‌డిఎం, ఫిన్‌టెక్, సైబర్‌సెక్యూరిటీ, కృత్రిమ మేధ వంటి కీలక అంశాలు, విభాగాలు చోటు చేసుకుంటున్నాయి. అలాగే ట్రేడ్‌షోలో ఈ మొబిలిటీ పెవిలియన్‌కూడా ఏర్పాటుచేసారు. ఈ పెవిలియన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, సుస్థిర రవాణా వ్యవస్థ, ఛార్జింగ్ మౌలికవనరులు వంటి వాటిని ఏర్పాటుచేస్తారు. కాగా ప్రధాని నరేంద్రమోడీ వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సదస్సును గాంధీనగర్‌లోని మహత్మా మందిర్‌లో ప్రారంభిస్తారు. ప్రతి రెండేళ్లకోసారి ఈ సదస్సులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

కొత్తగా నిర్వహించే సదస్సు పదో సదస్సుగా చెపుతున్నారు. గేట్‌వేటు ది ఫ్యూచర్ సందేశంతో 20 ఏళ్ల వైబ్రంట్ గుజరాత్ విజయాలకు ప్రతీకగా ఈ సదస్సు ఉంటుందని భూపేంద్రపటేల్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.



## వక్ఫ్ ఆస్తుల లీజులో మాజీ చైర్మన్‌పై ఇడి ఛార్జిషీట్

**న్యూఢిల్లీ, జనవరి 9:** ఢిల్లీ వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా ఉన్న కాలంలో అవకతవకలు జరిగాయని, మనీలాండరింగ్ జరిగిందంటూ ఈడీ అధికారులు ఆప్ ఎమ్మెల్యే అమానతుల్లాఖాన్‌పై నమోదు చేసిన కేసులో ఛార్జిషీటు దాఖలుచేసారు. మొత్తం ఐదు సంస్థలను ప్రాసిక్యూషన్ తన ఛార్జిషీటులో పేరొనకన్నది. ఖాన్ జీషన్ హైదర్, దౌద్ నసీర్, జావేద్ ఇమామ్ సిద్ధిఖీ వీరందరిని కేంద్ర ఏజెన్సీ 2023 నవంబరులోనే అరెస్టులు చేసింది. 49 ఏళ్ల ఎమ్మెల్యే ఖాన్ ఢిల్లీలోని ఓఖ్లా నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారు. అయితే ఈడీ అధికారులు ఖాన్‌ను నిందితునిగా మాత్రం ఛార్జిషీటులో పేర్కొనలేదు. అయితే చైర్మన్‌గా ఈ స్థిరాస్తులను తన సహచరులపేరిట కొనుగోలు చేసారని, అలాగే ఢిల్లీ వక్ఫ్‌బోర్డులో అక్రమ నియామకాలనుచేసారని, తద్వారా భారీ సొమ్ములు కూడబెట్టి ఆ సొమ్ముతో తన సన్నిహితులపేర్లతో స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు తెలిపారు.ఈడీ ఇందుకు సంబంధించి ఒక ప్రకటన కూడా జారీచేసింది. ఢిల్లీ వక్ఫ్‌బోర్డులో ఉద్యోగనియామకాల్లో భారీ సొమ్ములు గుంజారని, వక్ఫ్‌బోర్డు ఆస్తులను అక్రమ పద్ధతుల్లో లీజుకిచ్చి నష్టం కలిగించారని ఆరోపించింది. 2018 నుంచి 2022 వరకూ అమానతుల్లా ఖాన్ చైర్మన్‌గా ఉన్నకాలంలోనే ఈ అవకతవకలు అవినీతి చోటుచేసుకున్నదని ఆరోపించింది. సిబిఐ ఎఫ్ఐఆర్, ఢిల్లీపోలీసుల ఫిర్యాదులు అధారంగా మనీలాండరింగ్‌కేసు నమోదుచేసారు. ఈకేసులో ఖాన్ మనీలాండరింగ్‌చేసారని ఆరోపించారు. ఆప్‌జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇదే విషయమై స్పందిస్తూ తమ పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి రాజకీయంగా నిస్తేజ పరిచేందుకే ఎన్డీయే ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు.

# లాలూ కుటుంబసభ్యులపై ఇడి తొలి చార్జిషీటు

## భూమికి ఉద్యోగం కేసు



**న్యూఢిల్లీ, జనవరి 9:** భూమికి ఉద్యోగం కుంభకోణంతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ కేసులో ఇడి తొలి చార్జిషీటును దాఖలు చేసింది. లాలూ కుటుంబ సభ్యులు ముగ్గురితోపాటు మరో ఇద్దరు వ్యక్తులు, రెండు సంస్థల పేర్లను ఇందులో చేర్చింది. లాలూ సతీమణి, బీహార్ మాజీ సీఎం రబ్రీదేవి, కుమార్తెలు ఎంపీ మీసాభారతి, హేమ యాదవ్, లాలూ కుటుంబ సన్నిహితుడు అమిత్ కత్యాల్, రైల్వే ఉద్యోగి, లబ్దిదారుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న హృదయానందర్ చౌదరిలతోపాటు ఏ కోర్టులో ఇడి చార్జిషీటును సమర్పించింది. నిందితులను ప్రాసిక్యూట్ చేయాలని కోర్టును అభ్యర్థించింది. ఈ వ్యవహారంలో ఇంతకు ముందు అటాచ్ చేసిన ఆస్తులను జప్తు చేయాలని కోరింది.జనవరి 16న ఈ కేసు విచారణకు రానున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్ కేసులో ఇడీ అధికారులు గత ఏడాది నవంబర్‌లో కత్యాల్‌ను అరెస్టు చేశారు. వాదనలు రికార్డు చేసేందుకు హాజరు కావల్సిందిగా లాలూకు సమన్లు పంపినా.. ఇంకా విచారించలేదు. ఆయన కుమారుడు,బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ ఒకసారి హాజరయ్యారు. మరోసారి విచారణకు రావాల్సిందిగా ఇటీవల నోటీసులు వచ్చాయి. 2004 నుంచి 2009 మధ్య లాలూ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో భారతీయ రైల్వే గ్రూప్‌లో గ్రూప్-డి ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు జరిగినట్లు సీబీఐ అభియోగాలు నమోదు చేసింది. ఇదే వ్యవహారంపై నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఇడీ.. గతేడాది మార్చిలో ఢిల్లీ బీహార్, ముంబయిలో మొత్తం 25 కోట్ల సోదాలు చేపట్టింది. తేజస్వీ నివాసం తోపాటు లాలూ కుమార్తెలు,బంధువుల తనిఖీలు జరిపింది.రూ.6కోట్లకు పైగా ఆస్తులను ఆటాచ్ చేసింది.



## మహిళను విడియో తీస్తున్న వ్యక్తికి దేహాశుద్ధి

**హుబ్బలి, జనవరి 9:** పొరుగుననే నివసిస్తున్న ఒక మహిళ స్నానం చేస్తున్న దృశ్యానిక దొంగచాటుగా విడియో రికార్డుచేస్తున్న వ్యక్తికి ఇరుగుపొరుగు వాసులు దేహశుద్ధిచేసి వీధిలో స్తంభానికి కట్టివేసారు. కర్ణాటకలోని హుబ్బలి జిల్లాలో జరిగిన ఈ సంఘటనపై కాలనీ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. లాడ్ సాహబ్ పేరున్న ఈ వ్యక్తి పొరుగుననే పనులుచేసుకుంటున్నాడు. మహిళ స్నానంచేస్తుండటాన్ని గుర్తించిన వెంటనే దొంగ చాటుగా ఒక పక్కనుంచి విడియోరికార్డింగ్ చేయడాన్ని ఆ మహిళ గుర్తించి పెద్దగా కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వాళ్లు అక్కడకు చేరుకుని ఉదయం ఏడు గంటలప్రాంతంలో గోకుల్‌రోడ్ ఏరియాలో ఈ సంఘటన జరిగింది. స్థానికులు ఈసంఘటనలో ఆయువకుడిని ఈడ్చుకొచ్చి విద్యుత్ స్తంభానికి కట్టేసి చితకబాదారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఆయువకుడిని అదుపులోనికి తీసుకుని వైద్యపరీక్షలకు పంపించారు. తదుపరి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# మోడీకి మద్దతుగా శరద్‌పవార్.. ప్రధానిని ఏమైనా అంటే ఊరుకోం



**కవరెట్టీ,జనవరి 9:** లక్షద్వీప్ విషయంలో మాల్దీవు- భారత్ మధ్య దౌత్యపరమైన విభేదాలు కొనసాగుతున్నాయి. ప్రధాని మోడీ లక్షద్వీప్ పర్యటన అనంతరం భారత్‌పై మాల్దీవ్ మంత్రులు వ్యంగ్య వ్యాఖ్యలు చేయడంతో ఇరు దేశాలమధ్య వివాదస్పద వాతావరణం తలెత్తిన విషయం తెలిసిందే.తాజాగా మాల్దీవుల వివాదంపై ఎన్సీపీ అధ్యక్షుడు శరద్‌పవర్ స్పందించారు. ఈ విషయంలో మోడీకి మద్దతుగా నిలిచి శరద్ పవార్. ఇతర దేశాలకు చెందిన వారు ప్రధానికి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేసినా తాము అంగీకరించబోమని తేల్చి చెప్పారు. మీడీ దేశానికి ప్రధానమంత్రి..వేరే దేశస్థులు మాప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే వాటిని మేము అంగీకరించము. మేము ప్రధానమంత్రి పదవి గౌరవిస్తాం. ఆయనకు వ్యతిరేకంగా బయటి వాళ్లు ఏం మాట్లాడినా మేం ఊరుకోం అని పేర్కొన్నారు. కాగా గతవారం ప్రధాని లక్ష్యద్వీలో పర్యటించిన విషయం తెలిసిందే. అక్కడ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఆయన.. కొన్నిగంటలపాటు సముద్ర తీరంలో సేద తీరారు. ఆఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. లక్షద్వీప్‌ను పర్యాటకధామంగా మార్చాలంటూ పేర్కొన్నారు. ఈఫొటో నెట్టింట్లో వైరల్‌గా మారడంతో పలువురు నెటిజన్లు లక్షద్వీప్‌ను మాల్దీవులతో పోల్చారు. దీనిపై మంత్రులు వ్యంగ్యంగా స్పందించారు. లక్షద్వీప్‌పై అక్కసు గక్కుతూ మోడీని జోకర్‌గా, తోలుబొమ్మగా పేర్కొంటూ ట్వీట్లు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీపై కించపరిచేలా వ్యాఖ్యలు చేశారు.ఇది ఇరుగుదేశాల మధ్య వివాదాస్పద వాతావరణం ఏర్పడటానికి కారణమైంది. ఈ క్రమంలో ప్రపంచ పర్యాటకులంతా లక్షద్వీప్ వైపు చూస్తున్నారు. చాలా వరకు భారతీయులు మాల్దీవుల పర్యటను రద్దు చేసుకుంటున్నారు. బైకాట్ మాల్దీవులు అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. మరోవైపు తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో దిద్దుబాటు చర్యలకు మాల్దీవ్ ప్రభు త్వం సిద్ధమైంది. భారత్‌పై విమర్శలు చేసిన మం త్రులపై వేటు వేసింది. భారత్‌తో ద్వైపాక్షిక సం బంధాలను బలోపేతం చేసుకునే దిశగా ప్రయ త్నాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలో త్వరలోనే మాల్దీవు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు భారత్ పర్యటనకు రానున్నట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది.

## తమిళనాడు డిప్యూటీ సిఎంగా ఉదయనిధి స్టాలిన్?

**చెన్నై, జనవరి 9:** డీఎంకే నేత, క్రీడాశాఖా మంత్రి ఉదయనిధి స్టాలిన్‌ను తమిళనాడు ఉపముఖ్య మంత్రిగా చేయనున్నారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఫిబ్రరిలో స్టాలిన్ విదేశీపర్యటనకు వెళ్లే క్రమంలో ఉదయనిధిని డిప్యూటీ సీఎం హోదాలో ఉంచనున్నారని డీఎంకే వర్గాలు తెలిపాయి. జనవరి 21న సేలంలో జరగనున్న పార్టీ యూత్‌వింగ్ సమావేశం తర్వాత దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఉదయనిధిని డిప్యూటీ సీఎంగా చేసేది ముఖ్య మంత్రి మాత్రమేనని డీఎంకే ఆర్గనైజేషనల్ సెక్రటరీ ఎలంగోవన్ అన్నారు.ఉదయనిధిని డిప్యూటీ సీఎంగా చేయనున్నారనే విషయం తనకు తెలియదని చెప్పారు. అయినప్పటికీ ఉదయనిధి పార్టీలో చాలా చురుకుగా ఉంటారు. డిప్యూటీ సీఎం హోదా ఇవ్వడంలోఎలాంటి తప్పులేదని చెప్పారు. ఈ అంశంపై ఉదయనిధిని ప్రశ్నించగా. ఆయన పుకారుగా పేర్కొన్నారు. ఉదయనిధిని ఉపముఖ్య



మంత్రిగా చేస్తున్నారనే వార్తలపై అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం విమర్శించింది. ఉదయనిధికి ఎన్నికల్లో టికెట్ ఇచ్చారు. ఆ తర్వాత మంత్రిగా అవకాశం ఇచ్చారు. ఇప్పుడు ఏకంగా ఉపముఖ్య మంత్రిగా ఎన్నుకుంటారు. 2026లో ఉదయనిధిని ముఖ్యమంత్రిని చేయాలనుకుంటారు. డీఎంకేలో పరివార్ వాదానికే ప్రాధాన్య ం ఉందని, ప్రజాస్వామ్యం లేదని ఏఐఏడీఎంకే నేతలు విమర్శించారు.

# చంద్రుడిపైకి అమెరికా ల్యాండర్ ప్రయోగం విఫలం!

**వాషింగ్టన్, జనవరి 9:** అమెరికా నుంచి దాదాపు 50 యేళ్ల తర్వాత చందమామపైకి ఒక ల్యాండర్ పంపాలని చేసిన ప్రయోగం దాదాపు విఫలమైంది. పెరిగ్రిన్ వ్యోమనౌకగా చంద్రుడిపై దింపాలని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని విరమించుకుంటున్నట్లు దాన్ని అభివృద్ధి చేసిన ప్రైవేట్ కంపెనీ ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీ ప్రకటించింది. ఈ మిషన్ లక్ష్యాలను ప్రస్తుతం పునఃసమీక్షించే పనిలో ఉన్నట్లు వెల్లడించింది. ఇంధన లీక్ కారణంగా వ్యోమనౌక కీలక ప్రొపెల్లెంట్‌ను కోల్పోయిందని ఆ సంస్థ తెలిపింది. సోమవారం వుల్కన్ రాకెట్ ద్వారా ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి పెరిగ్రిన్‌ను నింగిలోకి ప్రయోగించిన విషయం విదితమే. ఏడు గంటల తర్వాత ఈ వ్యోమనౌకలో ఇబ్బంది తలెత్తింది. ల్యాండర్‌కు సంబంధించిన సౌరఫలకం, సూర్యుడికి అభి



ముఖంగా లేదని ఇంజినీర్లు గుర్తించారు. ప్రొపెల్లెంట్ కోల్పోవడం వల్లే ఈ సమస్య తలెత్తినట్లు వెల్లడించారు. దీనివల్ల పెరిగ్రిన్ బ్యాటరీల ఛార్జింగ్ కోసం కావాల్సిన విద్యుదుత్పత్తి జరగడం లేదని చెప్పారు. బ్యాటరీల సమస్యను ఎట్టకేలకు శాస్త్రవేత్తలు పరిష్కరించారు. కానీ ప్రొపెల్లెంట్ కోల్పోవడం వల్ల తలెత్తిన అసలు సమస్యను మాత్రం సరి చేయలేకపోయామని వెల్లడించారు. పెరిగ్రిన్ దిశను సమయానుకూలంగా మార్చే 'యాటిట్యూడ్ కంట్రోల్ సిస్టమ్'లోని థ్రస్టర్లు ఇంధన లీక్ కారణంగా నిర్దేశిత క్రమంలో పనిచేయడం లేదని ఆస్ట్రోబోటిక్ ప్రకటించింది. అవి గరిష్టంగా మరో 40 గంటలు మాత్రమే పనిచేసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఆ తర్వాత సూర్యుడికి అభిముఖంగా వ్యోమనౌక దిశను మార్చడం కుదరదని, ఫలితంగా విద్యుదుత్పత్తి నిలిచిపోతుందని వివరించింది. ఆలోపే పెరిగ్రిన్‌ను చంద్రుడికి వీలైనంత దగ్గరగా తీసుకెళ్లడమే తమ ప్రస్తుత లక్ష్యమని వెల్లడించింది. అంటే చంద్రుడిపైకి చేరుకోవాలన్న లక్ష్యం దాదాపు విఫలమైనట్లు! పెరిగ్రిన్ ల్యాండర్ కోసం 108 మిలియన్ డాలర్లకు ఆస్ట్రోబోటిక్‌తో అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ వ్యోమనౌక ఎత్తు ఆరు అడుగులు. ఇందులో జాబిల్లిపై నీటి తీరుతెన్నులను శోధించే పెరిగ్రిన్ అయాన్ మాస్ స్పెక్ట్రోమీటర్' సహా పలు సైన్స్ పరికరాలు ఉన్నాయి. ఇంకా అనేక వస్తువులను భూమి నుంచి మోసుకెళ్లింది. వాటిలో ఎవరెస్టు పర్వతం నుంచి సేకరించిన రాతి తునక, చిన్న రోవర్లు, మెక్సికోకు చెందిన చక్రాల రోబోలు, వికీపీడియా ప్రతి, ఒక బిట్‌కాయిన్, కొన్ని ఫోటోలు, డ్రాయింగ్స్, ఆడియో రికార్డింగ్‌లు ఉన్నాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనెడీ, జార్జ్ వాషింగ్టన్, ఐజన్‌హోవర్, 'స్టార్ ట్రెక్' టివి ధారావాహిక సృష్టికర్త జీన్ రాడన్‌బెర్రీ, ప్రముఖ సైన్స్ కాల్పనిక సాహిత్య రచయిత ఆర్థర్ సి క్లార్క్‌కు సంబంధించిన అవశేషాలు, డిఎన్ఎనూ ఈ వ్యోగనౌక వెంట తీసుకెళ్లింది.



## అయోధ్యకు చేరుకున్న 44 అడుగుల ధ్వజస్తంభం

**న్యూఢిల్లీ, జనవరి 9:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి శరవేగంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఆలయం ముందుప్రతిష్టించనున్న ధ్వజస్తంభాన్ని భారీ రవాణా సదుపాయంతో అయోధ్యకు తీసుకుని వచ్చారు. గుజరాత్‌లోని శ్రీ అంబికా ఇంజనీరింగ్‌వర్క్స్ ఈ ధ్వజస్తంభం తయారుచేసింది. అక్కడినుంచి అయోధ్యకు చేరింది. మొత్తం 5500 కిలోల బరువున్న ఈ ధ్వజస్తంభం 44 అడుగుల పొడవున ఉంది. అయోధ్య రామమందిరం ముందు ఈ ధ్వజస్తంభాన్ని ప్రతిష్టచేయనున్నారు. హిందూ శాస్త్రాల ప్రకారం ధరిత్రికి స్వర్గానికి అనుసంధానంగా ఈ ధ్వజస్తంభం నిలుస్తుందని చెపుతారు. గుజరాత్‌లో ఈ ధ్వజస్తంభ వాహనానికి ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ జెండా ఊపి ప్రారంభించారు. సీనియర్‌బిజెపినాయకుడు నితిన్‌పటేల్, జగద్గురు రామ్‌భట్టాచార్య మహరాజ్, మహామండ్లేశ్వర్‌మా విశ్వేశ్వరి భారతీజీ, మహామండ్లేశ్వర్ రిషి భర్తీబాపు ఇతరులు ఈ వాహనం వెంట వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ ఈ ధ్వజస్తంభంపై కాషాయ జెండాను ఎగురవేస్తారని చెపుతున్నారు. ప్రాణప్రతిష్టరోజుననే ఈ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కూడా జరుగుతుంది. ధ్వజస్తంభం లేదా ధ్వజదండ్ అని పేర్కొంటున్న ఈ స్తంభం మొత్తం ఇత్తడిపూతతో తయారుచేసారు. స్తంభానికిపైనున్న ధ్వజదండ్‌ను మందిరం టాప్‌లో ఏర్పాటుచేస్తారు. మా సంస్థ అంబికా ఇంజనీరింగ్ ఏర్పాటయిన 81 ఏళ్లలో ఇంతటి భారీప్రాజెక్టుచేయలేదని, అది మాకు లభించిన అదృష్టంగా భావిస్తున్నట్లు సంస్థ ఎండి భరత్ మేవాడా అన్నారు.

## అమెరికాలో కలకలం..శ్వేతసౌధం గేటును ఢీకొన్న వాహనం

**వాషింగ్టన్, జనవరి 9:** అమెరికా అధ్యక్ష భవనమైన శ్వేతసౌధం వెలుపలి గేటును ఓ వ్యక్తి వాహనంతో ఢీకొట్టాడు. ఈ ఘటన సోమవారం చోటు చేసుకొంది. స్థానిక మీడియా కథనం ప్రకారం, సాయంత్రం 6 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు యునైటెడ్ సీక్రెట్ సర్వీస్ ప్రతినిధి ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వైట్‌హౌస్‌లో లేరు. ఈ ఘటన జరిగినప్పుడు 15 స్ట్రీట్‌తో పాటు పెన్సిల్వేనియా అవెన్యూ వద్ద రద్దీ ఎక్కువగా ఉంది. అయితే ఇది ట్రాఫిక్ సమస్య కారణంగా జరిగిందా, ఉద్దేశపూర్వకంగా చేసిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2017లో ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఓ వ్యక్తి కంచె దాటి అధ్యక్ష భవనంలోకి చొరబడేందుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో ట్రంప్ లోపలే ఉన్నారు. బరాక్ ఒబామా హయాంలో ఆర్మీ సీనియర్ అధికారి ఒకరు జేబులో కత్తి పెట్టుకుని వైట్ హౌస్‌లోకి వచ్చేందుకు యత్నించడం కలకలం సృష్టించింది.

# జపాన్‌లో మళ్లీ భూకంపం

**టోక్యో, జనవరి 9:** జపాన్ కేంద్ర ప్రాంతంలో మరోసారి భూకంపం సంభవించింది. ఇటీవలే ఒకేసారి 50 భూకంపాలు సంభవించి ప్రజలను అతలాకుతలం చేసిన జపాన్ మరోసారి భూకంపాన్ని చవిచూసింది. రిక్టర్ స్కేలుపై 6.0గా నమోదయిందని సీస్మాలజీ అధికారులు తెలిపారు. జపాన్ తీరంలో మంగలవారం ఈ ప్రకంపనలు వచ్చాయని అధికారులు తెలిపారు. కొత్తసంవత్సరంరోజున సెంట్రల్ జపాన్‌లో ఎక్కడయితే విధ్వంసం జరిగిందో మళ్లీ ఆదే ప్రాంతంలో భూకంపంసంభవించింది. దీనితో వెంటనే కిషిడా ప్రభుత్వం మాత్రం ప్రజలను అప్రమత్తం చేసింది. ఇటీవలి భూకంపాల్లో 200 మందికిపైగా చనిపోయినట్లు తెలిసిందే. ఇప్పటికీ



ఆనాటి ఛాయలు కనిపిస్తూనే ఉన్నాయి. ఇంకా అదికారులు సైతం పునరావాసచర్యలు చేపడుతున్నారు. వజీమా కోస్తా నగరంలోనే 81 మంది వరకూ ఈ భూకంపం బారినపడి చనిపోయినట్లు తెలిసింది. ఈ తాజా భూకంపంపై మరిన్ని వివరాలు సేకరించేందుకు సీస్మాలజీ అధికారులు ఆప్రాంతానికి చేరారు.

## లక్షద్వీప్‌లో రెండో ఎయిర్‌పోర్టుకు కేంద్రం ప్రణాళిక


### మినికోయ్‌దీవుల్లోనే బహుళార్థ ఎయిర్‌పోర్టు నిర్మాణం

**కవరట్టి,జనవరి 9:**లక్షద్వీప్‌లో ప్రధానిమోడీ ఇటీవల నిర్వహించిన పర్యటనతో ఆ దీవుల పేరు ఇపుడు పర్యాటక రంగంలో మారుమోగుతోంది. భారత్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులు ఆసకినతచూపిస్తున్నారు. ఈ దీవులకోసం నెట్టింట శోధన పెరిగిపోయింది.కేంద్రప్రభుత్వం కూడా లక్షద్వీప్‌లో మౌలిక వనరులను మరింత మెరుగుపరుస్తోంది. ఈ క్రమంలోనే అక్కడ కొత్తగా మరో ఎయిర్‌పోర్టు నిరినమంచేందుకు ప్రణాళికలు అమలుచేస్తోంది. మిలిటరీ, వాణిజ్య అవసరాల కోసం మినికోయ్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సన్నాహాలుప్రారంభించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఫైటర్‌జెట్‌లు,సైనిక రవాణా ఎయిర్‌క్రాఫ్టలతోపాటు వాణిజ్య విమానాల నిర్వహణ సామర్థ్యం ఉండేలా ద్వంద్వ ప్రయోజనాలతో కొత్తగా ఎయిర్‌పోర్టు నిర్మించేందుకు కేంద్రం సిద్ధం అవుతోంది. మినికోయ్ దీవుల్లో ఈ విమానాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నట్లు లక్షద్వీప్‌ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. మినికోయ్‌దీవుల్లో రక్షణరంగ అవసరాలకోసం ఎయిర్‌ఫీల్డ్‌ను నిర్మించాలని గతంలోనే ప్రతిపాదనలు వచ్చాయి.

## బ్రెజిల్‌లో ఘోర రోడ్డుప్రమాదం

### టూరిస్టు బస్సు, ట్రక్కు ఢీ, 25 మంది దుర్మరణం

**బ్రసిలియా, జనవరి 9:** బ్రెజిల్‌లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. పర్యాటకులతో వెళ్తున్న టూరిస్టు బస్సు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 25 మంది దుర్మరణం పాలయ్యారు. బ్రెజిల్‌లోని ఈశాన్య రాష్ట్రమైన బహియాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీరప్రాంత పర్యటన నుంచి పర్యాటకులను తీసుకువస్తున్న మినీ టూరిస్టు బస్సు అదుపుతప్పి ట్రక్కును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మరో ఆరుగురు గాయపడ్డారని అధికారులు తెలిపారు.లోతట్టు బాహియాలోని నోవా ఫాతిమా - గవియావో నగరాల మధ్య ఫెడరల్ రహదానిపై రాత్రిపూట ఈ ప్రమాదం జరిగిందన్నారు. క్షతగా త్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలిం చినట్లు వెల్లడించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతోందని బహియా సివిల్ పోలీసులు చెప్పారు.





# ఆయిల్‌పాం, డెయిరీ బిజినెస్ విస్తరణకు సహకారం

## గోద్రెజ్ అగ్రోవెట్ కంపెనీతో సిఎం రేవంత్‌రెడ్డి చర్చలు

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** గోద్రెజ్ ఆగ్రోవెట్ కంపెనీ చేపట్టిన ఆయిల్‌పామ్, డెయిరీ వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం సచివాలయంలో గోద్రెజ్ ఆగ్రోవెట్ కంపెనీ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఇప్పటికే ఈ కంపెనీ రాష్ట్రంలో పలు వ్యాపారాలను నిర్వహిస్తుంది. వంట నూనెలు, డెయిరీ, ఆగ్రో, వెటర్నరీ సర్వీసెస్, ఆగ్రోకెమికల్స్, పశువుల దాణా, వెటర్నరీ సర్వీసెస్ రంగాల్లో బిజినెస్ కొనసాగిస్తోంది. మలేసియాకు చెందిన సిమ్ డార్బీ కంపెనీతో కలిసి ఖమ్మం జిల్లాలో ఇంటిగ్రేటెడ్ ఆయిల్ ఫాం ప్రాసెసింగ్ కాంప్లెక్స్‌ను ఈ కంపెనీ ఏర్పాటు చేస్తోంది. ఈ విషయంపై గోద్రెజ్ ఆగ్రోవెట్ కంపెనీ మేనేజింగ్ డైరక్టర్ బలరాం సింగ్ యాదవ్‌తో పాటు కంపెనీ ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు. తెలంగాణలో రియల్ ఎస్టేట్, ఫర్నిచర్, కన్సుమర్ గూడ్స్ రంగాల్లో ఉన్న అపారమైన అవకాశాలు పరిశీలించాలని ముఖ్యమంత్రి కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఇప్పటికే కంపెనీ చేపట్టిన ఆయిల్ ఫాం, డెయిరీ బిజినెస్‌ను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. కార్పోరేట్ సమాజిక బాధ్యతలతో భాగంగా స్కిల్‌డెవలప్‌మెంట్‌ను ప్రోత్సాహించాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, సిఎస్ శాంతికుమారి పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అన్ని కోర్టుల తీర్పులను బిజెపి స్వాగతిస్తుంది

## పార్టీ మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** బిజెపి అన్ని కోర్టు తీర్పులను స్వాగతిస్తుందని బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ బిల్కిస్ బానో రేప్ కేసులో 11 మంది దోషులకు క్షమాబిక్షను రద్దుచేస్తూ సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నటు తెలిపారు. ఈ తీర్పుపై రాహుల్‌గాంధీ, కవిత, కెటిఆర్ మోడిని కించపరుస్తూ మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బిల్కిస్ బానో కేసులు కుహనా లౌకిక వాదుల నిన్న కెటిఆర్, రాహుల్, కవితలు మాట్లాడి మోడిని విమర్శించారన్నారు. సుప్రింకోర్టు తీర్పును స్వాగతించారని, భారతీయ జనతా పార్టీకి చెంపపెట్టు అంటూ వ్యాఖ్యల చేశారన్నారు. రామమందిర నిర్మాణం మీద జడ్జిమెంట్ ఇచ్చింది కూడా సుప్రింకోర్టు కాదా అంటూ ప్రశ్నించారు. మరి, రామమందిర నిర్మాణ తీర్పును వీళ్ల ఎందుకు స్వాగతించలేదని ప్రశ్నించారు. అసలు ఈ విషయంలో ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. 1985లో శాభానో అనే ముస్లిం మహిళకు భరణం కేసు విషయంలో సుప్రీకోర్టు తీర్పును రాహుల్‌గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ పక్కన పెట్టారన్నారు. ఏడు సంవత్సరాలుగా ఆ మహిళా పోరాటం చేస్తే సుప్రికోర్టు ఆమెకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. ఐదుగురు జడ్జిలు కలిసి ఇచ్చిన జడ్జిమెంట్‌ను రాజీవ్‌గాంధీ పక్కన పెట్టారన్నారు. ఒక్కొక్క కేసులో ఒక్కోక్కలా మాట్లాడటం సెక్యులరిజిమా అంటూ ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల్లో మైనార్టీల ఓట్ల కోసం మాత్రమే మాట్లాడుతున్నారే తప్ప వారి మీద ప్రేమ కాదన్నారు. జ్ఞానవ్యాపి మసీద్ కేసును సైతం స్వాగతించాలన్నారు. బిజెపి అన్ని కోర్టుల తీర్పులను స్వాగతిస్తుందన్నారు. ఆదిలాబాద్‌లో దళిత బిడ్డ టేకులపల్లి లక్ష్మి హత్య జరిగినప్పుడు కవిత, కెటిఆర్ ఎందుకు మాట్లాడలేదు? అప్పుడు తెరవని నోరున ఇప్పుడెందుకు లేస్తున్నాయి. రాహుల్‌గాంధీ మాట్లాడిన కాసేపటికే కెటిఆర్, కవిత మాట్లాడతారు అన్నారు. మరి ఎవరు ఒక్కటి అనేది తెలియడం లేదా అంటూ ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్ ఎప్పుడు ఒకటి కాదు, ఈ ప్రచారాన్ని నమ్మవద్దన్నారు.

# అందరికీ ప్రభుత్వ పథకాలు అందడమే వికసిత భారత్ లక్ష్యం

## • అభివృద్ధి ఫలాలు ప్రతిపేదకు చేరేలా కేంద్రం కృషి : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రతి ఒక్కరికి అందిండచమే వికసిత భారత్ లక్ష్యం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన నమో యాప్ వికసిత్ భారత్ అంబాసిడర్ క్యాం పెయిర్ వర్క్‌షాప్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి నుంచి ప్రజల ప్రాణాలు కాపాడారన్నారు. స్వదేశంలోనే వ్యాక్సిన్ తయారు చేసుకునేలా దోహదపడ్డారన్నారు. శ్రీరామజన్మభూమి అయోధ్యలో జనవరి 22న శ్రీరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరగనుందన్నారు. 500 సంవత్సరాలుగా అయోధ్య రామమందిర పున: నిర్మాణం కోసం వేలాంది మంది ప్రాణత్యాగం చేశారన్నారు వచ్చే 25 సంవత్సరాలు భారతదేశపు అమృతకాలం, భారతదేశంలోని యువత ప్రపంచమంతా రాణిస్తున్నారన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వం అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందేలా కృషి చేస్తుందన్నారు. 2047వ సంవత్సరం వరకు భారదేశం ప్రపంచంలో విశ్వగురు స్థానంలో నిలవాలనేది మన లక్ష్యం అన్నారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రతి ఒక్కరికి అందించడమే వికసిత భారత్ లక్ష్యం అన్నారు. ప్రధాని నరేంద్రమోడి నాయకత్వాన్ని మెచ్చుకుంటూ అమెరికా నుంచి రష్యా వరకు అనేక దేశాల అధిపతులు పొగడ్తలు కురిపిస్తున్నారు. 2047 వరకు భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరం వికసిత భారత్ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. నరేంద్రమోడి ఓవైసి, రాహుల్‌గాంధీలు అడ్డొచ్చినా మరోసారి నరేంద్రమోడి ప్రభుత్వమే వస్తుందన్నారు. దేశంలో యువత అంతా మరోసారి ప్రధాని కావాలని కోరుకుంటున్నారన్నారు.

**ఆయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర చీఫ్**

**హైదరాబాద్ (సికిందరాబాద్), ప్రభాతవార్త:** కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి మంగళవారం సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్‌మండి డివిజన్‌లో బస్తీ పర్యటన జరిపారు. డివిజన్‌లోని ఇందిరానగర్ బస్తీ వాసులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తీసుకువెళ్లగా వాటిని పరిష్కరించి, అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. అనంతరం అయోధ్య రాముడి అంక్షింతలు పంపిణీ కార్యాక్రమంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.



ఇందిరానగర్‌లో అయోధ్య అక్షింతలను పంపిణీ చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

తెలుసుకున్నారు. ఇందిరానగర్ కమిటీ హాల్‌లో ఉన్న బస్తీ దవాఖానను పరిశీలించారు. అనంతరం లెర్నింగ్ స్కూల్‌లో చదువుకుంటున్న చిన్నారులతో సరదాగా మాట్లాడారు. ఈ సందర్భంగా స్కూల్ టీచర్‌లు పలు సమస్యలను మంత్రి దృష్టికి ఇంటింటికి అక్షింతలను పంపిణి జరిపారు. ఈ కార్యాక్రమంలో సికింద్రాబాద్ జిల్లా ప్రధానకార్యాదర్శి మేకల సారంగపాణి బండ కార్తీకరెడ్డి, నాగేశ్‌రెడ్డి, హరి ఇతర నేతలు పాల్గొన్నారు.

# సిఎం చొరవతో కానిస్టేబుల్ భార్యకు ఉద్యోగం

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో వుంటూ రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కానిస్టేబుల్ భార్యకు సిఎం రేవంత్ రెడ్డి చొరవతో ఉద్యోగం లభిం చిన ఉదంతమిది. వాస్తవానికి నిబంధనల మేరకు జరగాల్సిన ఈ ప్రక్రియ అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం వల్ల రెండేళ్ల పాటు నిలిచిపోగా, దీనిపై కానిస్టేబుల్ భార్య తన కుటుంబం ధీనస్థితి గురించి ప్రజా పాలనలో సిఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించం, సిఎం దీనిపై సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిజి పి రవి గుప్తాను ఆదేశించడంతో ఆమెకు ఉద్యోగం లభించింది. వివరాలు ఇలావున్నాయి. రాచకొండ పరిధిలోని సాయుధ బలగంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సొంగా శేఖర్ 2021 సెప్టెంబర్ 30వ తేదీన రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. మామూలుగా పోలీసు శాఖలో ఏ స్థాయి సిబ్బంది అయినా విధి నిర్వహణలో వుంటూ మర ణిస్తే వారి హోదాను బట్టి వారి కుటుంబంలో నుంచి ఒకరికి కారుణ్య నియామకం కింద సర్కారు ఉద్యోగం లభిస్తుంది. కాని శేఖర్ భార్య సత్యలత ఎపికి చెందిన మహిళకావడంతో అధికారులు నిబంధనలు అంగీకరించవని పేచీ పెట్టారు. దీనిపై ఆమె రెండేళ్లకు పైగా అధికారుల చుట్టూ తిరిగినా ఎలాంటి ప్రయోజనం కలగలేదు. చివ ర కు కొత్త సర్కారు ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన కానిస్టేబుల్ భార్య సత్యలత తన పరిస్థితిని వివరించి సహాయం చేయాలని వే డుకుంది. దీనిపై వెంటనే స్పందించిన సిఎం రేవంత్ రెడ్డి కానిస్టేబుల్ శేఖర్ భార్య సత్యలత స్థానికత ఆధారంగా ఉద్యోగం ఇవ్వకపోవడం అన్యాయమని, ని బంధనలు సడలించి ఆమెకు వెంటనే కారుణ్య నియామకం కింద ఉద్యోగమివ్వా లని డిజిపి రవి గుప్తా ను ఆదేశించారు.

సిఎం ఆదేశాల మేరకు డిజిపి రవి గుప్తా దీనిపై రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబుకు ఆదేశాలు చేస్తూ సత్యలతకు వెంటనే కమిషనర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. డిజిపి ఆదేశాల మేరకు కా నిస్టేబుల్ శేఖర్ భార్య సత్యలతకు నియాక ఉత్తర్వులను రాచకొండ కమిషనర్ గొట్టె సుధీర్ బాబు మంగళవారం తన కార్యాలయంలో అందజేశారు. సర్కారు ఆదేశాల మేరకు ఉద్యోగం ఇచ్చినందున నిజాయితీతో పనిచేసి, పోలీసు శాఖ ప్రతిష్టను పెంచాలని సుధీర్‌బాబు ఈ సంద ర్భంగా సత్యలతను కోరారు. భవిష్యత్తులో ఆమె కుటు ంబానికి అండగా వుంటా మని ఆయన హామీ ఇచ్చారు. కాగా తనకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇచ్చినందుకు సిఎం రేవంత్ రెడ్డికి సత్యలత కృతజ్ఞతలు తె లిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డితో పాటు కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.



విధినిర్వహణలో చనిపోయిన కానిస్టేబుల్ శేఖర్ భార్య సత్యలతకు కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇస్తున్న రాచకొండ కమిషనర్ గొట్టె సుధీర్‌బాబు. చిత్రంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డి తదితరులు

# పార్లమెంటరీ సెగ్మెంట్ల వారీగా ఆర్గనైజర్లను నియమించిన బిజెపి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** లోకసభ ఎన్నికలకు సంబంధించి బిజెపి పార్లమెంట్ సెగ్మెంట్‌ల వారీగా ఆర్గనైజర్లను నియిమంచింది. రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు పార్టీ జనరల్ సెక్రటరీ గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఒకన ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్-శ్రీనివాస్, పెద్దపల్లి-రఘునాథ్‌రావు, కరీంనగర్-గంగారెడ్డి, నిజామాబాద్-రమణి, జహీరాబాద్-మహిపాల్‌రెడ్డి, మెదక్-మీసాల చంద్రయ్య, మల్కాజిగిరి-మధుసూధన్‌రెడ్డి, సికింద్రాబాద్-చంద్రశేఖర్, హైదరాబాద్- పాపా రావు, చేవెళ్ల-విష్ణువర్ధన్‌రెడ్డి, మహ బూబ్‌నగర్ కెవిఎల్ఎన్ రెడ్డి, నాగర్ కర్నూల్-అశోక్‌రెడ్డి, నల్గొండ- చంద శ్రీనివాస్‌రెడ్డి, భువనగిరి-జయశ్రీ, వరంగల్- మురళీధర్‌గౌడ్, మహబుబా బాద్- వెంకటరమణారెడ్డి, ఖమ్మం-శ్రీకాంత్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# టిఎస్‌పిఎస్‌సి చైర్మన్, సభ్యుల రాజీనామా ఆమోదించండి

## టిఎస్‌పిఎస్‌సి తప్పిదాలు కప్పిపుచ్చిన గత ప్రభుత్వం: జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** టిఎస్ పిఎస్‌సి చైర్మన్, సభ్యుల రాజీనామాను వెంటనే ఆమోదించాలని గవర్నర్ తమిళిసైకి లేఖను రాసినట్లు ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం గాంధీభవన్‌లో గవర్నర్‌కు రాసిన లేఖా ప్రతిని విడుదల చేస్తూ టిఎస్‌పిఎస్‌సి తప్పిదాలను గత ప్రభుత్వం కప్పిపుచ్చిందని ఆరోపించారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ సభ్యులు రాజీనామా చేసి నెలరోజులు గడుస్తున్నా గవర్నర్ వాటిని ఆమోదించలేదని జీవన్‌రెడ్డి గుర్తుచేశారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో గత ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని జీవన్ అన్నారు.

ఉద్యోగాల భర్తీ విషయంలో కాంగ్రెస్ పూర్తిగా కట్టుబడి వుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా రెండు లక్షల ఉద్యోగాలను నియమించాలని లక్ష్యంతో వుందని ఆయన చెప్పారు. టిఎస్‌పిఎస్ చైర్మన్ రాజీనామాను ఆమోదించకపోవడంతో కొత్త చైర్మన్,సభ్యులు నియామకం జరగడం జాప్యం అవుతుందని దీనివల్ల ఉద్యోగాల భర్తీకి కూడా ఆటంకం కలుగుతోందని ఆయన అన్నారు.



జూపల్లి కృష్ణారావుకు ఘనంగా ఆత్మీయసత్కారం చేస్తున్న పొన్నం ప్రభాకర్, సారిపల్లి, మామిడి హారికృష్ణ, లంక తదితరులు

# తెలంగాణ కోసం కల్మషం లేకుండా పోరాడింది కళాకారులే

రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

దివ్యాంగులతో సమాన ఫించన్‌కు కృషిచేస్తా : మంత్రి జూపల్లి

ఘనంగా మంత్రి జూపల్లికి జానపద కళాకారుల ఆత్మీయ సత్కారం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 9, ప్రభాతవార్త :** తెలంగాణ ఇక్కడి ప్రజలందరిది... కళాకారులదీనని, కళలు ప్రతీ ఒక్కరినీ లక్ష్యసాధన దిశగా ప్రేరేపిస్తాయని, తెలంగాణ ఉద్యమంలో ఏమాత్రం కల్మషం లేకుండా రాష్ట్రం కోసం పోరాడింది కళాకారులేనన్న తెలంగాణ రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమశాల మంత్రి పొన్నం ప్రభాకర్, గత ప్రభుత్వం 550మంది కళాకారులకు అందిస్తున్న ఫలాన్ని 5వేల మంది కళాకారులకు దక్కేలా ముఖ్యమంత్రి, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి న్యాయం చేస్తానని భరోసానిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఫలాలు అందరికీ అందాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మన ప్రాచీన వారసత్వ కళలు, కళాకారులు కలకాలం సజీవంగా ఉండాలని, ప్రభుత్వ సంపూర్ణ సహాయసహకారాలుంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి నేటికి నెలరోజులే అయినా గత తొమ్మిదిన్నరేళ్ల రాష్ట్ర ఖజానాన్ని కొల్లగొట్టి వేలకోట్లలో అప్పుల్లో ముంచేసిన గత ప్రభుత్వ మంత్రులు తమను 420లంటూ చిత్రీకరించడం హేయమని, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ధ్వజమెత్తిన పొన్నం తమ 6పథకాల వాగ్ధానాన్ని వందరోజుల్లో తప్పక నెరవేరుస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్త జానపద కళాకారులు ఇంత పెద్దయెత్తున ప్రదర్శనలతో ఆహ్వానించిన కళాకారులకు, ముఖ్యకారకులైన విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారికి పొన్నం కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మీయ సత్కార గ్రహీత, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్‌శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కళలు మన ప్రాచీక సంపదని, ఆయా కళలు, కళాకారులను ప్రభుత్వం తప్పకుండా కాపాడుతూ ప్రోత్సహిస్తుందని, అందుకనుగుణంగా పర్యాటక కళారంగాలను సంఘటితం చేస్తామని, తద్వారా రెండు రంగాలూ భాగస్వాములుగా అభివృద్ధి చెందుతాయని, మన కళలూ విశ్వవ్యాప్తమవుతాయని జూపల్లి అభిప్రాయపడ్డారు. జానపద కళాకారుల సమస్యలను తప్పక పరిష్కరిస్తామని, వృద్ధకళాకారులందరికీ దివ్యాంగుల సమాన ఫించన్ అందించేందుకు కృషిచేస్తానని హామీనిస్తూ, తమ ప్రభుత్వానిది పారదర్శక ప్రజా పాలనని, ప్రజలు గద్దెదింపినా ఆ మాజీమంత్రులు గుణపాఠం నేర్వక ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని వాళ్లను పట్టించుకోవాల్సిన దుస్థితి తమకు లేదని స్పష్టచేస్తూ తనకు ఆత్మీయ సత్కారం గాంచినందుకు కృతజ్ఞతాభినందనలు తెలిపారు. ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, సారిపల్లి కొండలరావు ఫౌండేషన్ సౌజన్యంతో రవీంద్రభారతిలో జరిగిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, విశిష్ట అతిథులు డా. మామిడి హరికృష్ణ, లంక లక్ష్మీనారాయణ, బాలాచారి, దైవజ్ఞశర్మ సంఘం అధ్యక్ష కార్యదర్శులు తదితరులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు.

# జనగణన చేసే పార్టీకే ఒబిసిల మద్దతు

13న రాహుల్‌గాంధీతో భేటీ: జస్టిస్ వి.ఈశ్వరయ్య

బిజెపి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేస్తాం: జాజుల





సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్.వి.ఈశ్వరయ్య. చిత్రంలో జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 9, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తక్షణమే దేశవ్యాప్తంగా జనగణన చేపట్టాలని ఆల్ ఇండియా ఓబిసి ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జస్టిస్ వి.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. జనగణన చేపట్టాలని పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని, ప్రధాని నరేంద్రమోదీ పాలనతో ప్రజలు విసుగుచెందారని ఆయన ఆరోపించారు. జాతీయ స్థాయిలో జనగణన చేపట్టే పార్టీలకు ఓబిసిల మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 13వ తేదీన న్యూఢిల్లీలో ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీతో 30 బిసి సంఘాల నాయకులు కలిసి చర్చించనున్నట్లు చెప్పారు. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో సిఎం ఎ.రేవంత్‌రెడ్డి జనగణన చేపట్టాలని కోరారు. జనగణన చేపట్టిన తరువాతే రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలు నిర్వ హించాలని కోరారు. దేశ జనాభాలో సగా నికిపైగా ఓబిసిలు ఉన్నారని, జనగణన లేకపోవడంతో అన్యాయం జరుగుతుందన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిసి జనగణన చేపడతామని హామీ ఇచ్చే పార్టీకే లోక్‌సభ ఎన్నికల్లో బిసిల మద్దతు ఉంటుం దన్నారు. దేశానికి బిసి ప్రధానిగా ఉన్న నరేంద్రమోదీ బిసిలకు చేసింది ఏమిలేదని, ఏ ముఖం పెట్టుకుని లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు అడుగుతారని ఆయన ప్రశ్నించారు. మోదీ బిసిల గొంతు కోశారని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కులగణన చేపట్టాలని, స్థానిక సంస్థలలో బిసిల రిజర్వేషన్‌లను 42 శాతానికి పెంచాలనిజాజుల డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు బిసి నాయకులు పాల్గొన్నారు.

# ఎఇఇ ఫలితాలు తక్షణమే విడుదల చేయాలి

## టిఎస్‌పిఎస్‌సి ఎఇఇ మెరిట్ అభ్యర్థుల సంఘం ప్రతినిధులు

**హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 9, ప్రభాతవార్త:** అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్షా ఫలితాలను తక్షణమే విడుదల చేయాలని ఏఈఈ మెరిట్ అభ్యర్థుల సంఘం ప్రతినిధులు అఃల ప్రియ, పవన్ సుమంత్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఏఈఈ, ఏఈ జూనియర్ లెక్చరర్స్, పాలిటెక్నిక్ లెక్చరర్ తదితర పోస్టుల భర్తీకోసం నిర్వహించిన పరీక్షా ఫలితాలను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పరీక్ష రాసిన అభ్యర్థులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఐటీ, ఓయు, కేఎన్‌యూ వంటి ఉన్నత విద్యాసంస్థలలో సివిల్ ఇంజనీరింగ్‌లో బీటెక్, ఎంటెక్ పూర్తి చేసి, గత సంవత్సరం జనవరిలో ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ ద్వారా నిర్వహించిన పరీక్ష రాసినప్పటికీ పేపర్ లీకేజి వల్ల పరీక్ష రద్దు అయి, మళ్లీ తిరిగి 2023మేలో సీబీఆర్‌టీ రాసి, మెరిట్ లిస్ట్‌లో సెలక్ట్ అయ్యామని తెలిపారు. మెరిట్ లిస్టులో ఉన్న తమకు ఉద్యోగ అపాయింట్‌మెంట్ లెటర్ ఇవ్వటానికి ఎలక్షన్‌కోడ్ అనే వంకతో ఆపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మెరిట్ లిస్టులో ఉన్న తమ ఫలితాలను విడుదల చేసి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ అప్పులు ఎట్లా తీరుస్తారు?



గ్యారంటీలెలా అమలు చేస్తారు ?

ప్రభుత్వం ప్రజలకు భరోసా ఇవ్వాలి

**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్**

**వేములవాడ, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అప్పులు ఎట్లా తీరుస్తారో... ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఎలా అమలు చేస్తారో తెలపాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రశ్నించారు. వికసిద్ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం వేములవాడ మండలంలోని వెంకటంపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను అమలుచేస్తే సంతోషిస్తామని, అప్పుల పేరుతో కాలయాపన చేస్తే ప్రశ్నిస్తామని అన్నారు. గత ప్రభుత్వం లాగా అహంకారపూరితంగా వ్యవహరిస్తూ ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తే బిఆర్ఎస్‌కు పట్టిన గతే వీరికి పడుతుందన్నారు. రేషన్ కార్డు ప్రాతిపదికన 6 గ్యారెంటీలను అమలు చేస్తామంటే పేద వాళ్లకు న్యాయం జరుగదని అన్నారు. ప్రజలకు సత్వర న్యాయం జరగాలంటే కొత్త రేషన్ కార్డులను ఇవ్వాలని అన్నారు. తెలంగాణలో ప్రస్తుతం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించే పరిస్థితి లేదని అన్నారు. అప్పుల బారీ నుంచి గట్టెక్కాలి అన్నా... సంక్షేమ పథకాలకు నిధులు కావాలన్న కేంద్ర సాయం తప్పనిసరి అని తెలిపారు. కేంద్రం నుంచ,ఇ ఎక్కువ నిధులు రావాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధికంగా బిజెపి ఎంపీలను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని అన్నారు. నయీమ్ ఆస్తులపై వెంటనే సీట్ విచారణ చేపట్టాలని తెలిపారు. అప్పు తీర్చేందుకు ప్లాన్ చెబితే పెట్టుబడులు వస్తాయని మాట్లాడారు. డ్రగ్స్ కేసుపై విచారణ చేపట్టి ఎంత పెద్దవాళ్లు ఉన్న బయటకు తీయాలని అన్నారు. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలని చెప్పారు. ఈ కేసులు మూసివేసింది ఎవరో బయట పెట్టాలని, టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ కేసు నీరు గార్చింది ఎవరో వెలికి తీయాలని కోరారు. 317 జీవో సవరిస్తారా లేదా చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. గ్లోబరీనా సంస్థ తప్పిదాల వల్ల ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సిబిఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమా కాదా చెప్పాలని అన్నారు. రాష్ట్రం నుంచి ఎక్కువ మంది బిజెపి ఎంపీలు గెలిస్తే ఎక్కువ నిధులు వస్తాయని, తెలంగాణ సమాజం ఆలోచించి బిజెపిని గెలిపించాలని కోరారు. ప్రధాని మోడీ ఇండిపై, మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యలకు ఇప్పుడు ఆదేశం ఫలితం అనుభవిస్తుందని అన్నారు. దీంతో ఇండియా అంతా ఒక్కటైందని, బాయ్ కాట్ మాల్దీవులు అనే హ్యాష్ ట్యాగ్‌ను ట్రెండ్ చేసిందని అన్నారు. అక్షయ్ కుమార్, సచిన్ టెండూల్కర్ లాంటి ఎంతో మంది ప్రముఖులు మాల్దీవులకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టారని, దేశీయ టూరిజం అయిన లక్ష ద్వీప్‌ను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగులమల్లి కార్జున్, బిజెపి మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, నాయకులు, కార్యకర్తలున్నారు.

# రాయలసీమ ప్రాజెక్టు పనులు సిఎం ఆపాలి

## పాలమూరు ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి

## మహబూబ్‌నగర్ జిల్లాలో మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 9, ప్రభాతవార్త :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనుల టెండర్ల రద్దు చేయాలన్న ఆలోచనను కట్టిపెట్టి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన పనులను రద్దుచేసి మళ్లీ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని ప్రస్తావించారు. టెండర్లను రద్దు చేసి మళ్లీ టెండర్లను ఎందుకు పిలవాలనుకుంటున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిజైన్ మార్చనప్పుడు ఆయకట్టు పెంచనప్పుడు ఎందుకు టెండర్లు రద్దు చేస్తున్నారని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించడంతో పాటు మిగిలిన అనుమతులు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోదరుడు ఆల శశిధర్‌రెడ్డి ఇటీవల మరణించిన నేపథ్యంలో అన్నాసాగర్ గ్రామంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను కవిత పరామర్శించారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లాపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. జనవరి 1న పెన్షన్లను పంపిణీ చేయాల్సింది. ఇప్పటి వరకు పెన్షన్ల ఊసే లేదని ఎండగట్టారు. ఒకటి రెండు జిల్లాల్లో మినహా అన్ని జిల్లాల్లో ఉద్యోగులకు జీతాలు చెల్లించలేదని, రైతుబంధు నిధుల పంపిణీ ప్రస్తావనే లేదని అన్నారు. 44 లక్షల మందికి కెసిఆర్ హయాంలో పెన్షన్లు అందించిందని, వారికి పెన్షన్ల మొత్తం పెంచి పంపిణీ చేయకుండా మళ్లీ దరఖాస్తులు తీసుకున్నారని లేవనెత్తారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

# మండలిపై సిఎం రేవంత్ అనుచిత వ్యాఖ్యలు

## చైర్మన్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్సీల ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 9:** సిఎం రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ నేతలు శాసన మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని మంగళవారం బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, సురభి వాణీదేవి, ఎమ్మెస్ ప్రభాకర్ కలిశారు. ఓ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిఎం రేవంత్ అనుచిత వ్యాఖ్యలు చేశారని వారు ఆరోపించారు. శాసనమండలిని ఇరానీ కేఫ్‌గా అభివర్ణించారని, మండలి సభ్యులను రియల్ ఎస్టేట్ బ్రోకర్లుగా చిత్రీకరిస్తూ వ్యాఖ్యలు చేశారని వారు పేర్కొన్నారు. ఈ మేరకు మండలి చైర్మకు లిఃపూర్వక ఫిర్యాదును అందజేశారు. సిఎం రేవంత్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# గుంటూరు కారం సినిమా టికెట్ ధర పెంపు

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త :** మహేశ్‌బాబు నటించిన గుంటూరు కారం సినిమా టికెట్ ధరను పెంచేందుకు తెలంగాణ సర్కార్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు మంగళవారం వీటికి సంబంధించి ధరలను నిర్ణయించింది. సింగిల్ స్క్రీన్లలో 65 రూపాయలు, మల్టీప్లెక్స్ థియేటర్లలో 100 రూపాయల పెంపునకు అనుమతి ఇచ్చింది. అలాగే బెన్ ఫిట్ షోలకు కూడా అనుమతి ఇచ్చిన ప్రభుత్వం ఈ నెల 12న అర్ధరాత్రి 1 గంటకు రాష్ట్రంలోని 23 ప్రాంతాల్లో బెన్ ఫిట్ షోకు అంగీకారం తెలిపింది. అంతేకాకుండా ఈ నెల 12 నుండి 18 వరకూ 6వ షో కింద ఉదయం 4 గంటలకు ప్రదర్శనకు అనుమతి నిచ్చింది.

# వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి

## సిఎం రేవంత్‌ని కలిసిన ద.మ.రైల్వే మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 9:** వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అరుణ్‌కుమార్ జైన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే లైన్ల అభివృద్ధి, కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకు సంబంధించి చర్చించుకున్నారు. గతంలో ప్రతిపాదించిన వికారాబాద్-కృష్ణా రైల్లే లైన్ అభివృద్ధిపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఎంతో కాలంగా నిర్లక్ష్యానికి గురైన ఈ మార్గాన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఉందని సిఎం సూచించారు. ఈ మార్గాన్ని పూర్తి చేస్తే పరిసర ప్రాంతాల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని సిఎం అభిప్రాయపడ్డారు. సమీప ప్రాంతాల్లో పరిశ్రమలను నెలకొల్పేందుకు వీలుంటుందన్నారు. రైల్వేలైన్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి,రవాణా శాఖ ప్రన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల చేతుల్లో డేటా పడకుండా చూడండి

## రాష్ట్ర ప్రభుత్వానికి మాజీ మంత్రి కెటిఆర్ వినతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 9:** ప్రజా పాలన దరఖాస్తులు రోడ్డుపై నిర్లక్ష్యంగా పడిపోవటంతో కెటిఆర్(ఎక్స్) ట్విట్టర్‌లో అసహనం వ్యక్తం చేశారు. ఇటీవల ప్రజల నుంచి స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తులు ప్రవేటు వ్యక్తులు నిర్లక్ష్యంగా పట్టుకెళ్తున్న వీడియోలను తాను తరచూ చూస్తున్నానని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో కోట్లాది మంది తెలంగాణ పౌరుల సున్నితమైన డేటా ఉందని, ఈ రహస్య డేటా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. ఎవరైనా మీకు ఫించన్,ఇల్లు,6 గ్యారంటీలలో ఏదైనా ఇస్తామని కాల్ చేస్తే ఓటీపీతో పాటు బ్యాంకు వివరాలను ఇవ్వవద్దని కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సిఎం భట్ట విక్రమార్క మాటలు విని అనవసరంగా డబ్బులు పోగొట్టుకోకండని సూచించారు.

# మేడారం తేదీలు ముంచుకొచ్చే!

- ఫిబ్రవరి 21 కన్నెపెల్లి నుండి సారలమ్మ
- పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు
- కొండాయి నుండి గోవిందరాజులు గద్దెపైకి రాక
- ఫిబ్రవరి 22న చిలకలగుట్ట నుండి కుంకుమభరణి రూపంలో గద్దెపైకి సమ్మక్క
- 23న భక్తుల మొక్కులు
- 24న దేవతలు తిరిగి వనప్రవేశం
- 28న మహాజాతర తిరుగుపండుగ నిర్వహణ



**మేడారం, ప్రభాతవార్త :** ముహూర్తం ముంచు కొస్తుంది. మహాశుద్ధపౌర్ణమిని పురస్కరించుకుని పున్నమి వెన్నెల రానే వస్తుంది. ఇంకా 40 రోజులే ఉంది. ముహూర్తం ఖరారు తేదీలు ఆరు నెలల ముందుగానే వెల్లడించారు. పనులు చేపట్టేందుకు గాను ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసేందు కోసం తెలిపారు. ప్రభుత్వం కూడా చేపట్టేందుకు రూ.75కోట్లను మంజూరు చేస్తూ తొందరగా పనులు చేపట్టి భక్తులకు అనుగుణంగా చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఫిబ్రవరి 21న కన్నెపెల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజు గద్దెపైకి రానున్నారు. 22న చిలకలగుట్ట నుండి గురువారం రోజున రాత్రి సమ్మక్క దేవత కుంకుమ భరణి రూపంలో గద్దెకు చేరుతుంది. ఈ క్రమంలో 23వ తేదీన భక్తులు దేవతలకు సమర్పించే మొక్కులను చెల్లించుకోవడం జరుగుతుంది. 24న దేవతలు గద్దెల పై నుండి వన ప్రవేశం చేస్తారు. మహాజాతర అనంతరం వారం రోజులకు సమ్మక్క, సారలమ్మ పూజారులు, 28వ తేదీన మహా జాతర తిరుగు పండుగను నిర్వహించ నున్నారు.

**పెరిగిన భక్తుల రద్దీతో జాతర ప్రాంగణాలు**

పెరిగిన భక్తుల రద్దీతో జాతర ప్రాంగణం అంతా కిటకిటలాడుతుంది. క్యూలైన్‌లను ఏర్పాటు చేసేందుకు దేవాదాయ శాఖ అధికారులు ప్రయత్నం చేస్తున్నప్పటికి అవకాశం లేకుండా పోతుంది. ఉన్నట్టుండి ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఒక్కసారిగా భక్తుల రావడంతో అధికారులకు వీలు కలుగకుండా పోతుంది. భక్తులు ముందు రోజున వచ్చినట్లు అయితే అధికారులు తమ ప్రయత్నాలలో నిమగ్నమై చేసేటట్లు వీలు కలుగుతుంది. జాతరకు ముందస్తుగానే మొక్కులు సమర్పించుకోవడంతో భక్తుల రద్దీని చూసి దేవాదాయ శాఖ అధికారులు, ఐటిడిఏ అధికారులు ముందస్తుగానే కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీవో అంకిత్ ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను చేశారు.

# గోవాలో మాజీమంత్రి మల్లారెడ్డి విన్యాసాలు

## దుబాయ్‌లో చిల్ అవుతున్న తలసాని శ్రీనివాస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 9:** మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సోషల్ మీడియా ఫాలోయింగ్ తగ్గట్టుగానే ఆయన కూడా కంటెంట్ ఇస్తూనే ఉంటారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రిలాక్స్ అవ్వడానికి ఎమ్మెల్యే మల్లన్న గోవాకు వెళ్లారు. కొంత మంది నేతలతో గోవాలో ఎంజాయ్ చేస్తూ వీడియోలు రిలీజ్ చేశారు. సముద్ర తీరంలో ఎంజాయ్ చేస్తూ కేరింతలు కొట్టారు. సముద్రంలో పారా స్లైడింగ్ చేస్తూ హుషారుగా కనిపించారు. అంతటితో ఆగకుండా అక్కడే బోటు నడిపి తెలుగు వాళ్లతో జై మల్లన్న అనిపించుకున్నాడు. ఆ వీడియోనే ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ఇక మరో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా కాస్త రిలాక్స్ అవ్వడానికి దుబాయ్ వెళ్లినట్లు తెలుస్తుంది. అక్కడ బీచ్‌లో దిగిన ఫోటోలు,అక్వేరియం దగ్గర దిగిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. మాజీ మంత్రులు ఇలా వెకేషన్‌ను ఎంజాయ్ చేయడంపై సోషల్ మీడియాలో పెద్ద చర్చ కూడా జరుగుతోంది.

# వ్యూహం సినిమాపై విచారణ నేటికి వాయిదా: హైకోర్టు

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** ఆ తెలంగాణ ప్రముఖ డైరక్టర్ రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కించిన వ్యూహం సినిమాకు ఇచ్చిన సెన్సార్ సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని కోరుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను తెలంగాణ హైకోర్టు నేటి(బుధవారం)కి వాయిదా వేసింది. మంగళవారం వాదనల సందర్భంగా విచారణను నేడు చేపట్టనున్నట్టు హైకోర్టు ప్రకటించింది. వ్యూహాం ట్రైలర్ విడుదల సయంలో దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతూ తనకు ఏపీ సీఎం జగన్ అంటే ఇష్టమని.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అంటే నచ్చరని పేర్కొన్నారని లోకేషన్ పిటిషన్‌లో తెలిపారు.

# సిఎం రేవంత్‌రెడ్డితో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి భేటీ

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే ,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి మంగళవారం మధ్యాహ్నం జూబ్లిహిల్స్ లోని రేవంత్‌రెడ్డి నివాసం కలిశారు. దాదాపు ఇరువై నిమిషాలు వారు మాట్లాడుకున్నారు. రాష్ట్రా రాజకీయాలు,తాజా పరిస్థితులపై వారు చర్చించినట్లు తెలుస్తోంది.

# విద్యుత్ కొరత లేకుండా సోలార్‌కు పెద్దపీట

## విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త :** తెలంగాణలో భవిష్యత్‌లో అవసరాలకు అనుగుణంగా విద్యుత్‌కు కొరత రాకుండా ఉండేలా సోలార్ ప్రాజెక్టులను పెద్ద మొత్తంలో వినియోగంలోకి తీసుకురావాలని విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క సూచించారు. హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి గృహ వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండా సోలార్‌ను ప్రోత్సాహకాలను అందించాలని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకునే వారికి రాయితీలు ఇస్తోందని వెల్లడించారు. ఒక కిలో వాట్స్ నుండి మూడు కిలో వాట్స్ వరకూ కిలో వాట్‌కు 18 వేల రూపాయల చొపువన సబ్సిడీ ఇస్తామని పేర్కొన్నారు. గృహ, వాణిజ్య భవనాలపై సోలార్ సిస్టం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ కార్యదర్శి రిజ్వీ తదితరులు పాల్గొన్నారు.

**రెవెన్యూ వ్యవస్థను కాపాడుకుందాం : మంత్రి పొంగులేటి**

**కొంపల్లి, ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చంద్రారెడ్డి గార్డెన్‌లో మంగళవారం రెవెన్యూ ఉద్యోగులు ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు తప్పిదాల వల్ల గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ కుప్పకూలిందని రెవెన్యూ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గత ప్రభుత్వంలోని కొందరు వ్యక్తులు రెవెన్యూ వ్యవస్థలోని కొన్ని లోపాలను అడ్డం పెట్టుకొని దోచుకున్నారన్నారు. రెవెన్యూ వ్యవస్థను గత పాలకులు అధ్వానంగా తయారుచేశారని ప్రజలకు అందుబాటులో ఉండే ముఖ్యమైన వ్యవస్థను గాలికి వదిలేసారన్నారు. ఎవరైతే రెవెన్యూ వ్యవస్థలో లోపాలను అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడినవారిని ఎవరిని కాంగ్రెస్ ప్రభుత్వం వదిలిపెట్టదన్నారు. రెవెన్యూ ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థలోని లోపాలను సరిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రెవెన్యూ వ్యవస్థలోని లోపాలను సరిచేసేందుకు ముఖ్యమ ంత్రి సారథ్యంలో సబ్ కమిటీ వేశామన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆనందం చూస్తుంటే గత ప్రభుత్వ పాలనకు ప్రస్తుత ప్రభుత్వ పాలనకు వ్యత్యాసం తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వంగ రవీందర్‌రెడ్డి, కె.గౌతమ్ కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సుధాకర్, ట్రేష రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీసీఎల్ఏ యూనిట్, ఆయా జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బిజపి మతతత్వ రాజకీయాలు తిప్పికొట్టండి

## బిఆర్ఎస్, ఎంఐఎం బలహీనతలు కాంగ్రెస్ గెలుపునకు ఆయుధాలు

## పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** బిజెపి మతతత్వరాజకీయాలను తిప్పికొడుతూ లౌకికశక్తులను కలుపుకొని లోకసభ ఎన్నికల్లో 17 ఎంపి స్థానాలు గెలుచుకునేందుకు బూత్‌లెవల్ కార్యకర్త నుంచి మొదలు కొని టిపిసిసి అధ్యక్షుల వరకు ఒకే జట్టుగా పనిచేయాలని అసెంబ్లీ ఫలితాల కంటే మెరుగైన ఫలితాలు పొందే అవకాశం ఉందని తెలంగాణ ఏఐసిసి ఇంచార్జీ దీపాదాస్ మున్షి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో టిపిసిసి అధికార ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా చాలా బలంగా వుందని మనం కష్టపడి పనిచేస్తే 17కు 17ఎంపిసీట్లు గెలిపించేందుకు ప్రజలు కూడా అభిమానం చూపుతున్నారని ఆమె తెలిపారు. బిఆర్ఎస్,ఎంఐఎం బలహీనతలు మన గెలుపుకు ఆయుధాలుగా వాడుకోవాలని దానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో కార్యచరణ రూపొందించుకోవాలని ఆమె సూచించారు.

గాంధీభవన్‌లో ఏఐసిసి ఇంచార్జీ దీపాదాస్ మున్షీకి రాష్ట్రరవాణశాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ సన్మానం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో సన్నద్ధతపై ఆయన మున్షీతో చర్చించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాలపై సోమవారం జరిపిన రివ్యూను దీపాదాసుకు పొన్నం వివరించారు.

# మంత్రి కోమటిరెడ్డిని పరామర్శించిన మల్లు రవి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** హైటెక్ సిటీ యశోద ఆసుపత్రిలో గొంతుకు సంబంధిత సమస్యలపై ఆసుపత్రిలో చేరిన మంత్రి కొమటిరెడ్డిని మంగళవారం టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి పరమార్శించారు. వైద్యులు బాలసుబ్రమ్మాణ్యం,చిన్నబాబు,యూనిట్ హెడ్ సునీల్ లను చికిత్స జరుగుతున్న విషయాలను రవి అడిగి తెలుసుకున్నారు. వెంకటరెడ్డి త్వరగా కోలుకొని వెంటనే ప్రభుత్వసేవలలోకి రావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# బకాయిలు రూ.930 కోట్లు చెల్లించకుంటే కరెంట్ నిలిపేస్తాం

## తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు షాక్ ఇచ్చిన ఎన్టీపిసి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణకు విద్యుత్ పంపిణీ సంస్థలకు నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) షాక్ ఇచ్చింది. విద్యుత్‌ను సరఫరాను చేసినందుకు గాను బకాయిలు పడిన 930 కోట్ల రూపాయలను చెల్లించాలని విద్యుత్ పంపిణీ సంస్థలకు ఎన్టీపీసీ నోటీసులు జారీ చేసింది. ఈ బకాయిలను ఈ నెల 18వ తేదీ లోగా చెల్లించాలని, లేకుంటే కరెంట్ సరఫరాను నిలిపివేస్తామని హెచ్చరించింది. విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన జన్‌కోల నుండి కొనుగోలు చేసిన కరెంటుకు సంబంధించిన బిల్లులను నిర్దేశిత గడువులోగా చెల్లించకుండా ఉన్నట్లయితే ఆయా రాష్ట్రాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయాలని కేంద్రం స్పష్టమైన నిబంధనలు గతంలోనే అమల్లోకి తెచ్చింది. లేట్ పేమెంట్ సర్‌చార్జ్ రూల్స్ కింద విద్యుత్‌ను నిలిపివేయాల్సి ఉంటుంది. ఎన్టీపీసీ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు పెండింగ్ బకాయిలను చెల్లించాల్సిందిగా స్పష్టం చేసింది. అలా చెల్లించని పక్షంలో ఈ నెల 18వ తేదీ అర్ధరాత్రి నుండి కరెంట్ సరఫరాను నిలిపివేయనున్నట్లు నోటీసులోలన పేర్కొంది. గడువులోగా విద్యుత్ బకాయి లను చెల్లించేందుకు తెలంగాన విద్యుత్ పంపిణీ సంస్థలు చర్యలు చేపట్టినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

# కేంద్రంలో మళ్లీ మోడీ ప్రభుత్వమే

## బండిని బంపర్ మెజారిటీతో గెలిపించండి

## మధ్యప్రదేశ్ మాజీ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్



**కరీంనగర్,ప్రభాతవార్త:** కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ లాంటి పోరాట యోధుడిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో ఎంపీగా గెలిపించాల్సిన అవసరం ఉందని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 14 శాతంపైగా ఓట్లు వచ్చాయని, ఒక సీటు నుండి 8 ఎమ్మెల్యే సీట్లను గెలిపించారని శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. అదేమాదిరిగా పార్లమెంట్ ఎన్నికల్లో 10కిపైగా ఎంపీ సీట్లను గెలిపించి బీజేపీ సత్తా చాటాలని కోరారు. సంకల్పముంటే సాధించడం పెద్ద కష్టమేమీ కాదనే విషయాన్ని గుర్తుంచుకుని ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్‌లో ఓ ప్రైవేట్ హోటల్లో జరిగిన బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఆరెపల్లి మోహన్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ప్రతాప రామకృష్ణ, దూది శ్రీకాంత్ రెడ్డితోపాటు రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రామదేవి, జిల్లా ఇంచార్జిలు మీసాల చంద్రయ్య, మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివరాజ్ సింగ్ మాట్లాడుతూ.. కరీంనగర్‌కు రావడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. దేశమంతా చర్చించుకునేలా చేసిన గొప్ప నాయకుడు బండి సంజయ్ అని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించనంత మెజారిటీ గెలిపించి చరిత్ర సృష్టించాలని కోరుకుంటున్నానని అన్నారు. బీజేపీ చరిత్రలో ఇంతవరకు రాష్ట్రమంతా పాదయాత్ర చేసిన నాయకుడు బండి సంజయ్ తప్ప ఎవరూ లేరన్నారు. భారతదేశాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవిశ్రాంతంగా పనిచేస్తున్నారని వక్కనించారు. ఆర్థిక ప్రగతిలో ప్రపంచంలోనే భారతన 5వ స్థానానికి చేర్చారన్నారు. త్వరలోనే అగ్రభాగాన నిలిపి భారత్‌ను విశ్వగురుగా మార్చబోతున్నారని స్పష్టం చేశారు. ఈనెల 22న దేశమంతా రామమయం కాబోతోందన్నారు. దివ్యమైన భవ్యమైన రామమందిరాన్ని పున: ప్రతిష్ట చేసుకోబోతున్నామని, ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ కార్యకర్తల పార్టీ అని, నాకు ముఖ్యమంత్రిగా పనిచేసే అకవాశం బీజేపీ కల్పించినందునే లాడ్లీ బెహన్ యోజన, లాడ్లీ లక్ష్మీ వంటి బ్రుహత్తరమైన పథకాలను ప్రవేశపెట్టే కలిగే అవకాశం కలిగిందన్నారు. ఆడపిల్లలను లక్ష్మీగా భావించి, వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడంతో పాటు చదివించే అవకాశం కలిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సైతం మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ఇంటింటికి మరుగుదొడ్లు, జన్ ధన్ ఖాతాలు, పేదలకు ఇండ్లు నిర్మాణం వంటి కార్యక్రమాలు అందులో భాగమేనన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి కేంద్రంలో ముచ్చటగా మూడోసారి మోడీ ప్రభుత్వం ఏర్పాటు కాబోతోందన్నారు. ఒక్కో పోలింగ్ బూత్ అధ్యక్షుడు తన పరిధిలోని బూత్ నుండి కనీసం 20 మందిని సభ్యులు చేర్పించాలన్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా పార్టీ సంస్థాగతంగా బలంగా ఉంటే గెలుపు సులభమన్నారు. మధ్యప్రదేశ్‌లో దిగ్విజయ్ సింగ్ ప్రభుత్వాన్ని ఓడించి బీజేపీని అధికారంలోకి తీసుకురాగలిగామని గుర్తు చేశారు. ప్రతి కార్యకర్తను ఆప్యాయంగా పలకరిస్తే భుజనా వేసుకుని పనిచేస్తారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంగా చేసుకుని అవినీతికి పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రజలు ఇంటికి పంపించారని ఎద్దేవా చేశారు. జాతీయ పార్టీ పెట్టి రాజకీయాలు చేసిన బీఆర్ఎస్ చివర అక్కడా, ఇక్కడా, ఎక్కడా కాకుండా పోయిందన్నారు. బండి సంజయ్ లాంటి పోరాట యోధుడిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో ఎంపీగా గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 14 శాతంపైగా ఓట్లు వచ్చాయన్నారు. ఒక సీటు నుండి 8 ఎమ్మెల్యే సీట్లను గెలిపించారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీ సత్తా చాటండి దాదాపు 10 సీట్లు గెలిచే అవకాశముందన్నారు. సంకల్పముంటే సాధించడం పెద్ద కష్టమేమీ కాదనే విషయాన్ని గుర్తుంచుకుని ప్రజల్లోకి వెళ్లండన్నారు.

# జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో అక్రమాలపై విచారణ

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త :** తెలంగాణలోని కొన్ని జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో (డిసిసిబి) రుణాల మంజూరులో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని వ్యవసాయ మంత్రి టి నాగేశ్వరావు చెప్పారు. ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో సహకార బ్యాంకుల పనితీరుపై మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సరైన తనఖా లేకుండా కొన్ని డిసిసిబిలు రుణాలు మంజూరు చేయడంతో వాటి రికవరీలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు.

రైతుల పంట రుణాల పునరుద్ధరణ, రుణ మాఫీకి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళతానని చెప్పారు. సుపరిపాలన, నిరర్థక ఆస్తుల నియంత్రణ తదితర అంశాల్లో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే కరీంనగర్ డిసిసి, చొప్పదండి పిఎసిఎస్‌లకు వరుసగా అవార్డులు వస్తున్నాయని వెల్లడించారు. దీన్ని పురస్కరించుకుని మూడంచెల సహకార వ్యవవస్థ, సహకార సంఘాల కంప్యూటీకరణ, ఆర్థిక పరిస్థితులు తదితర వాటిపై చర్చించారు. ఈ సమావేశంలో ఎపెక్స్ బ్యాంక్ ఎండి ఎన్ మురళీధర్, జిఎం సురేఖ, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**వ్యవసాయ మంత్రితో రైతు ప్రతినిధుల భేటీ**

వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో రైతు ప్రతినిధులు భేటీ అయ్యారు. సచివాలయంలో మంగళవారం మంత్రిని కలిసి వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా రైతు బంధు, ధరణి పోర్టల్, సాయిల్ హెల్త్ కార్డులు, రుణాల మాఫీ, కౌలు రైతులకు పెట్టుబడి సాయం, కల్తీ విత్తనాలు తదితర వాటిలో ఎదురవుతున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భూసార పరీక్షలు ఆధారంగా పంటల సాగు మీద దృష్టి సారించడం ద్వారా రసాయన ఎరువుల వాడకం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని వివరించారు. భూసార పరిరక్షణకు అవసరమైన విధంగా నేల భౌతిక, రసాయన గుణాలు మెరుగుపడుతుందని రైతులు తమ అనుభవాలను తెలిపారు. అలాగే మల్టీ లేయర్ క్రాపింగ్ ద్వారా స్థిరమైన ఆదాయం సంవత్సరం పొడవునా లభించనుందని వెల్లడించారు. మంత్రిని కలిసిన వారిలో జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, తెలంగాణ కిసాన్ సెల్ అధ్యక్షుడు అవినాష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఇక నుంచి మీరే నాకు అమ్మ..నాన్న..

సూపర్‌స్టార్ మహేష్‌బాబు తాజా చిత్రం గుంటూరు కారం.. జనవరి 12న గ్రాండ్‌గా రిలీజ్‌కు సిద్ధమైంది.. అభిమానులు తమ అభిమాన హీరోని స్వాగతించటానికి సిద్ధమయ్యారు. ప్రస్తుతం ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. తాజాగా గుంటూరు కారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను గుంటూరులో ఘనంగా నిర్వహించారు. ఈచిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీలీలతోపాటు మీనాక్షిచౌదరి మరో హీరోయిన్‌గా నటిస్తోంది.. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సూపర్‌స్టార్ మహేష్‌బాబు మాట్లాడారు..మీ రెప్పుడూ నా గుండెల్లో ఉంటారని, సంక్రాంతి నాకు, నాన్నగారికి బాగా కలిసొచ్చిన పండుగ అని అన్నారు. ఆ సీజన్‌లో మా చిత్రాలు విడుదలయితే అది బ్లాక్‌బస్టరే అన్నారు..

## 'గుంటూరు కారం' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఫ్యాన్స్‌నుద్దేశించి మహేష్‌బాబు




ఈ దఫా కూడ అదే రిపీట్ అవుతుందన్నారు.. కానీ ఇపుడు నాన్నలేరని, ఆయన నా సినిమాలు చూసి రికార్డులు, కలెక్షన్ల గురించి చెబుతుంటే ఆనంద పడేవాడినని అన్నారు. ఫోన్‌కాల్ కోసం ఎదురుచూసేవాడినని అన్నారు.. ఆ సంగతులన్నీ మీరు చెప్పాలంటూ.. ఇక నుంచి మీరే నాకు అమ్మ,..నాన్న..అంటూ. మహేష్ ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, గుంటూరు కారం సినిమాకు సంబంధించిన ఈ వేడుక గుంటూరులో జరగటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంత మంది అభిమానులను చూస్తూ ఉంటే సంక్రాంతి సక్సెస్ చాలా అందంగా కన్పిస్తోందన్నారు. ఈసినిమాకు నిర్మాతలుగా ఉన్న చిన్నబాబుగారు, అలాగే వంశీ మంచి నిర్మాతలుగా ఇండస్ట్రీలో గుర్తింపు అందుకుంటున్నారని అన్నారు. ఒక నిర్మాతగా వరుసగా సక్సెస్‌లుచూడటం అంత సాధారణమైన విషయం కాదన్నారు. రీసెంట్‌గా వచ్చిన మ్యాడ్ సినిమాతో కూడవాళ్లకు మంచి సక్సెస్ వచ్చిందని తెలిపారు. ఇక మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస ఆ బ్యానర్‌కు వెనకాల ఆయన సపోర్ట చేస్తూ సక్సెస్‌లో భాగంగా అయినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఆ సక్సెస్‌ను మేం కూడ ఎంజాయ్ చేస్తున్నామని తెలిపారు.. కేవలం సాంగ్స్ మాత్రమే కాదని, ఈసినిమాలో ప్రతి సీన్ చాలా బాగా వచ్చిందన్నారు. రీసెంట్‌గా త్రివిక్రమ్‌గారు కొన్ని సీన్స్ చూపించారని, వాటిని చూస్తే అందులో ఇచ్చిన బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కూడ చాలా బాగా వచ్చిందన్నారు.. సంక్రాంతికి త్రివిక్రమ్‌గారు వదులుతున్న గుంటూరుకారమే.. మహేష్‌బాబు సిద్ధంగా ఉండండి అని అన్నారు. ఈ సంక్రాంతికి పెద్ద పండుగ అన్నారు. ఈనెల 12న గుంటూరు కారం గుంటూరువారికి మాత్రమే కాదని, తెలుగు ప్రేక్షకులకు మంచి ఎంటర్‌టైన్‌మెంట్ ట్రీట్ అన్నారు. ఒక బ్లాక్ బస్టర్ సినిమా రాబోతోంది అని దిల్‌రాజు అన్నారు.

## అల్లు స్నేహారెడ్డి పికాబు ప్రెసెంట్ ఫైర్ ఫ్లైకార్నివాల్



వ్యాపార రంగాల్లో ఎపుడూ ముందుండే అల్లు కుటుంబం నుంచి అల్లు స్నేహారెడ్డి స్థాపించిన పికాబు సంస్థ సమర్పిస్తున్న ఫైర్ ఫ్లై కార్నివాల్‌ను జనవరి 20న ఎన్‌కన్వెన్షన్‌లో నిర్వహించనున్నారు. ఈ ఫ్యామిలీ కార్నివాల్ గ్రాండ్‌గా చేయటం కోసం పికాబు సంస్థ టాప్ స్టిచ్ సంస్థతో జతక ట్టింది.. ఈ కార్నివాల్‌లో షాపింగ్ ఎంజాయ్ మెంట్ ఆక్టివిటీస్ , వంటకాలు, లైవ్ మ్యూజిక్‌తో ఆకట్టుకునేలా ఏర్పాటు చేశారు. ఈ ఈవెంట్ ఈనెల 20న ఎన్‌కన్వెన్షన్ మాదా పూర్‌లో ఈనెల 20న ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది

## హన్సిక మూవీ '105' నుంచి లిరికల్ సాంగ్



హన్సిక హీరోయిన్‌గా రాజు దుస్సా దర్శకత్వంలో రుద్రాక్ష్ సెల్యూలాయిడ్స్, మాంక్ ఫిలిమ్స్ సంయుక్తంగాబొమ్మక్ శివ నిర్మాతగా వస్తున్న సినిమా 105 మినిట్స్.. గతంలో విడుదలైన మోషన్ పోస్టర్ ఆకట్టుకోగా, ఈసినిమాకు సంబంధించిన ఫస్ట్‌లిరికల్ విడుదలైంది... మునుపెన్నడూ లేని విధంగా తొలిసారిగా సింగిల్ షాట్, సింగిల్ క్యారెక్టర్ మూవీగా ఈసినిమా మన ముందుకు వస్తోంది...

**విక్టరీ వెంకటేష్ 75వ చిత్రం సైంధవ్.. శైలేష్ కొలను దర్శకత్వం వహించారు.. సంక్రాంతి కానుకగా ప్రేక్షకులముందుకు రాబోతోంది... ఇప్పటికే టీజర్, పాటలు, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత వెంకట్ బోయినపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.. ఈచిత్రం జనవరి 13న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈనేపథ్యంలో దర్శకుడు శైలేష్ కొలను మీడియాతో మాట్లాడారు.**

## 'సైంధవ్' అద్భుతంగా ఉంటుంది: శైలేష్ కొలను

**ఈచిత్రం ఎలా స్టార్ట్ అయ్యింది?**
హిట్ 2 తర్వాత నిర్మాత వెంకట్‌ఆరు, వెంకటేష్‌గారిని కలవమని చెప్పారు.. వెంకటేష్ గారిని కలిశాను.. సినిమా బాగా తీశానని అభినందించారు. మొదటి కలిసినపుడు అసలు సినిమా గురించి మాట్లాడలేదు.. జనరల్ లైఫ్ గురించి సరదాగా మాట్లాడుకునేవాళ్లం.. రెండు మూడు మీటింగ్స్‌లో మా మధ్య మంచి బాండ్ ఏర్పడింది.. తర్వాత కలిసి ఒక సినిమా చేస్తే బాగుంటుంది కదా..అని ఇద్దరికీ అన్పించింది.. తర్వాత ఐడియాను డెవలప్‌చేసి పూర్తిస్క్రిప్టుగా చెప్పా ను.. కథ మొత్తం విని ఓ హగ్‌ఇచ్చి ఇది చేస్తున్నాం..అని అన్నారు.

**హిట్‌తో రెండు విజయాలు అందుకున్నారు కదా.. దీంతో హ్యాట్రిక్ కొట్టాలనే ఒత్తిడి ఉందా?**



నేను ఎపుడూ ఒత్తిడి తీసుకోను.. నిజాయితీగా సినిమాలు తీసుకుంటూ వెళ్లటమేనా దృష్టి ఉంటుంది. జయాపజయాలు గురించి కాకుండా జర్నీని ఆస్వాదించే తత్త్వం నాది.. ఒక ప్రాసెస్‌ను ఫాలో అవుతూ నిజాయితీగా సినిమా తీస్తే కచ్చితంగా సినిమా విజయం సాధిస్తుందని నమ్ముతాను.. సైంధవ్ కూడ అదే అభిరుచితో చేశాను.

**వెంకటేష్‌గారి 75వ చిత్రం కదా.. ఆ ఒత్తిడి ఉందా?**
మొదట లేదు.. గత వారం రోజులుగా ఉంది.. ఈవెంట్స్‌లో వెంకటేష్‌గారి ఏవీలు చూస్తున్నపుడుఇంత అద్భుతమైన జర్నీ ఉన్న హీరోతో సినిమా చేశామా? అనే టెన్షన్ వస్తుంది.. నిజానికి ఈ ఒత్తిడి వెంకటేష్‌గారు మా వరకూ తీసుకురాలేదు. అంత చక్కగా మాతో కలిసిపోయారు. సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాం.. వెంకటేష్‌గారి 75వ చిత్రం ఎలా ఉండాలో అలా చేశాం.. అందరినీ నచ్చేలా తీర్చిదిద్దాం

**ఆర్య, ఆండ్రియా, రుహాని ఇలాంటి ప్రముఖ తారాగణం తీసుకోవటానికి కారణం?**
ఇందులో ప్రతిపాత్ర ఒక విషయాన్ని కమ్యూనికేట్ చేస్తుంది.. ఆ కమ్యూనికేటషన్ వైడర్ ఆడియెన్స్‌కి చేర్చాలి.. అరుదైన వ్యాధితో బాధపడుతున్న వారి పోరాటానికి బలమైన గొంతుల లేదు.. రూ.17కోట్ల ఇంజక్షన్ కోసం తపనపడే పేరెంట్స్ గురించి, వారి పోరాటం, గురించి మనకు పెద్దగా అవగాహన లేదు. అలాంటి అవగాహన తెప్పించాలనే వైడర్‌గా కమ్యూనికేట్ చేసే నటులు కావాలి.. అలాంటి గొప్ప ఉద్దేశ్యంతో కథ నచ్చి వారు ఇందులో భాగమయ్యారు.. ముఖ్యమైన క్యామియో రోల్స్‌లో కన్పిస్తారు..

**ఇందులో ఎక్కువగా నైట్ సీక్వెన్సులు ఉన్నాయని అన్పిస్తోంది?**
అవును..ఈ కథ దాదాపు 70శాతం నైట్ జరుగుతుంది.. వెంకటేష్‌గారికి ఇది ముందే చెప్పాను..వెంకటేష్‌గారు, పాప, శ్రద్ధా శ్రీనాథ్ పాత్రలు ఆసక్తికరంగా పరిచయమవుతూ కథ చాలా హాయిగా మొదలవుతుంది.. 15 నిముషాల తర్వాత ప్రేక్షకులు తలతిప్పుకోలేరు.. అంత ఉత్కంఠభరితంగా ఉంటుంది.

**ఈచిత్రం ఇంద్రప్రస్థ సిటీ గురించి చెప్పండి?**
డ్రగ్ కార్టెల్స్, గన్ బిజినెస్, ఇలా పెద్ద స్కేలలో ఇందులో కథ జరుగతుంటుంది.. ఈ కథ సముద్రతీరంలో జరగాలి... వైజాగ్‌లో ఇంత పెద్ద కార్యకలాపాలు జరుగుతాయంటే నమ్మశక్యంగా ఉండదు.. ముంబైలో పెట్టుకుంటే నేటివిటీ పోతుంది.. అందుకే ఇంద్రప్రస్థ అనే ఫిక్షన్‌ల టౌన్‌ను క్రియేట్ చేశాం..

**సైంధవ్2 ఉంటుందా?**
హిట్ 1ని ప్రేక్షకులు ఇష్టపడ్డారు కాబట్టి హిట్ 2 తీశాం.. సైంధవ్‌ను ప్రేక్షకులు ఇష్టపడితే తప ్పకుండా పార్ట్2 చేస్తామనే నమ్మకం ఉంది.. పార్ట్2 చేసే అవకాశం ఉన్న కథ ఇది.. ప్రేక్షకులు కోరకుంటే తప్పకుండా వెంకటేష్‌గారు నేను కలిసి సైంధవ్2 చేస్తాం.



న్యూ ఫొటో షూట్
తమన్నా

## తప్పకుండా విజయం సాధిస్తుంది:

### 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' ఫస్ట్‌లుక్ లాంచ్‌లో దిల్‌రాజు

ప్రముఖ హాస్యనటుడు వెన్నెల కిశోర్, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రల్లో రైటర్ మోహన్ ఓ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ రూపొందుతోంది.. శ్రీగణపతి సినిమాస్ బ్యానర్‌పై లాస్యరెడ్డి సమర్పణలో వెన్నెపూస రమణరెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రానికి శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ అనే ఆసక్తికరమైన టైటిల్‌ను పెట్టారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు కూడ ముఖ్యఅతిథిగా హాజరై ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు..



దిల్‌రాజు మాట్లాడుతూ, ఈ వేడుకకు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. టైటిల్ ఆకట్టుకుంటోంది.. 24 మంది డైరెక్టర్లతో ఒక టైటిల్‌ని లాంచ్ చేయటం చాలా అరుదు అని అన్నారు. సినిమాలో సరికొత్త వైబ్ కన్పిస్తోందని అన్నారు. మంచి వినోదం ఉంటుందని, నమ్మకం కలుగుతుందన్నారు. ఈచిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు.. అనన్య నాగళ్ల మాట్లాడుతూ, ఇంతమంది మధ్య మా సినిమా ఫస్ట్‌లుక్ విడుదల కావటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రం ఒక పజిల్ లాంటిదని అన్నారు.. ఏం జరుగుతోందనే క్యూరియాసిటీ ఉంటుందన్నారు. దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారని తెలిపారు. చాలా మంచి నిర్మాణ విలువలతో తీసిన చిత్రమన్నారు. ఫన్‌తో కూడిన చిత్రమన్నారు. దర్శకుడు రైటర్ మోహన్‌మాట్లాడుతూ, ముందుగా 24 మంది దర్శకులకు ధన్యవాదాలు అని అన్నారు. వెనె ్నల కిశోర్‌గారు ప్రధాన పాత్రలో నటించారని తెలిపారు.. ఆద్యంతం ఫన్నీగా థ్రిల్లింగ్‌గా ఉంటుందన్నారు.. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజేష్ రామ్‌బాల, నాగ మహేష్ తదితరులు మాట్లాడారు.

**అక్కినేని నాగార్జున తాజా చిత్రం నా సామిరంగ.. ఆషిక రంగనాద్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి హైబడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరోయిన్‌గా ఆషిక రంగనాధ్ మీడియాతో మాట్లాడారు..**

## ఇది నా అదృష్టం

**దర్శకుడు విజయ్ బిన్నీ ఈప్రాజెక్టు గురించి చెప్పినపుడు ఎలా అన్పించింది?**
చాలా సర్‌ప్రైజ్ అయ్యాను.. ఇలాంటి న్యూకమ్మర్‌కి నాగార్జునగారు లాంటి బిగ్‌స్టార్‌తో నటించే అవకాశం రావటం నా అదృష్టం.. ఇందులో వరాలు అనే పాత్రలో కన్పిస్తాను. నా పాత్రకు చాలా మంచి ప్రాధాన్యత ఉంటుంది... రెండు వేరియేషన్స్‌లో నాపాత్ర కన్పిస్తుంది.. పాత్రపై చాలా నమ్మకంగాఉన్నాను... తప్పకుండా వరాలు పాత్ర అందరికీ అలరిస్తుందనే నమ్మకం ఉంది.



**మీ పాత్రలో మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏంటి?**
వరాలు చాలా స్వంత్ర భావాలు కలిగిన అమ్మాయి. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో కథానాయికల పాత్రలు కొంచెం సున్నితంగా ఉంటాయి.. కానీ వరాలు పాత్ర మాత్రం రెబల్.. సినిమా చూసిన తర్వాత అమ్మాయి అంటే ఇలా ఉండాలనే భావన కలిగించే పాత్ర ఇది.. అలాంటి పాత్ర చేయటం చాలా ఎక్స యిటింగ్‌గా అన్పించింది.. నా సామిరంగ తెలుగుదనం ఉట్టిపడే పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్.. తప్పకుండా అందరినీ అలరిస్తుంది.

**నాగార్జునగారితో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**
నాగార్జునగారితో వర్క్‌చేయటం అద్భుతమైన అనుభూతి... ఆయన చార్మింగ్, అమేజింగ్ పెర్ఫార్మర్.. అలాంటి పెద్దస్టార్‌తో పనిచేయటం నిజంగా నా అదృష్టం... నాగార్జునగారు చాలా స్వీట్ పర్సన్. అంత పెద్దస్టార్ ఉన్న ఈచిత్రలో వరాలు లాంటి అద్భుతమైన పాత్ర దక్కటం చాలా లక్కీగా ఫీలవుతున్నాను..

**ఇందులో నాగార్జునగారి పాత్రకు, మీ పాత్రకు మధ్య రొమాంటిక్ కెమిస్ట్రీ ఎలా ఉంటుంది?**
నాగార్జునగారు రొమాంటిక్ హీరో... ఈచిత్రంఒల కూడ కథకు అనుగుణంగా మా పాత్రల మధ్య మంచి రొమాంటిక్ సీన్స్ ఉంటాయి... అలాగే అందులో అల్లరి నరేష్, రాజ్‌తరుణ్ గార్ల పాత్రలకు కూడ ప్రత్యేకమైన రొమాంటిక్ స్టోరీస్ ఉంటాయి..పాత్రలన్నీ చాలా అందంగా తీర్చిదిద్దారు.. ఇందులో నరేష్, రాజ్‌తరుణ్‌తో చాలా మంచి కాంబినేషన సీన్స్ ఉన్నాయి... అవన్నీ ప్రేక్షకులకు చక్కని వినోదాన్ని పంచుతాయి..

**ఆస్కార్ విజేత కీరవాణిగారితో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**
కీరవాణిగారు స్వరపరిచిన మగధీర, బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ ఇలా అనేక చిత్రాలు చూశాను.. ఆయన పాటలు విన్నాను. ఆయన లాంటి పెద్ద స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ సినిమాలో భాగం కావటం ఆనందంగా ఉంది..

**దర్శకుడు విజయ్ బిన్నీ గురించి?**
విజయ్ బిన్నీగారు కొత్త దర్శకుడిగా అన్పించలేదు.. చాలా అనుభవం ఉన్న దర్శకుడిగా సినిమాను తీర్చిదిద్దారు.. ఆయన నిర్ణయాలను చాలా త్వరగా తీసుకుంటారు. అలాగే ప్రతివఙషయంపై క్లారిటీ ఉంటుంది.

**తెలుగు కల్చర్ ఎలా అన్పించింది?**
తెలుగు, కన్నడ కల్చర్స్ సిమిలర్‌గానే ఉంటాయి.. తెలుగు భాష మాత్రం నాకు కొత్త రైటర్స్, డైరెక్షన్ డిపార్ట్‌మెంట్ చాలా హెల్ప్‌చేశారు.. వాయిస్ నోట్స్‌ని బాగా ప్రాక్టీసు చేశాను. ఈ ప్రక్రియను చాలా ఎంజాయ్ చేశాను.

**ఎలాంటి పాత్రలు చేయటానికి ఇష్టపడతారు?**
గ్లామర్‌తోపాటు పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉండే చిత్రాలు చేయటానికి ఇష్టపడతాను.. అలాగే పీరియాడిక్ ఫిల్మ్ చేయాలనే డ్రీమ్ ఉంది.. ఏదో ఒక రోజు రాజమౌళిగారి సినిమాలో భాగం కావాలని బలంగా కోరుకుంటున్నాను.(నవ్వుతూ)

## విజయ్ దేవరకొండచే 'కన్యాకుమారి' టీజర్

ఆనంద్ దేవరకొండ హీరోగా పుష్పక విమానం సినిమాను రూపొందించి ప్రతిభ గల దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు దామోదర. ఆయన ప్రస్తుతం రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై దర్శక, నిర్మాతగా కన్యాకుమారి సినిమాను తెరకెక్కించారు.. గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ హీరోహీరోయిన్లుగా నటించారు. సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటోంది.. టీజర్‌ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. టీజర్ చాలా బాగుందని ప్రశంసించిన ఆయన ఈచిత్రం టీంకు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు.. తను అనుకున్న విషయాన్ని ముఖం మీద చెప్పే శ్రీకాకుళం అమ్మాయి కన్యాకుమారి పెళ్లి చూపులకు వచ్చిన అబ్బాయిని నీది సిగ్గు కదా.. అని అడిగే బెరుకులేని యువతి.. అందానికి ఊర్లో అబ్బాయిలు వెంటపడితే చెంపచెళ్లుమన్పిస్తుంటుంది.. యూనిక్ కాన్సెప్ట్‌తో పుష్పక విమానం సినిమాను రూపొందించిన దామోదర తన రెండో ప్రాజెక్టుతో మంచి విలేజ్ డ్రాప్ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కించినట్టు తెలుస్తోంది.. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.



## 'కొత్త రంగుల ప్రపంచం'

30 ఇయర్స్ పృధ్వీ దర్శకత్వంలో వస్తున్న సినిమా కొత్త రంగుల ప్రపంచం.. క్రాంతి, శ్రీలు హీరోహీరోయిన్లుగా పరిచయం అవుతున్నారు. ఈసినిమా ఈనెల 20న విడుదల కానుంది... గతంలో రిలీజ్ అయిన టీజర్,సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది.. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌గారిచే రిలీజ్ అయిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో క్రాంతి మాట్లాడుతూ, ఈసినిమాలో నాకు చాలా మంచి రోల్ ఇచ్చారన్నారు. హీరోగా మంచి




అవకాశం ఇచ్చిన పృధ్వీరాజ్‌గారికి కృతజ్ఞతలు అని అన్నారు. హీరోయిన్ శ్రీలు మాట్లాడుతూ, నన్ను హీరోయిన్‌గా ఎంపికచేసి సినిమా తీసినందుకు థాంక్స్ అని మేకర్స్‌కు తెలిపారు.
.దర్శకుడు పృధ్వీరాజ్ మాట్లాడుతూ, నన్ను ఇన్నాళ్లు ఆర్టిస్టుగా ఎంతో ఆదరించారని, ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నానని అన్నారు. కొత్త రంగుల ప్రపంచం అంటే ముందే చెప్పానని, కొత్తవాళ్లు కంప్లీట్‌గా కొత్త హీరో, హీరోయిన్, దర్శకుడు ఇలా అంతా కంప్లీట్‌గా కొత్తవారితో చేసిన చిత్రమ న్నారు.. మంచి ప్రోడక్ట్‌తో మీముందుకు వస్తున్నామన్నారు. కచ్చితంగా ఈసినిమా మంచి సక్సెస్ అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు.అందరూ కష్టపడి పనిచేశారని తెలిపారు.. ఈనెల 20న సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోందని అన్నారు.

# మహిళా వ్యోమగాముల గైనకాలజిస్ట్..




**పెగ్గీ విట్సన్.. 665 రోజులు అంతరిక్షంలో ఉండి.. ఎక్కువ రోజులు రోదసీలో గడిపిన తొలి మహిళగాచరిత్ర సృష్టించారామె. మరి, ఓ మహిళగా ఆమె నెలల తరబడి అంతరిక్షంలో ఎలా ఉన్నారు? ముఖ్యంగా ఆ సమయంలో తన నెలసరిని ఎలా మేనేజ్ చేసు కున్నారు? అంటే.. అందులో డాక్టర్ వర్షా జైన్ పాత్ర కూడా కీలకమే అని చెప్పచ్చు.**

వైద్య విద్యే అయినా అందరిలా కాకుండా విభిన్న మార్గాన్ని ఎంచుకున్నారు వర్ష. అంతరిక్షంలో నెలల తరబడి గడిపే మహిళా వ్యోమగాముల నెలసరి సమస్యలపై పరిశోధనలు చేస్తూ.. వాటికి తగిన పరిష్కార మార్గాలు సూచిస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గాల్ని అన్వేషిస్తున్నారు. అందుకే ఆమెను ప్రపంచమంతా 'స్పేస్ గైనకాలజిస్ట్'గా కొనియాడుతోంది. మరి, ఇలాంటి విభిన్న కెరీర్‌ను ఎంచుకోవాలన్న ఆలోచన అసలు వర్షకు ఎలా వచ్చిందో తెలుసుకుందాం రండి..

**స్పేస్‌లోకి వెళ్తే ఏమవుతుంది ?....** మనం ఒక ప్రాంతంలో నివసిస్తున్నప్పుడు అక్కడి వాతావరణానికి తగినట్లుగా ఒక స్థిరమైన జీవనశైలిని అలవాటు చేసుకుంటాం. అదే మనల్ని ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంచుతుంది. అదే దీని కంటే భిన్నమైన వాతావరణంలోకి వెళ్లినప్పుడు ఆరోగ్యపరంగా, ఫిట్‌నెస్ పరంగా పలు సమస్యలు ఎదురవుతుంటాయి. ముఖ్యంగా కొంతమంది మహిళల విషయంలో నెలసరికి సంబంధించిన సమస్యలూ తలెత్తుతుంటాయి. మరి, భూమ్మీద ప్రాంతాలు మారితేనే ఇలాంటి ప్రతికూల పరిస్థితుల ఎదురైతే.. ఇక్కడికి పూర్తి భిన్నమైన వాతావరణం ఉండే అంతరిక్షంలోకి వెళ్లినప్పుడు పరిస్థితి ఎలా ఉంటుంది? ఇలాంటి భార రహిత స్థితిలో పలు అనారోగ్యాలే కాదు. శరీరంలోని రక్తం వ్యతిరేక దిశలో ప్రవహించడం వల్ల రక్తం గడ్డకట్టుకుపోయే ప్రమాదమూ ఉందంటున్నారు నిపుణులు. మహిళల్లోనూ నెలసరి సమయంలో రక్తం బయటికి రావడానికి బదులు ఫాలోపియన్ ట్యూబ్స్ ద్వారా ప్రవహించి పెల్విక్ కుహరంలోకి చేరుతుంది. దీన్నే 'రెట్రోగ్రేడ్ మెన్‌స్ట్రుమేషన్'గా పేర్కొంటున్నారు. ఇది ఎండోమెట్రియోసిస్‌కు దారితీసే ప్రమాదం ఉంటుందట! అందుకే ఇలాంటి సమస్యలు తలెత్తకుండా.. అంతరిక్షంలో మహిళల శరీరాలు ప్రతిస్పందించే విధానం. అక్కడ వారికి సంబంధించిన పరిష్కార మార్గాలూ మహిళా వ్యోమగాములకు సూచిస్తున్నారు.

**డాక్టర్ కావాలనుకోలేదు.. కానీ...** వర్ష ముంబయిలో పుట్టి పెరిగింది. ఆమెకు చిన్న వయసు నుంచే ఫిజిక్స్ అంటే ప్రాణం. మరోవైపు అంతరిక్షమన్నా ఆసక్తి చూపేది. అందుకే ఈ రెండింటినీ ముడిపెట్టి భవిష్యత్తులో ఆస్ట్రోఫిజిక్స్‌ని కెరీర్‌గా ఎంచుకోవాలనుకుంది. అయితే తన 17వ ఏట గైనకాలజిస్ట్ అయిన తన ఆంటీని కలుసుకున్న తర్వాతే డాక్టర్ కావాలన్న ఆలోచన మొదలైందంటోంది వర్ష.





'ఆస్ట్రోఫిజిక్స్‌ని కెరీర్‌గా ఎంచుకుంటానన్నప్పుడు అమ్మానాన్న కాస్త తటపటాయించారు. ఇందులో ఉద్యోగావకాశాలు అరుదుగా ఉంటాయేమోనని సందేహించారు. కానీ నా తపన తెలుసుకున్నాక నన్ను ఈ దిశగా ప్రోత్సహించడం మొదలుపెట్టారు. అయితే ఓసారి నేను గైనకాలజిస్ట్ అయిన మా ఆంటీని కలుసుకున్నా. మా కుటుంబంలో తానే ఏకైక డాక్టర్. ఆమెను కలిశాకే వైద్య వృత్తిలో ఉన్న అంకితభావమేంటో నాకు అర్థమైంది. ఆ తర్వాత వైద్య విద్యా? ఆస్ట్రోఫిజిక్సా? అన్న సందిగ్ధత నాలో మొదలైంది. ఇదే సమయంలో ఓ కంటి వైద్య నిపుణుడు నిర్వహించిన ప్రత్యేక కోర్సులో పాల్గొనే అవకాశం వచ్చింది. అప్పుడే వైద్య వృత్తి ఇతరుల జీవితాల్లో ఎంతటి మార్పు తీసుకురాగలదో అర్థమైంది. దాంతో నా సందిగ్ధతకు తెరపడింది. స్పేస్ మెడిసిన్ చదవాలన్న నిర్ణయానికొచ్చా. అంటోన్న వర్ష. 2007లో మెడిసిన్ పూర్తిచేసి నాసా స్పేస్ సెంటర్‌లో పరిశోధకురాలిగా చేరింది.

**ఆసమస్యల్ని దూరం చేయాలని...** ఓ వైపు నాసాలో ఉద్యోగం చేస్తూనే.. మరోవైపు లండన్ కింగ్స్ కాలేజీలో 'స్పేస్ ఫిజియాలజీ హెల్త్‌'లో మాస్టర్స్ పూర్తిచేసింది వర్ష. ఆపై నాసా 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం'లో పనిచేస్తూనే గైనకాలజిస్ట్‌గా ప్రాక్టీస్ చేసింది. ఈ క్రమంలోనే అంతరిక్షంలో మహిళల శరీరాలు ఎలా ప్రతిస్పందిస్తాయి? అక్కడ వారికి ఎదురయ్యే ఆరోగ్య నెలసరి సమస్యలేంటి? తదితర అంశాలపై పరిశోధనలు చేయడం మొదలుపెట్టింది వర్ష.

'రుతుచక్రం అనేది మన శరీరంలోని హార్మోన్ల అధీనంలో ఉంటుంది. అయితే అంతరిక్షంలో ఉండే విభిన్న వాతావరణ పరిస్థితులు, ఇతర కారణాల వల్ల కొందరు మహిళా వ్యోమగాములు తమ నెలసరిని వాయిదా వేసుకోవాల నుకుంటారు. ముఖ్యంగా భార రహిత స్థితిలో వాళ్లు స్నానం చేయలేరు. పైగా అక్కడ నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన పరిస్థితి! వీటికి తోడు స్పేస్‌వాక్ సమయంలో సుమారు 10 గంటల పాటు వారు తమ స్పేస్‌సూట్‌లోనే ఉండాల్సి వస్తుంది. ఈ సమయంలో శ్యానిటరీ ఉత్పత్తుల్ని మార్చుకునే వీలుండదు. అందుకే చాలామంది మహిళా వ్యోమగాములు తమ నెలసరిని వాయిదా వేసుకోవడానికి నెలల తరబడి గర్భనిరోధక మాత్రల్ని వాడుతుంటారు. అయితే ఈ మాత్రం వల్ల రక్తం గడ్డకట్టే ప్రమాదం పొంచి ఉందని ఆ తర్వాత తెలుసుకున్న నేను.. వీటికి ప్రత్యామ్నాయ మార్గాల్ని కనుక్కునే దిశగా లోతైన పరిశోధనలు మొదలుపెట్టాను. అంటోంది వర్ష. ఈ క్రమంలోనే హార్మోనల్ మాత్రలు, గర్భాశయం లోపల అమర్చుకునే హార్మోనల్ పరికరంతో పాటు లాంగ్‌యాక్టింగ్ రివర్సిబుల్ కాంట్రాసెప్టివ్ వంటి హార్మోనల్ ఇంప్లాంట్ పద్ధతి. వంటివి నెలసరిని వాయిదా వేయడానికి అత్యంత సురక్షితమైన మర్గాలని తెల్చిందామె. ❑

# 25వ పాశురం

ఒరుత్తి మగనాయ్ ప్పిఱన్దు ఓరిరవిల్
ఒరుత్తి మగనాయ్ ఒళిత్తు వళర
తరిక్కి లానాగి, త్తాన్ తీజ్గనినైన్ద
కరుత్తై ప్పిళైప్పిత్తు, కఙ్జన్ వయిణ్జ్గల్
నెరుప్పెన్న నిన్ఱ నెడుమాలే! ఉన్నై
అరుత్తిత్తువన్దోం, పఱై తరుదియాగిల్
తిరుత్తిక్క శెల్వముం శేవగముంయామ్పాడి
వరుత్తముం తీర్న్దు మగిణ్న్దేలో రెమ్బావాయ్!

ఇరవై ఐదవ పాట

## తిరుప్పావై



ఒకామె (దేవకీ) గర్భాన జన్మించి నీవు నాడే,
ఒకామె(యశోద)వడిచేరి మురిపించినావు
గోపెమ్మ ఒడిలోన గోప్యముగ ఒదిగి
ముద్దుముద్దుగ దినదినము పెరుగుచుండ
దుష్టకంసుడు పంప దూతలొచ్చి
నీచేత చచ్చె, కంసుని కడుపు కాలునట్లు,
శ్రీలక్ష్మి మెచ్చిన శౌర్య సంపద నీవు
ఆశ్రితుల రక్షించ అవతరించితివి
నీ దివ్యనామములు పాడిపాడి
సేదతీర నిన్ను సేవించ వచ్చితిమి
అలుపు తీరమమ్మ ఆదుకోనాథా!
నేడు నోచిన మానోము పంట పండ.

**భావం:** కృష్ణుడు దేవకి కుమారుడై పుట్టి అదేరాత్రి యశోదకు బిడ్డడై పెరిగినాడు. కంసుడు చెడు ఆలోచనతో నీకు కీడు తలపెట్టగా అతని ఆలోచనను వ్యర్థము చేసిన, నిన్ను ఆశ్రయించిన వానికి మేలు చేయువాడా నిన్ను కోరటానికి వచ్చినాము. 'పర'యను వాయిద్యమును మాకు ఇమ్ము. లక్ష్మీదేవికి పొందిన ఐశ్వర్యము. చరిత్ర పాటలుగా గానము చేసి శ్రమను తీర్చుకొని ఆనందిస్తున్నాము.

**ఫలం:** సత్ సంతాన ప్రాప్తి. ❑

# ఆకలిని హారించే నీరు..

ఆహారం తీసుకునేటప్పుడు నీరు తాగితే మంచిదా, కాదా అన్న విషయంలో ఎన్నో రకాల వాదనలున్నాయి. ఇప్పుడు దీనిపై శాస్త్రవేత్తలు మరికొంత స్పష్టత తీసుకొచ్చారు. ఆహారం తీసకునే టప్పుడు కలిగే సంతృప్తి భావనల్ని పరిశీలించారు. తినేటప్పుడు పొట్టకు సంబంధించిన సంకేతాల్ని మెదడు ఎలా స్వీకరిస్తుందనే అంశాల్ని గ్రహించారు. ఆహారం



భోజనం చేసేటప్పుడు నీరు ఎక్కువగా తాగితే కడుపు నిండిందనే సంకేతాలు మెదడుకు చేరి.. ఆకలికి అడ్డుకట్ట పడుతుందన్న విషయం ఓ అధ్యయనంలో వెల్లడైంది. నెదర్లాండ్స్‌లోని వాజెనింజెన్ విశ్వవిద్యాలయ పరిశోధకులు తీసుకునేటప్పుడు నీరు ఎక్కువగా తాగడం వల్ల పొట్ట నిండిందన్న సంకేతాలు మెదడుకు చేరుతున్నట్లు గుర్తించారు. తినేటప్పుడు తాగేనీటి పరిమాణాన్ని పెంచడం ద్వారా పొట్ట విస్తరణ పెరుగుతోందనీ స్వల్ప కాలంలో ఆకలికి అడ్డుకట్ట పడుతోంది. ❑

# స్ఫూర్తిగా నిలుస్తున్నారా..

**పిల్లలు ఏదీ విని నేర్చుకోరు. మనల్ని చూసి అనుకరిస్తారు. నువ్విలా ఉండాలి అని పిల్లలకి పదేపదే చెప్పే బదులు.. మనమే వాటిని ఆచరించి ఊపించాలి. ప్రాసెస్డ్ చేసిన.. చిరుతిళ్లు మనం తింటూ పిల్లలను తినొద్దంటే వింటారా?** వ్యాయామం, తోటపనిలాంటివి మనం చేస్తే చిన్నారులూ మన అడుగుజాడల్లో నడిచి అలాంటి అలవాట్లు నేర్చుకుంటారు.



ఈ వయసులో నేనేం నేర్చుకుంటా అనే నిరాశని ఎప్పుడూ పిల్లల ఎదురుగా ప్రదర్శించకండి. సామాజికపరమైన మార్పులను గుర్తించడం, వాటికి తగినట్లు మనల్ని మనం తీర్చిదిద్దుకోవడం, ఎప్పటికప్పుడు కొత్త పాఠాలు నేర్చుకోవడంలో పెద్దవాళ్లగా మనం ఎప్పుడూ వెనకడుగు వేయకూడదు. వీటి నుంచి ఎటువంటి అనుభవాలెదురైనా తల్లిదండ్రులు సానుకూలంగా తీసుకొనే తీరే. పిల్లలను భవిష్యత్తులో శక్తిమతులుగా తీర్చిదిద్దుతుంది. కాలానికి తగ్గట్లు తమని తాము తీర్చిదిద్దుకోవడం, నిత్యం ఏదో ఒక కొత్త విషయం తెలుసుకోవడం వంటివి పెద్దవాళ్ల నుంచి పిల్లలు నేర్చుకొంటారు.

**సేవ....** పేద విద్యార్థులకు విద్యనందించడంలో చేయూత, ఆర్థికంగా వెనకబడిన పిల్లలకు పుస్తకాలు, దుస్తులిప్పించడం వంటివి పిల్లలతో చేయించాలి. ఇతరుల కష్టాన్ని పంచుకోవడానికి వలంటీర్‌గా సేవలందించడంలో తల్లిదండ్రులు ముందుంటూ.. చిన్నారులనూ భాగస్వాములను చేస్తే చాలు. తల్లిదండ్రులను స్ఫూర్తిగా తీసుకొని, నిండైన వ్యక్తిత్వం ఉన్నవారిగా ఎదిగి, ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందిస్తారు.

**జీవితాన్ని...** పెద్దవాళ్లు తమ జీవితానుభవాలను పిల్లలతో పంచుకోవాలి. గతంలో చేసిన పొరపాట్లు, వాటి నుంచి నేర్చుకొన్ని పాఠాల్ని వారికి చెప్పాలి. రోజూవారీ జీవితంలో పడే కష్టాలు, ఇబ్బంది లను వారికి వివరించాలి. రూపాయి విలువనూ చెప్పాలి. ఇవన్నీ పిల్లలకు జీవితమంటే ఏంటో అర్థమయ్యేలా చేస్తాయి. ఇంట్లో వ్యక్తులే కాకుండా ఇతరులతోనూ బంధాలనెలా పటిష్టం చేసుకోవాలో చెప్పాలి. అలాగే ఇతరులు చెప్పేది పూర్తిగా వినడం, ఎదుటివారి పట్ల మర్యాదగా ప్రవర్తించడం వంటివన్నీ చిన్నారులు తమ తల్లిదండ్రుల నుంచి నేర్చుకుంటారు. మరి మీరూ మీ చిన్నారులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారా? ❑

# వెజిటబుల్ టోఫూ..

**కావలసిన పదార్థాలు ...**

క్యాలీఫ్లవర్-మీడియం సైజ్ ఒకటి, పచ్చి బఠాణీలు-పావు కప్పు, ఉల్లిపాయలు, చిలకడదుంపలు-రెండు చొప్పున, క్యాప్సికం-1, టోఫూ-పావు కిలో, కారం, ఉప్పు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, మిరియాల పొడి-చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా, కొత్తిమీర తరుగు-చారెడు, అన్నం-కప్పు, మైదాపిండి-ముప్పావు కప్పు, నూనె-వేయించేందుకు సరిపడా.



**తయారీ :** క్యాలీఫ్లవర్‌ను చిన్న కట్ చేసి కడిగి నీళ్ల వడకట్టాలి. ఉల్లిపాయలు, క్యాప్సికంలను తరగాలి. చిలకడ దుంపలను చెక్కు తీసి ముక్కలు కోయాలి. పచ్చి బఠాణీలను కాస్త ఉడికించి, నీళ్ల తీసేయాలి. కడాయిలో కాస్త నూనె వేసి వీటన్నిటినీ వేయించాలి. టోఫూను తురిమి ఒక వెడల్పయిన పాత్రలో వేయాలి. అందులో వేయించిన కూరగాయలు, అన్న, మైదాపిండి, కారం, ఉప్పు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, మిరియాల పొడి, పసుపు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని చేత్తో మెదుపుతూ చిన్న వడల్లా చేసి కాగుతున్న నూనెలో వేయించుకోవాలి. అంతే కరకర లాడే వెజిటెబుల్ టోఫూ రెడీ! ఇవి సాస్ లేదా చెట్నీతో మరింత టేస్టీగా ఉంటాయి. ❑

# చురుకును పెంచే ఉసిరి !


ఈ కాలంలో ఉసిరి కాయలు **పుష్కలంగా** దొరుకుతాయి. అయితే, దీన్ని ఏ రూపంలో తిన్నా.. ప్రయోజనాలు మాత్రం అపారం అంటారు పోషకాహార నిపుణులు.




- ఉదయాన్నే రెండు చెంచాల ఉసిరి రసాన్ని గోరువెచ్చని నీళ్లలో వేసుకుని తాగితే మేలు. ఇందులో ఉండే విటమిన్ సి వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది. ఫ్లూ నుంచి రక్షణ కల్పిస్తుంది. అంతేకాదు, రక్తంలో చక్కెర స్థాయుల వేగం తగ్గి టైప్ మధుమేహం అదుపులోకి వస్తుంది. ఉసిరిలో ఫైబర్ ఎక్కువ. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఒంట్లోని కొవ్వును కరిగించడంతో పాటు రక్తపోటును సమన్వయం చేస్తుంది. దీంతో గుండెపోటు వచ్చే అవకాశాలూ తగ్గుతాయి. ఇందులోని విటమిన్ ఎ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. కాలేయంలోని మలినాలను బయటకు పంపుతుంది. శరీర బరువును అదుపులో ఉంచుతుంది.
- మెదడులోని కణాలను దెబ్బతీసే ఫ్రీరాడికల్స్ పై ఉసిరిలోని ఫైటోన్యూట్రియంట్స్ పోరాడతాయి. దీని వల్ల మెదడు చురుగ్గా ఉంటుంది. జ్ఞాపకశక్తీ పెరుగుతుంది. ఇతర న్యూట్రియంట్లు క్యాలిషయం, ఐరన్ వంటి లోహాలను శరీరం తగినంతగా గ్రహించుకునేందుకు సాయం చేస్తాయి.
- ఉసిరిలోని పోషకాలు గర్భాశయ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. హార్మోన్ల అసమతుల్యత, ఇతర అనారోగ్యాల కారణంగా చాలామంది మహిళల్లో క్రమరహిత నెలసరి కనిపిస్తుంది. ఇలాంటివారు ఉసిరిని తినడం వల్ల ఈ సమస్య అదుపులోకి వస్తుంది. ఇందులోని మినరల్స్ ఆ సమయంలో వచ్చే నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి.
- ఇక ఉసిరిలోని ఫ్లేవనాల్‌తరహా యాంటీ ఆక్సిడెంట్లు వాపుని, కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. స్ట్రోక్ వచ్చే రిస్క్‌ని అదుపు చేస్తాయి. ❑

# బియ్యం పిండితో అందం..

అందానికి బియ్యంపిండి చాలునని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. రెండు టేబుల్ స్పూన్ల బియ్యం పిండిలో అదే పరిమాణంలో టీ డికాక్షన్, టేబుల్ స్పూన్ తేనె కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకోవాలి. గంట తర్వాత ముఖాన్ని గోరు వెచ్చని నీటితో కడుక్కుకంటే మృత కణాలు తొలగి చర్మం మృదువుగా మారుతుంది. చల్లటి పాలతో కొంత బియ్యంపొడి కలిపి పేస్టులా చేసి.. ముఖానికి పట్టించాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. ఆపై చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. వారానికి ఒకసారైనా ఇలా చేస్తే.. ఒకటి లేదా రెండు నెలల తర్వాత చర్మం కాంతివంతం కావడాన్ని గమనించ వచ్చు. ఇలాచేస్తే కంటి కింద నల్లటి వలయాలు తొలగిపోతాయి. అలాగే ముప్పావుకప్పు గులాబీ నీటిలో పావుకప్పు గ్లిజరిన్, ఒకటేబుల్ స్పూన్ చొప్పున వెనిగర్, తేనె కలిపి సీసాలో బధ్ర పరచండి. దీన్ని సన్ స్క్రీన్ లోషన్‌గా ఉపయోగిస్తే మంచి ఫలితం వుంటుంది. టేబుల్‌స్పూన్ పాల పొడిలో, కొద్దిగా కీరదోసరసం, చెంచా పెరుగు కలిపి ముఖానికి రాసవుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే చర్మంపై మచ్చలు తొలగిపోతాయి. ❑



## ముత్యాల ముగ్గు



15 చుక్కలు
5 వరుసలు
5 వరకు
సరి చుక్కలు



ఎం. ధనలక్ష్మి
కె.హెచ్.బి. కాలని
నెల్లూరు



16 చుక్కలు
4 వరుసలు
ఇటు అటు వదిలి
4 వరకు



- శోభారాణి
హైద్రాబాద్

## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396,
డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ :
cheli@vaartha.com





మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి నుంచి ధ్యాన్‌చంద్ అవార్డు (లైఫ్‌టైమ్) సుశ్రీ కవితా సెల్వరాజ్, అర్జున అవార్డు అజయ్‌కుమార్ రెడ్డి (అంధుల క్రికెట్) అందుకున్న దృశ్యం

# అర్జున అవార్డు అందుకున్న పేసర్ షమీ

## ఖేల్‌రత్న అవార్డు అందుకున్న సాత్విక్ చిరాగ్‌జోడీ

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడాపురస్కారాల ప్రధానోత్సవం దేశరాజధాని ఢిల్లీలో రాష్ట్రపతిద్రౌపది ముర్ముచేతులమీదుగా జరిగింది. భారత స్టార్ బ్యాడ్మింటన్‌జోడి రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్,చిరాగ్‌శెట్టిలు దేశ అత్యున్నత క్రీడా పురస్కారం ఖేల్‌రత్న అవార్డు సొంతంచేసుకుంది. టీమిండియా సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్‌షమీ దే శ రెండో అత్యున్నత క్రీడా పురస్కారం అర్జున అవార్డును అందుకున్నారు. అర్జున అవార్డు ఒక కల. జీవితకాలం గడిచిపోతున్న ఎంతోమంది ఈ అవార్డును అందుకోలేకపోతున్నారు. నేను ఈ అవార్డుఎంపికయినందుకు ఎంతో సంతోషంగా ఉందని షమీ అన్నాడు. సాత్విక్ చిరాగ్‌జోడి ఆసియా క్రీడల్లో స్వర్ణం ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం, కామన్‌వెల్త్‌క్రీడల్లో రజత పతకాలతో మెరిసింది. 2స23 వన్డేప్రపంచ కప్‌లో షమీ అసాధారణ ప్రదర్శన చేసాడు.

ఏడు మ్యాచ్‌ల్లో 24 వికెట్లతో భారత్‌ఫైనల్ చేరడంలో కీలకపాత్రపోషించాడు. అత్యధిక వికెట్ల వీరుల జాబితాలోనూ అతడిదే అగ్రస్థానం. ప్రపంచకప్‌లో ఒక్కసారి ఐదు వికెట్లు సాధించడం ఎంతో కష్టం. అలాంటిది షమీ ఏకంగా ఐదుసార్లు ఈ ఘనత సాధించాడు. మొత్తం 26 మంది అర్జున అవార్డులను అందుకున్నారు. తెలుగు రాష్ట్రాలనుంచి ఈషాసింగ్ షూటింగ్‌లోను, మహ్మద్ హుసాముద్దీన్ బాక్సింగ్‌లోను, అజయ్‌కుమార్‌రెడ్డి అంధుల క్రికెట్‌లకు ఈ అవార్డులు దక్కాయి.

# న్యూలాండ్స్ పిచ్‌పై ఐసిసి ఫైర్!



**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతోజరిగిన రెండో టెస్టులో టీమిండియా ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ విజయంకంటే ఈ మ్యాచ్‌కు వాడినపిచ్ ఇపుడు వివాదాలురేకెత్తిస్తోంది. ఈ మ్యాచ్‌కేవలం ఒకటిన్నర రోజుల్లోనే ముగిసింది. టెస్టుక్రికెట్‌చరిత్రలో ఇంతవేగంగా ముగిసిన మ్యాచ్‌గా కేప్‌టౌన్ టెస్టు రికార్డుల్లోకి వచినచంది. ఈపిచ్‌పై పేసర్లు పండగచేసుకున్నారు. తొలిరోజు ఏకంగా 23వికెట్లు నేలకూలాయి. ఈమ్యాచ్‌లో ఉపయోగించిన పిచ్‌పైసర్వత్రా విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఈ పిచ్‌పై ఇరు జట్ల కెప్టెన్‌లు డీన్ ఎల్గర్, రోహిత్‌శర్మలు సైతం అసంతృప్తి వ్యక్తంచేసారు. ఈక్రమంలోనే ఐసిసి కేప్‌టౌన్‌లోనిన్యూలాండ్స్ పిచ్‌పై అగ్రహం వ్యక్తంచేసింది. రెండోటెస్టుకు ఉపయోగించిన పిచ్‌న ఆసరికంగా ఉందనిఐసిసి చురకలువేసింది. నిబంధనలప్రకారం దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డును మందలిస్తూ నూనయలాండ్‌పిచ్‌కు ఒక డీమెరిట్ పాయింట్ విధించింది. ఈ మ్యాచ్‌కు రిఫరీగా వ్యవహరించిన క్రిస్‌బ్రాడ్ నివేదికప్రకారం ఐసిసి ఈ నిర్ణయం తీసుకుంది. న్యూలాండ్స్‌లోనిపిచ్ బ్యాటింగ్‌చేయడంకష్టంగా మారింది. మ్యాచ్ జరుగుతున్న కొద్దీ బంతి భయంకరంగా బౌన్స్ అయింది. షాట్లు ఆడేందుకు చాలా కష్టం అయింది. బౌన్స్‌కారణంగానే వికెట్లు కూడా ఎక్కువ నేలకూలినట్లుబ్రాడ్ అన్నాడు. ఆరు డీమెరిట్ పాయింట్లువస్తే ఆపిచ్‌ను ఏడాదిపాటు నిషేధిస్తారు. ఆ పిచ్‌పై ఏడాదిపాటు ఎలాంటి అంతర్జాతీయ క్రికెట్‌మ్యాచ్‌లు జరగవు. 642 బంతుల్లోనే ముగిసిన ఈటెస్టులో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌ఎంచుకున్న సఫారీజట్టు 55 పరుగులకే ఆలౌట్ అయింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 153 పరుగులుమాత్రమేచేసింది. ఆట తొలిరోజే బౌలర్లు ఏకంగా 23 వికెట్లుతీసారు. దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 176 పరుగులుచేయగా లక్ష్యాన్ని భారత్ మూడు వికెట్లనష్టంతోఛేదించేసింది.

## ఆత్మకథరాస్తున్నా.. సంచలనాలు చెపుతా ఆసీస్ మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్

**పెర్త్:** లాంగ్‌ఫార్మాట్‌కు వీడ్కోలు చెప్పిన ఆసీస్ మాజీఓ పెనర్ డేవిడ్ వార్నర్ తాను ఆత్మకథ రాస్తున్నట్లు ప్రకటించాడు. అందులో సంచలన అంశాలు ఉంటాయని, ప్రతి ఒకనక రూ షాక్ అవుతారని డేవిడ్ వెల్ల డించాడు. అవును నేను నా ఆత్మకథ



రాస్తున్నా. పుస్తకం ద్వారా ఎన్నో సంచలన విషయాలను మీతో పంచుకుంటా. ఆ బుక్ ఎందరినో షాక్‌కు గురిచేస్తుంద.ఇ నా కెరీర్‌ను కుదిపేసిన సాండ్‌పేపర్ వివాదంగు రించికూడాప్రస్తావిస్తా అని వార్నర్ బాయ్ అన్నాడు. ప్రపంచంలోని విధ్వంసక ఓపెనర్లలో ఒకడిగా పేరున్న వార్నర్ ఆటకు విజయంతో వీడ్కోలు చెప్పాడు. అదే సమయంలో వన్డేలకు కూడా రిటైర్మెంట్‌ప్రకటి స్తున్నట్లు చెప్పాడు. ఇకపై టి20లీగ్స్‌లో మాత్రమే కనిపిస్తానని చెప్పిన వార్నర్ శరీరం సహకరిస్తే ఛాంపియన్స్‌ట్రోఫీ 2025కు అందుబాటులో ఉంటానన్నాడు. కెరీర్ ఆసాంతం దూకుడే మంత్రగా ఆడిన ఈ లెఫ్ట్ హ్యాండర్ ఆస్ట్రేలియా విజయాల్లో కీలకంగా నిలిచాడు. నాలుగు ఐసిసిట్రోఫీలు గెలిచిన ఆసీ న్ జట్టు లో న భ్యు డ యి న వార్నర్‌ఓపెనర్‌గా పలురికార్డులు నమోదుచేసాడు. టెస్టులు, వన్డేలు, టి20ల్లో అత్యదిక సెంచరీలుచేసిన తొలి ఓపెనర్‌గా వార్నర్‌కు రికార్డు ఉంది. భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ రికార్డును అతడు బద్దలుకొట్టాడు. వార్నర్ 49 సెంచరీలతో అగ్రస్థానంలో ఉంటేసచిన్ 45 శతకాలతో సెకండ్‌లో ఉన్నాడు. 451 ఇన్నింగ్స్‌లో ఈరికార్డుసాధిస్తే మాస్టర్‌బ్లాస్టర్ 342 ఇన్నింగ్స్‌లో ఈఫీట్‌సాధించాడు.



# హాకీ జట్టుకు కోచ్‌గా హెర్మన్ క్రూయిజ్

**న్యూఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్ ముందు హాకీ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. డచ్‌కోచ్ హెర్మన్‌క్రూయిజ్‌ను హైపర్ఫార్మర్స్ డైరెక్టర్‌గా నియమించింది. కోచ్‌గా రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న హెర్మన్‌ను హైపర్ఫార్మర్స్ డైరెక్టర్‌గా నియమించినట్లు తెలిపింది. కొత్తగా బాధ్యతలు చేపడుతున్న హెర్మన్‌ను హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టర్కీ అభినందించాడు. ఏడాది సెప్టెంబరు వరకూ హెర్మన్ ఈ పదవిలో ఉంటాడు. ఆతడు జాతీయ స్థాయిలో సీనియర్, జూనియర్ జట్లకు తన సేవలందిస్తాడు. గతంలో జూనియర్ వరల్డ్‌కప్‌లో భారత మహిళలు, పురుషులజట్లకు మెళకువలు నేర్పించిన అనుభవం ఆతడికి ఉంది. సర్టిఫైడ్ కోచ్, ఎడ్యుకేటర్ అయిన హెర్మన్‌ప్రత్యర్థి జట్లకు తగ్గట్టు వ్యూహాలు పన్నుతాడు. డిఫెన్స్‌ను బలోపేతంచేయడం, కీలకసమయాల్లో ఒత్తిడికి లోనుకాకుండా ఉండడం వంటి అంశాలపై ఆటగాళ్లకు తర్ఫీదు ఇవ్వడంలో దిట్ట.కోచ్‌గా సుదీర్ఘ అనుభవం ఉన్న హెర్మన్ ఎన్నో విజయాలు అందుకున్నాడు. ఆతడి ఆధ్వర్యంలోనే డచ్‌క్లబ్ డెన్‌బాస్చ్ ఎనిమిదిసార్లు యూరోపియన్ కప్ ఛాంపియన్‌గా వచినచంది ఆ తర్వాత నెదర్లాండ్స్ మహిళల జట్టుకు 2006 నుంచి 2008లో కోచ్‌గా సేవలందించాడు. బెలారస్, ఇండోర్,ఔట్‌డోర్ జట్లకు 2016 నుంచి 2023 ఆగస్టువరకూ కూడా కోచ్‌గాపనిచేసాడు.

# ఎస్‌ఎ20కి సిద్ధం అవుతున్న ఫ్రాంచైజీలు



**జోహాన్స్‌బర్గ్:** భారత్‌తోపాటుప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులకు ఆసక్తి రేపుతున్న ఐపిఎల్‌లో భాగంగా ఉన్న ఫ్రాంచైజీలు దక్షిణాఫ్రికా వేదికగా కూడా తలపడుతునానయి.ఐపిఎల్‌లోని ఆరుఫ్రాంచైజీలు ముంబై, చెన్నై, హైదరాబాద్, లక్నో, ఢిల్లీ, రాజస్థాన్ యాజమాన్యాలు ఐపిఎల్‌కు ముందు సఫారీ గడ్డపై మరోసారి ఢీకొంటునాననయి. 2023లో సూపర్ సక్సెస్ అయిన దక్షిణాఫ్రికా 20 (ఎస్‌ఎ20) ఈ ఏడాది అలరించేందుకు సిద్ధం అయింది. గత ఏడాది ఎయిడెన్ మార్క్‌రమ్ సారథ్యంలోని సన్‌రైజర్స్ ఈస్టర్న్ కప్ విజేతగా నిలిచింది. ఈ ఏడాది జనవరి 10నుంచి ఫిబ్రవరి 10 వరకూ నెలరోజులపాటు దక్షిణాఫ్రికాలోని ఆరువేదికల్లో జరగాల్సి ఉన్నఈ మినీ ఐపిఎల్ ఆసక్తికరంగా ఉంది. తొలిసీజన్‌లోనే సెకండ్‌ఎడిషన్‌లో కూడా ఆరుజట్లు పాల్గొంటాయి. ఎంఐ కేప్‌టౌన్, డర్బన్ సూపర్‌జెయింట్స్, జోబర్గ్ సూపర్‌కింగ్స్, పార్ల్‌రాయల్స్, సన్‌రైజర్స్, ఈస్టర్న్ కేప్, ప్రిటోరియా క్యాపిటల్స్‌లు తలపడుతున్నాయి. ఈ ఎస్‌ఎ20 మానయచ్‌లు ఆరువేదికలత్లో జరుగుతాయి. న్యూలాండ్స్ కేప్‌టౌన్, ప్రిటోరియాలోని సెంచూరియన్‌పార్కు, డర్బన్‌లోనికింగ్స్‌మీడ్, గబేరాలోనిసెయింట్ జార్జ్‌పార్క్, జోహాన్స్‌బర్గ్‌లోని వాండరర్స్, పార్ల్‌లోని బొలాండ్ పార్కుల్లో జరుగుతాయి.

# ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌రేసులో ముగ్గురు క్రికెటర్లు



**దుబాయి:** ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్స్ రేసులో ముగ్గురు ఆటగాళ్ల జాబితాను ప్రకటించింది. పురుషుల విభాగంలో ఈ అవార్డుకోసంముగ్గురు నరకికెటర్లను ఐసిసి క్రోడీకరించింది. ఈ జాబితాలోఆసీస్‌కెప్టెన్ ప్యాట్‌కమిన్స్, న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్, బంగ్లాదేశ్‌పేసర్ తైజుల్ ఇస్లాంలు ఉన్నారు. వీరుముగ్గురు డిసెంబరులో అద్భుతప్రదర్శన చేసారు. పాట్‌కమిన్స్ పరంగాచూస్తే స్వదేశంలో పాకిస్తాన్‌తోజరిగిన టెస్టు సిరీస్‌లో కమిన్స్ చెలరేగిపోయాడు. మెల్‌బోర్న్ వేదికగాజరిగిన మూడో టెస్టులో ఏకంగా పది వికెట్లతో కమిన్స్ సత్తాచాటాడు. అలాగే న్యూజిలాండ్‌తో డిసెంబరులోజరిగిన టెస్టు సిరీస్‌లో బంగ్లా స్పిన్నర్ తైజుల్ ఇస్లాం నిప్పులు చెరిగాడు. తొలి టెస్టులో ఆరువికెట్లు తీసిబంగ్లాకు చారిత్రక విజయం అందించాడు. అదే సిరీస్‌లో కివీస్ మిడిలార్డర్‌బ్యాటర్ గ్లెన్ ఫిలిప్స్ వీరోచిత ఇన్నింగ్స్ ఆడాడు. బౌలింగ్‌లో ఐదు వికెట్లతో సత్తాచాటిన తర్వాత బ్యాటింగ్‌లోకూడా 87 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ముగ్గురిలో అవార్డు ఎవరిని వరిస్తుందోచూడాలి. ఇక మహిళల విభాగంలో భారత క్రికెటర్లు జెమీమా రోడ్రిగ్స్, స్టార్ ఆల్‌రౌండర్ దీప్తిశర్మలు నిలిచారు. వీరిదనదరితోపాటు జింబాబ్వే బౌలర్ ప్రీసియస్ మరంగే తొలిసారి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు బరిలో నిలిచింది.

# స్టాక్ సూచీల మందగమనం

**ముంబై, జనవరి 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం తీవ్ర ఊగిసలాటకు గురయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో ఉదయం ఉత్సాహంగానే ప్రారంభమైన సూచీలు, ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఫలితంగా ఆరంభ లాభాల్లో చాలా వరకు కోల్పోయిన సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. మంగళవారం ఉదయం సెన్సెక్స్ 71,770.91 పాయింట్ల వద్ద ప్రారంభమై, ఒకదశలో 72వేల మార్క్‌పైన ట్రేడ్ అయింది. అయితే చివరి గంటల్లో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఒత్తిడికి గురైన సూచి 71,307 వద్ద ఇంట్రాడేలో కనిష్టాన్ని నమోదు చేసింది. చివరికి 30.99 పాయింట్ల స్వల్ప లాభంతో 71,386.21 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 31.85 పాయింట్లు పెరిగి 21,544.85 పాయింట్ల వద్ద నిలిచింది. అయితే బ్యాంకింగ్ స్టాక్స్ డ్రాగ్ చేయడం కారణంగా నిఫ్టీ బ్యాంకు సూచి 208 పాయింట్ల మేర నష్టపోయింది. అయితే నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి మాత్రం 76పాయింట్లు లాభపడింది. ఇంట్రాడేలో అనేక మంది ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ వైపు మొగ్గుచూపడంతో అమ్మకాల ఒత్తిడి లాభాలను చిత్తుచేసింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.11గా నిలిచింది. బ్యాంకింగ్, ఎఫ్‌ఎంసిజి మినహా అన్నిరంగాల సూచీలు లాభపడ్డాయి. ఆటో, హెల్త్‌కేర్, కేపిటల్ గూడ్స్, మెటల్, విద్యుత్, రియాల్టీ రంగ సూచీలు 0.5–2.5 శాతం మేర పెరిగాయి. హీరోమోటార్స్, అదానీ పోర్ట్స్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, అపోలో హాస్పిటల్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఆటో, ఎల్‌అండ్‌టి, సిప్లా, సన్‌ఫార్మా, టాటా మోటార్స్, ఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, ఎల్‌టిఐఎం, కోల్ ఇండియా, దివీస్ ల్యాబ్, ఎన్‌టిపిసి, బిపిసిఎల్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి వంటి షేర్లు పుంజుకున్నాయి. నెస్లే ఇండియా, బ్రిటానియా, ఏసియన్‌పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హిండాల్కో, ఐషర్ మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, యాక్సిస్ బ్యాంకు, ఐటిసి, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టైటాన్, డాక్టర్ రెడ్డీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# జిఎస్‌టి ఎగవేస్తున్న ఘనాపాటీలు..



**న్యూఢిల్లీ, జనవరి 9:** జిఎస్‌టి విధానం అమల్లోకి వచ్చాక పన్ను ఎగవేత అసాధ్య మనుకున్నా, మోసపూరిత వ్యాపారులు దాన్ని కూడా ఛేదించి అక్రమాలకు పాల్పడుతున్నారు. అంత రాష్ట్ర వ్యాపారాల్లో పన్ను ఎగవేస్తున్న వ్యాపారులను పట్టుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాయి. ఇప్పటికే దేశవ్యాప్తంగా 73వేలకుపైగా జిఎస్‌టి నంబర్లకు సంబంధించిన వ్యాపారులు పన్ను సరిగా కట్టకుండా మోసాలకు పాల్పడుతున్నట్లు కేంద్రం అంచనాకు వచ్చింది. క్షేత్రస్థాయిలో గట్టిగా తనిఖీలు చేసి వీరిపై కఠినచర్యలు తీసుకోవాలని తాజాగా అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ దిశగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వాణిజ్య పన్నుల శాఖలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు ప్రారంభించాయి. నకిలీ జిఎస్‌టి ఇన్‌వాయిస్‌లు, రిజిస్ట్రేషన్‌లను తొలగించేందుకు చేపట్టిన డ్రైవ్‌లో కేంద్రం రూ.44వేల కోట్ల పన్ను ఎగవేతలను గుర్తించింది. ఎగవేతకు పాల్పడిన 29వేల సంస్థలను పట్టుకుంది. మోసపూరిత పద్ధతులకు వ్యతిరేకంగా పోరాడి రూ.4,646 కోట్లు ఆదా చేసింది. మొత్తం ఏడున్నర నెలల్లో దేశవ్యాప్తంగా నిర్వహించిన డ్రైవ్‌లో 29వేల నకిలీ సంస్థలను, రూ.44వేల కోట్లకుపైగా జిఎస్‌టి పన్ను ఎగవేతలను గుర్తించామని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఉనికిలో లేని, బోగస్ రిజిస్ట్రేషన్‌లను గుర్తించే ప్రత్యేక డ్రైవ్ ఫలితాలను మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఎలాంటి వస్తువులు, సేవల సరఫరా లేకుండా చాలా బోగస్ కంపెనీలు ఇన్‌వాయిస్‌లను తయారు చేశాయని చెప్పింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో జిఎస్‌టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

# బజాజ్ రూ.4వేల కోట్ల షేర్ బైబ్యాక్

**ముంబై, జనవరి 9:** దేశంలో అతిపెద్ద టూవీలర్ దిగ్గజాల్లో ఒకటిగా ఉన్న బజాజ్ ఆటో షేర్ల బైబ్యాక్ ప్రకటన చేసింది. ఇందుకోసం రిటైల్ యాక్సెప్టబిలిటీ రేటు 3.90గా ఉంది. వాస్తవానికి షేర్లను తిరిగి కొనుగోలు చేయాలని బజాజ్ ఆటో లిమిటెడ్ బోర్డు నిర్ణయించింది. అయితే దీనిని టెండర్ ఆఫర్ రూపంలో పూర్తి చేయాలని చూస్తోంది. తాజా బైబ్యాక్ ద్వారా రూ.4వేల కోట్లు విలువైన షేర్లను కొనాలని నిర్ణయించింది. ఇందుకోసం బైబ్యాక్ షేర్ ధరను ఒక్కొక్కదానికి రూ.10వేలుగా నిర్ణయించినట్లు కంపెనీ పేర్కొంది. ప్రస్తుతం మార్కెట్లో ట్రేడింగ్ ధర కంటే 43.14శాతం ప్రీమియం రేటుకు షేర్లను కొనాలని కంపెనీ నిర్ణయించడంతో ఇన్వెస్టర్లలో కోలాహలం నెలకొంది. ద్విచక్ర వాహన తయారీదారు బజాజ్ ఆటో ద్వారా రూ.10 ఫేస్ వాల్యూ కలిగిన 4,000,000 పూర్తిగా చెల్లించిన ఈక్విటీ షేర్లను మొత్తం పెయిడ్ కేపిటల్‌లో 1.41 శాతానికి ప్రాతినిధ్యం వహించే ప్రతిపాదనను బోర్డు ఆమోదిస్తున్నట్లు బిఎస్‌ఇ ఫైలింగ్స్ ద్వారా వెల్లడైంది. కంపెనీ రిటైలర్ల నుంచి షేర్లను 4-10 శాతం మధ్య అంగీకరించాలని చూస్తోంది. అయితే షేర్ల బైబ్యాక్ ఎప్పుడు ప్రారంభించబడుతుందనేది కంపెనీ ఇంకా ప్రకటించలేదు. అయితే బజాజ్ ఆటో బోర్డ్ ఒక బైబ్యాక్ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ప్రస్తుతం బజాజ్ ఆటోలో మొత్తం 64మంది ప్రమోటర్లు కంపెనీలో 54.94శాతం వాటాను కలిగి ఉన్నారు. ఇక ఎఫ్‌పిఐలు 14.72శాతం వాటాను, మ్యూచువల్ ఫండ్స్ 5.35 శాతం, ఇన్సూరెన్స్ కంపెనీలు 3.21 శాతం ఈక్విటీ హోల్డ్ చేస్తున్నారు.

# రాముడి నుంచి పిలుపు..అంబానీ, అదానీ, బిర్లా, టాటాలకే!

**న్యూఢిల్లీ, జనవరి 9:** ఈ నెల 22న అయోధ్యలో అద్భుతం ఆవిష్కృతం కానుంది. కోట్లాది మంది హిందువుల కల నెలవేరనుంది. అదే శ్రీరాముని ఆలయ ప్రారంభోత్సవం. దీనికి కేవలం భారతదేశం నుంచి కాక ప్రపంచ నలుమూలల నుంచి ప్రజలు వస్తున్నారు. ఎక్కడ చూసినా జై శ్రీరామ్ అంటూ రామనామమే వినిపిస్తోంది. ఈ క్రమంలో దేశంలోని టాప్ వ్యాపారులకు కూడా రామమందిర ట్రస్టు నుంచి పిలుపు వచ్చింది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు అధినేత అయిన ముఖేష్ అంబానీ, ఆదిత్య బిర్లా గ్రూప్ కుమార్ మంగళం బిర్లా, టాటా సన్స్‌కి చెందిన ఎన్ చంద్రశేఖరన్, అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ సహా భారతదేశపు అగ్రశ్రేణి వ్యాపారవేత్తలు అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి హాజరవ్వాలని ట్రస్టు నుంచి ఆహ్వానం అందుకున్నారు. మొత్తం 10వేలు అతిథుల జాబితాలో కేవలం వ్యాపార దిగ్గజాలు మాత్రమే కాకుండా వినోదం, క్రీడలు, రాజకీయాలు, కళలకు చెందిన వారు కూడా ఉన్నారు. హిందుస్థాన్ యూనిలీవర్ మాజీ సిఇఒ సంజీవ్ మెహతా ఈ ఈవెంట్ గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులకు, హిందువులకు ఒక ముఖ్యమైన రోజుగా అభివర్ణించారు. హిందువుగా తనకు ఇది ఆధ్యాత్మిక యాత్ర అని మెహతా పేర్కొన్నారు. ఇదే క్రమంలో వేదాంత గ్రూప్‌కు చెందిన అనిల్ అగర్వాల్, పిరమల్ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన అజయ్ పిరమల్, రేమండ్ గ్రూప్‌కు చెందిన గౌతమ్ సింఘానియా, టివిఎస్ ఎమెరిటస్ చైర్మన్ వేణు శ్రీనివాసన్ వంటి ఇతర వ్యాపార ప్రముఖులు ఆలయ ట్రస్ట్ ఆహ్వానించబడిరన అతిథుల్లో ఉన్నారు. అలాగే భారత్ ఫోర్జ్‌కి చెందిన బాబాకల్యాణి, అమిత్‌కల్యాణి, ఎంక్యూర్ ఫార్మాస్యూటికల్స్ సిఇఒ అండ్ ఎండి సతీష్ మెహతా, ఎల్‌అండ్‌టి సిఎండి ఎస్ఎన్ సుబ్రహ్మణ్యం కూడా అతిథుల లిస్టులో కనిపించారు. ఇలా దేశంలోని అనేక మంది పారిశ్రామికవేత్తలు, ప్రముఖులరాకతో అయోధ్య హోటళ్లు కిక్కిరి పోగా అధికారులు విస్తృత భద్రతా ఏర్పాట్లలో తలమునకలై ప్రొటోకాల్ ఏర్పాట్లు చేస్తున్నారు. అనేక మంది వివిఐపిలు ప్రత్యేక విమానాల్లో అక్కడికి చేరుకునేందుకు ఇప్పటికే ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో భారతదేశంలోనే అతిపెద్ద ఇంజినీరింగ్ కంపెనీ అయిన ఎల్‌అండ్‌టి ఎలాంటి ఛార్జీలు లేకుండా ఆలయ డిజైన్, నిర్మాణాన్ని చేపట్టడం విశేషం.



# వాణిజ్యం

# ఇండిగో విమాన ఛార్జీల పెంపు

**న్యూఢిల్లీ, జనవరి 9:** ఇండిగో విమానాల్లో ఎక్కువ లెగ్ రూమ్ ఉండే ముందు సీట్ల ఎంపిక కోసం ప్రయాణికులు రూ.2వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు ఆ సంస్థ సీట్ల ఎంపిక ఛార్జీలను పెంచింది. ఇండిగో వెబ్‌సైట్‌లో వివిధ సేవలకు పేర్కొన్న రుసుముల ప్రకారం, 232 సీట్లు ఉండే ఎయిర్‌బస్ ఎ321 విమానంలో ముందు వరుసలోని విండో లేదా 'నడవా సీటు' ఎంపిక కోసం రూ.2వేలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. అదే మధ్య సీటుకు రూ.1500 వసూలు చేస్తున్నారు. ఎ321, ఎ320 విమానాలకూ ఇదే తరహా ఛార్జీలు వర్తిస్తాయి. ఎటిఆర్ విమానాల్లో మాత్రం సీటు ఎంపిక ఛార్జీ రూ.500 ఎవకు ఉంది. దీనిపై ఇప్పటి వరకు ఇండిగో అధికారిక ప్రకటన చేయలేదు. విమానయాన విశ్లేషకుడు అమేయ జోషి ఈ ఛార్జీల పెంపును ధ్రువీకరించారు. అదనపు లెగ్‌రూం ఉండే సీట్ల కోసం ఇండిగో రూ.2వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇది రూ.1500 వరకు ఉండేదన్నారు. మిగతా వరుసల్లోని సీట్ల ఎంపిక ఛార్జీల్లో ఏమైనా మార్పులున్నాయేమో మాత్రం తెలియదు. ప్రయాణికుల నుంచి వసులు చేస్తున్న ఇంధన ఛార్జీని ఉపసంహరించుకున్నట్లు ఇండిగో ఇటీవలే ప్రకటించింది. దీంతో టిక్కెట్లధరలు కనిష్టంగా రూ.300 మేర తగ్గాయి. కొన్ని సుదూర మార్గాల్లో అయితే రూ.1000 వరకు తగ్గినట్లు సమాచారం. ఇటీవలి కాలంలో విమాన ఇంధన ధరలు తగ్గిన నేపథ్యంలో జనవరి 4 నుంచి ఇంధన ఛార్జీని ఉపసంహరిస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది.



# జ్యోతి సిఎన్‌సి ఐపిఒ షురూ

**న్యూఢిల్లీ, జనవరి 9:** జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ పబ్లిక్ ఇష్యూ మంగళవారం ప్రారంభమైంది. ఈ ఐపిఒ షేరు ధరల శ్రేణి రూ.315-331. గరిష్ట ధర వద్ద కంపెనీ రూ.1,000 కోట్లు సమీకరించనుంది. బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇలకు 2024లో ఇదే తొలి మెయిన్ బోర్డ్ ఐపిఒ కావడం విశేషం. జనవరి 11 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ఇన్వెస్టర్లు కనీసం 45 షేర్లను సబ్‌స్క్రైబ్ చేసుకోవాలి. ఈ లెక్కల కనిష్టంగా రూ.14,895 పెట్టుబడిగా పెట్టాలి. జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ ఐపిఒకు గత నెలలోనే మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబి అనుమతి ఇచ్చింది. ఈ పబ్లిక్ ఆఫర్‌లో పూర్తిగా కొత్త షేర్లను మాత్రమే జారీ చేస్తున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి షేర్లు అందుబాటులో లేవు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, దీర్ఘకాల మూలధనం, సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగిస్తామని కంపెనీ తెలిపింది. 'కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్' యంత్రాలను తయారు చేస్తున్న ప్రముఖ కంపెనీల్లో జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ ఒకటి. ఇస్రో, బ్రహ్మోస్ ఏరోస్పేస్ తిరువనంతపురం లిమిటెడ్, టర్కిష్ ఏరోస్పేస్, ఎంబిడిఎ, యూనిపార్ట్స్ ఇండియా, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, టాటా సికోర్స్కీ ఏరోస్పేస్, భారత్ ఫోర్జ్, కల్యాణి టక్నోఫోర్జ్, రోలెక్స్ రింగ్స్ వంటి కంపెనీలు జ్యోతి సిఎన్‌సి కస్టమర్ల జాబితాలో ఉన్నాయి. 2023 సెప్టెంబర్ నాటికి కంపెనీ ఆర్డర్ బుక్ విలువ రూ.3,315కోట్లుగా ఉంది. ఈక్విరస్ కేపిటల్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఎస్‌బిఐ కేపిటల్‌మార్కెట్స్ ఈఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.



షేర్లు బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇలో నమోదు కానున్నాయి. 2013లోనూ ఐపిఒకి సన్నాహాలు చేసుకున్నప్పటికీ, వివిధ కారణాల వల్ల అప్పట్లో ప్రణాళికలను పక్కన పెట్టింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.